నిజాల నిగ్గు తేల్చే

# చర్చ

తెలుగు దిన పత్రిక


**మంచిమాట**

సేవకుడిగా ఉండడం నేర్చుకుంటేనే నాయకుడయ్యే యోగ్యత లభిస్తుంది.


**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155



తెలంగాణ , సంపుటి : 28 సంచిక : 79 ఆదివారం, డిసెంబర్ 14, 2025 , పేజీలు - 12 వెల : 2/-


# తిరువనంతపురంలో కాషాయ జెండా


**కార్పోరేషన్ ఎన్నికల్లో లెఫ్ట్ పాలనకు చరమగీతం**

**101 స్థానాలకు 50 సీట్లు గెల్చుకున్న ఎన్‌డిఎ**

**కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపు అన్న ప్రధాని**

**ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సాగుతామని ప్రకటన**

**పనిచేసిన కార్యకర్తలను అభినందించిన మోడీ**



**తిరువనంతపురం,డిసెంబర్ 13:** తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని ఎన్డీఏ విజయం సాధించింది. ఈ గెలుపుతో 45 ఏళ్లుగా ఆ స్థానంలో అధికారంలో ఉన్న వామపక్ష పాలనకు ముగింపు పలికింది. తిరువనంతపురం కార్పొరేషన్‌లోని 101 వార్డుల్లో భాజపా 50, ఎల్డీఎఫ్ 29, యూడీఎఫ్ 19, స్వతంత్ర అభ్యర్థులు రెండు స్థానాలు గెలుచుకున్నారు. ఇది ఓ రకంగా చరిత్ర సృష్టించిన విజయంగా భావించాలి. 2020లో జరిగిన ఇదే ఎన్నికల్లో.. ఎల్‌డీఎఫ్ 52 వార్డుల్లో విజయం సాధించింది. మిగతా2లో...



# మెస్సి VS సీఎం రేవంత్ రెడ్డి



## ఉప్పల్‌లో ఆద్యంతం ఆనంద క్షణాలు

**మెస్సీతో కలసి ఫుట్ బాల్ ఆడిన రేవంత్**

**అపర్ణ మెస్సీపై సింగరేణి టీమ్ విజయం**

**మనవడిని మెస్సీకి పరిచయం చేసిన సిఎం రేవంత్**

**మెస్సీని కలుసుకున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్**

**హైదరాబాద్,డిసెంబర్ 13:** ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగిన ఎగ్జిబిషన్ మ్యాచులో అపర్ణ మెస్సీ టీమ్‌పై సీఎం రేవంత్ నేతృత్వంలోని సింగరేణి టీమ్ విజయం సాధించింది. మెస్సీ అపర్ణ జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ విన్నర్, రన్నరప్ జట్లకు కప్‌లు అందించారు. కాగా, గోట్ ఇండియా టూర్ 2025లో భాగంగా శనివారం మెస్సీ హైదరాబాద్‌కు వచ్చారు. కోల్‌కతా నుంచి ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న మెస్సీ భారీ బందోబస్తు నడుమ విమానాశ్రయం నుంచి నేరుగా ఫలక్ నుమా ప్యాలెస్‌కు వెళ్లారు. మిగతా2లో...

## హెచ్1బీ వీసా ఫీజు పెంపుపై వ్యతిరేకత..




2లో


## అమరావతిలో భూమిలేని నిరుపేదలకు పెన్షన్లు



2లో

## ఉపాధి హామీ పథకం పేరు మార్పులో ఆంతర్యమేమిటో..?

**- దండగమారి ఖర్చు తప్ప మరోటి లేదు: ప్రియాంక**



**న్యూఢిల్లీ,డిసెంబర్ 13:** మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ గ్రాంటీ యాక్ట్ (ఎంజిఎన్ ఆర్ఇజిఎ) పేరును పూజ్య బాపు గ్రామీణ ఉపాధి పథకంగా పేరు మార్చే ందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నించడాన్ని కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ తప్పుపట్టారు. తాజాగా ఈ చట్టం పేరు మార్పుకు సంబంధించిన నివేదికపై కాంగ్రెస్ నేత మిగతా2లో...

# హాస్టల్ విద్యార్థులకు పట్టెడన్నం పెట్టలేరా?


**కలుషితాహారం కేసులు కనిపించడం లేదా..?**

**మెస్సీతో ఫుట్‌బాల్ మీదున్న ధ్యాస పిల్లల మీద ఉండదా?**

**సిఎం రేవంత్‌పై హరీష్ రావు ఆగ్రహం**



**హైదరాబాద్,డిసెంబర్ 13:** రేవంత్ రెడ్డి పిల్లల పాలిట 'పాయిజన్ 2047'గా మారాడని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. పేద పిల్లల మీద ముఖ్యమంత్రి పగబట్టాడు. రెండేండ్లలో 116 మంది పిల్లలను పొట్టన పెట్టుకున్నాడని చెప్పారు. ఇంతమంది విద్యార్థులు చనిపోతున్నా రేవంత్ రెడ్డికి కనీసం చీమకుట్టినట్లయినా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ రెండేండ్ల పాలనలో స్కూలు విద్యార్థులకు కనీసం పట్టెడన్నం పెట్టలేక పోతున్నావని మండిపడ్డారు. విద్యాశాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ అట్టర్ ఫ్లాప్ అయ్యాడని దుయ్యబట్టారు. ఫుడ్ పాయిజన్ బారిన పడి హైదరాబాద్ కింగ్ కోఠి దవాఖానలో చికిత్స పొందుతున్న బాగ్ లింగంపల్లి మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్ కలిసి హరీశ్ రావు పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒక గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో మిగతా2లో...




# నేడు రెండో విడత పంచాయితీ పోరు

**3,911 సర్పంచులు, 29,903 వార్డు సభ్యులకు ఎన్నిక**

**దాదాపు 28,278 మంది అభ్యర్థులు పోటీ**

**ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్**

**భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు**

**హైదరాబాద్,డిసెంబర్ 13:** తెలంగాణలో రెండో దశ పంచాయతీ ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సామగ్రిని అధికారులు పరిశీలించుకున్నారు. అలానే ఓటు హక్కును వినియోగించుకొనేందుకు పట్టణాల్లో ఉంటున్న ప్రజలు తమ స్వగ్రామాలకు బయలుదేరారు. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ నెలకొంది. ఏకగ్రీవాలు కాకుండా రెండో దశలో 3,911 పంచాయతీలకు సర్పంచులు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరగనుంది. తెలంగాణ రాష్ట్రంలో రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం ముగియడంతో, అధికారులు పోలింగ్‌కు సన్నద్ధమయ్యారు. మొత్తం 4,332 గ్రామ పంచాయతీలు, మిగతా2లో...

## నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దు

**ఎపిపై కేంద్రానికి తెలంగాణ ఫిర్యాదు**



2లో

## రామేశ్వరం కేఫ్‌లో అఖిలేశ్ యాదవ్‌తో కేటీఆర్ భోజనం



**హైదరాబాద్,డిసెంబర్ 13 :** హైదరాబాద్‌లోని రామేశ్వరం కేఫ్‌లో సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు, ఎంపీ అఖిలేశ్ యాదవ్‌తో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భోజనం చేశారు. ఇరువురు నేతలకు కేఫ్ యజమాని శరత్ ఘనస్వాగతం పలికారు.భోజనం సందరరేగా కేటీఆర్, అఖిలేశ్ యాదవ్ మిగతా2లో...

## తిరువనంతపురంలో కాషాయ జెండా

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే33 స్థానాల్లో, యూడీఎఫ్ 10 చోట్ల గెలుపొందాయి. అయితే.. 2026లో కేరళలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. తాజాగా జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఆధిక్యం సాధించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సుమారు నాలుగు దశాబ్దాల అనంతరం.. కమ్యూనిస్టు కంచుకోటలో కాషాయ జెండా ఎగరడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా విజయం సాధించడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపుగా అభివర్ణించారు. క్షేత్రస్థాయిలో తమ కార్యకర్తలు చేసిన కృషి వల్లే దాదాపు 45 ఏళ్లుగా ఈ స్థానంలో అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్‌ను ఓడించ గలిగినట్లు పేర్కొన్నారు. ఈ విజయం కోసం శ్రమించిన భాజపా కార్యకర్తలను అభినందించారు. కేరళ అభివృద్ధి భాజపాతో మాత్రమే సాధ్యమని ప్రజలు నమ్మడం వల్లే తమ పార్టీ విజయం సాధించిందన్నారు. తిరువనంతపురం అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి భాజపా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఇది తొలి అడుగు మాత్రమేనని కూడా వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ అక్కడి ప్రజలకు ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు అని ఆయన అభిప్రాయపడ్డారు. తిరువనంతపురం ప్రజలకు ధన్యవాదాలు! నగర కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ-ఎన్డీఏకు ఆధిక్యం లభించడం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు. రాష్ట్ర అభివృద్ధి ఆకాంక్షలను మా పార్టీ మాత్రమే తీర్చగలదని ప్రజలు భావిస్తున్నారు. ఈ శక్తిమంతమైన నగరాభివృద్ధికి, ప్రజలకు జీవన సౌలభ్యాన్ని పెంపొందించేందుకు మా పార్టీ కృషి చేస్తుంది. ఈ ఎన్నికల్లో అద్భుత ఫలితాలను సాధించడంలో శ్రమించిన బీజేపీ కార్యకర్తలందరికీ నా కృతజ్ఞతలు. అట్టడుగు స్థాయి నుంచి పనిచేయడంలో కార్యకర్తల దీర్ఘకాల కృషి, పోరాటాలను నేడు మనం గుర్తుచేసుకోవాలి. మన కార్యకర్తలే మనకు బలం' అని మోదీ పేర్కొన్నారు. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన భాజపా నేతలకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫలితాలు నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమన్నారు. 45 ఏళ్లుగా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్ చేస్తున్న అక్రమాలను చాలాసార్లు ప్రశ్నించానని..వారి పాలన నుంచి బయటపడాలని ప్రజలు కూడా కోరుకుంటున్నట్లు ఈ ఫలితాలతో తేలిందన్నారు.

## నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దు

### ఎపిపై కేంద్రానికి తెలంగాణ ఫిర్యాదు

**హైదరాబాద్,డిసెంబర్ 13:** ఎపి చేపట్టనున్న నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దని తెలంగాణ కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు లేఖను రాసింది. కృష్ణా, గోదావరి నీటి కేటాయింపులు, తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు కోరుతూ కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావుకు తెలంగాణ జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిస్తున్న నల్లమల సాగర్ ప్రాజెక్టు, ఆల్మట్టి డ్యాం కోసం కర్ణాటక చేపడుతున్న భూ సేకరణకు అనుమతులు నిరాకరించాలని కోరారు. గోదావరి నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం కొత్తగా నల్లమల సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధమవుతోందని, ఇది బచావత్ ట్రైబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా ఉందని లేఖలో పేర్కొన్నారు. గతంలో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదించగా.. ప్రీ ఫీజిబిలిటీ నివేదికను కేంద్ర అటవీ, పర్యావరణశాఖ తిరస్కరించినట్లు గుర్తు చేశారు. ఆ ప్రాజెక్టు స్థానంలో తాజాగా నల్లమల సాగర్ నిర్మాణానికి డీపీఆర్ తయారీ కోసం ఏపీ సర్కారు టెండర్ నోటీసు విడుదల చేసిందని పేర్కొన్నారు. 2026-2031 సంవత్సరాలకు తెలంగాణలోని ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి, నారాయణ్‌పేట్- కొడంగల్ లిఫ్ట్, సీతారామ లిఫ్ట్, పాలమూరు, రంగారెడ్డి లిఫ్ట్, ముక్తేశ్వర్ లిఫ్ట్, మోడికుంట వాగు, చనక-కొరాట ప్రాజెక్టులకు పీఎంకేఎస్‌వై-ఏఐబీపీ కింద నిధులు కేటాయించాలని ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. కృష్ణా ట్రైబ్యునల్-2 విచారణ త్వరగా పూర్తి చేసి.. ఈ ప్రాజెక్టులకు అనుమతులివ్వాలని కోరారు. పాలమూరు -రంగారెడ్డి తొలిదశ, సమ్మక్క-సారక్క ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఇప్పటికే కేంద్ర జలసంఘానికి అందించామని తెలిపారు. ఈ రెండు ప్రాజక్టులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి రాసిన లేఖను రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా.. జలశక్తి కార్యదర్శికి అందజేశారు.

## నేడు రెండో విడత పంచాయితీ పోరు

(మొదటి పేజీ తరువాయి)

ఈ విడతలో ఇప్పటికే 415 సర్పంచ్ స్థానాలు, 8,304 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 3,911 సర్పంచ్ స్థానాలకు 14న ఆదివారం పోలింగ్ జరగనుంది. ఈ స్థానాలకు దాదాపు 28,278 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగనుంది. అనంతరం 2 గంటల నుంచి కౌంట్ పక్రియ ప్రారంభం కానుంది. ఇదిలా ఉండగా, ఇటీవల ముగిసిన తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారాయి. మొత్తం 3,834 సర్పంచ్, 27,600కు పైగా వార్డులకు జరిగిన తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభమైన కౌంటింగ్‌లో అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు అద్భుతమైన సత్తా చాటారు.తొలి విడతలో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు ఏకంగా 2,872 స్థానాల్లో విజయం సాధించారు. పల్లెపోరును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని ప్రకటించినా, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మద్దతుదారులు కేవలం 1,160 స్థానాల్లో మాత్రమే గెలుపొందారు. బీజేపీ మద్దతుదారులు దారుణంగా కేవలం 195 స్థానాలకే పరిమితమయ్యారు. 460 మంది స్వతంత్ర అభ్యర్థులు కూడా విజయం సాధించారు. తొలి విడత ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు విజయోత్సవ ర్యాలీలకు అనుమతి ఇవ్వలేదు. ఇప్పుడు, తొలి విడత ఫలితాల జోరుతో రెండో విడత పోలింగ్‌కు అన్ని రాజకీయ పార్టీలు, అధికారులు సన్నద్ధమయ్యారు. ఇక మూడో విడత ఎన్నికలకు పోలింగ్ ఈనెల 17న జరుగనుంది. వికారాబాద్ జిల్లాలో రెండో విడత సర్పంచ్ ఎన్నికలు సాఫీగా జరిగేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ప్రతీక్? జైన్ సూచించారు. 14న 7 మండలాల్లో పోలింగ్ ఉందన్నారు. 13 ఉదయం డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకుని, సాయంత్రం పోలింగ్ మెటీరియల్ ను తీసుకొని బూత్‌లకు వెళ్లిపోయేలా ఆదేవ్వాలు ఇచ్చారు. గుర్తింపు లేని వ్యక్తులను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించవద్దన్నారు.


## వసూళ్లు మానుకోండి.. ట్రాన్స్‌జెండర్ల బెదిరింపు వసూళ్ళు

### హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఆగ్రహం



**హైదరాబాద్,డిసెంబర్ 13 :** ట్రాన్స్‌జెండర్ల బెదిరింపు వసూళ్లపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ సీరియస్ అయ్యారు. ఇకపై బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వారికి కఠిన హెచ్చరికలు జారీ చేశారు .ప్రభుత్వ అవకాశాలను వాడుకుని ట్రాన్స్‌జెండర్లు కూడా సమాజంలో గౌరవంగా బతకాలని సూచించారు. గ్రూపు తగాదాలు, ఆధిపత్య పోరు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నాయని సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. వారి సమస్యల పరిష్కారానికి 'ప్రైడ్ ప్లేస్' ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ మధ్య కాలంలో ట్రాన్స్‌జెండర్ల ఆగడాలకు సంబంధించిన వార్తలు నిత్యం వెలుగు చూస్తూనే ఉన్నాయి. వేడుక జరిగితే చాలు.. అది చిన్నది, పెద్దది అనే తేడా లేకుండా.. గుంపులుగా అక్కడకు చేరి బెదిరించి మరీ వసూళ్లకు పాల్పడుతున్నారు. గతంలో కొందరు నెటిజనులు ఈ సమస్యను సీపీ సజ్జనార్ ద ృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో తాజాగా సజ్జనార్ ట్రాన్స్‌జెండర్లకు వార్నింగ్ ఇచ్చారు. ఇక మీదట వారు బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు.తాజాగా అమీర్‌పేటలోని సెస్ ఆడిటోరియంలో సుమారు 250 మంది ట్రాన్స్‌జెండర్లతో సమావేశం నిర్వహించారు. సీపీ సజ్జనార్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బలవంతపు వసూళ్లకు పాల్పడితే ట్రాన్స్‌జెండర్ల మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది.. వాటిని వినియోగించుకుని.. గౌరవప్రదంగా జీవనం సాగించాలని సూచించారు. తమ చేష్టలతో సామాన్యులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. సీఐడీ, మహిళా భద్రతా విభాగ అడిషనల్ ఏడీజీ చారు సిన్హా తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సజ్జనార్ మాట్లాడుతూ.. గత కొంతకాలంగా ట్రాన్స్‌జెండర్ల మధ్య గ్రూపు తగాదాలు పెరుగుతున్నాయని.. వారి మధ్య రాజుకుంటున్న ఆధిపత్య పోరు.. సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడమే కాక, ప్రాణ నష్టానికి కూడా దారితీస్తున్నాయని సీపీ సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో ట్రాన్స్‌జెండర్ల మీద.. ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు.మరీ ముఖ్యంగా వివాహాలు, ఇతర శుభకార్యాల సమయంలో ట్రాన్స్‌జెండర్లు గుంపుగా ఇళ్లపైకి వెళ్లి జనాలను ఇబ్బంది పెట్టడమే కాక.. వారి వద్ద నుంచి భారీగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఇకపై ట్రాన్స్‌జెండర్లు ఇలాంటి చర్యలకు పాల్పడితే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.అనంతరం ఏడీజీ చారు సిన్హా మాట్లాడుతూ.. ట్రాన్స్‌జెండర్ల సమస్యలను పరిష్కరించడానికి గాను మహిళా భద్రతా విభాగంలో 'ప్రైడ్ ప్లేస్' అనే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు. ట్రాన్స్‌జెండర్లకు ఎలాంటి సమస్యలు ఎదురైనా, వారిని ఎవరైనా వేధింపులకు గురిచేసినా.. వెంటనే ఈ వింగ్‌ను సంప్రదించవచ్చని చారు సిన్హా తెలిపారు. ట్రాన్స్‌జెండర్ల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి మహిళా భద్రతా విభాగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు.

## సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు... వెల్లడించిన దక్షిణమధ్య రైల్వే



**హైదరాబాద్,డిసెంబర్ 13:** సంక్రాంతి పండగ సందర్భంగా ప్రయాణికుల డిమాండ్ మేరకు పలు ప్రత్యేక రైళ్లను నడపడానికి ఏర్పాట్లు చేసినట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 4, 11, 18 తేదీల్లో సికింద్రాబాద్-అనకాపల్లె(07041), జనవరి 5, 12, 19 తేదీల్లోఅనకాపల్లె- సికింద్రాబాద్ (07042) రైలును నడుపనున్నారు. జనవరి 9,16,23 తేదీల్లో (శుక్ర) హైదరాబాద్-గోరక్‌పూర్ (07075), జనవరి 11, 18, 25 తేదీల్లో (ఆది) గోరక్‌పూర్-హైదరాబాద్ (07076) మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఈనెల 21న మచి లీపట్నం- అజ్మీర్ (07274), 28న అజ్మీర్-మచిలీ పట్నం (07275) మధ్య ప్రత్యేక రైలు ను నడపడానికి ఏర్పాట్లు చేసి నట్టు తెలిపారు. శబరిమలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం జనవరి నెలలో నాలుగు ప్రత్యేకరైళ్లను నడపనున్నట్లు దక్షిణమధ్యరైల్వే ప్రకటించింది. చర్లపల్లి-కొల్లాం మార్గంలో నడిచే 07135/07136 ప్రత్యేకరైళ్లకు కాచిగూడ, కర్నూలు, డోన్, గుత్తి, కడప, తిరుపతి, కాట్పాడి, ఈరోడ్, త్రిచూర్, ఎర్నాకుళం స్టేషన్లలో హాల్ట్ సౌకర్యం కల్పించారు. 07135 ప్రత్యేకరైలు జనవరి 14, 21తేదీల్లో చర్లపల్లి నుంచి కొల్లాంకు బయల్దేరనుండగా, తిరుగు ప్రయాణంలో 07136 ప్రత్యేకరైలు కొల్లాం నుంచి చర్లపల్లికి బయల్దేరనుందని రైల్వే అధికారులు వెల్లడించారు.

## మెస్సి VS సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఫలక్ నుమా ప్యాలెస్‌లో మెస్సీకి సీఎం రేవంత్ రెడ్డి గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. ఆ తర్వాత ఫలక్ నుమా ప్యాలెస్‌లో నిర్వహించిన ప్రత్యేక మీట్-అండ్-గ్రీట్ కార్యక్రమంలో మెస్సీ, సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. మెస్సీ మ్యాచ్ చూసేందుకు హైదరాబాద్ వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా మీట్ అండ్ గ్రీట్‌లో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మెస్సీని కలిశారు. ఈ కార్యక్రమం తర్వాత మెస్సీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి నేరుగా ఉప్పల్ స్టేడియానికి వెళ్లారు. మెస్సీ అపర్ణ, రేవంత్ సింగరేణి జట్ల మధ్య జరిగిన ఫ్రెండ్లీ మ్యాచును తిలకించారు. మ్యాచ్ 18వ నిమిషంలో గ్రౌండ్‌లోకి దిగిన సీఎం రేవంత్ రెడ్డి వచ్చి రాగానే గోల్ కొట్టి అలరించారు. మ్యాచ్ అనంతరం నిర్వహించిన పెనాల్టీ షూటౌట్‌లో కూడా గోల్ కొట్టారు. పెనాల్టీ షూటౌట్‌లో మెస్సీ కూడా రెండు గోల్స్ కొట్టి అలరించారు. మ్యాచ్ ముగిశాక గ్రౌండ్ లోకి దిగిన మెస్సీ సీఎం రేవంత్ తో పాటు ఆటగాళ్లతో సరదాగా కాసేపు ఆట ఆడారు. సీఎం తన మనువడిని గ్రౌండ్‌లోకి తీసుకొచ్చి మెస్సీకి పరిచయం చేశారు. రేవంత్ మనువడితో మెస్సీ కాసేపు ఫుట్‌బాల్ ఆడారు. అనంతరం తన మనువడితో కలిసి సీఎం రేవంత్ మెస్సీతో ఫొటో దిగారు. మెస్సీ మ్యాచ్ చూసేందుకు హైదరాబాద్ వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. మ్యాచ్ అనంతరం అతడితో కలిసి ఫొటో దిగారు. ఇక, తన కోసం వచ్చిన ప్రేక్షకులకు స్టేడియం చుట్టూ తిరుగుతూ మెస్సీ అభివాదం చేశారు. దీంతో ఉప్పల్ స్టేడియం మొత్తం మెస్సీ నామస్మరణతో మోరుమోగిపోయింది. మొత్తానికి మెస్సీ హైదరాబాద్ పర్యటన విజయవంతంగా ముగిసింది.

## హెచ్1బీ వీసా ఫీజు పెంపుపై వ్యతిరేకత..

**న్యూయార్క్/వాషింగ్టన్: డిసెంబర్ 13 :**కొత్తగా హెచ్1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ "చట్ట విరుద్ధ " నిర?యం ట్రంప్ ప్రభుత్వం తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ 19 రాష్ట్రాలు మసాచుసెట్స్ జిల్లా లోని జిల్లా కోర్టులో దావా వేశాయి. ఎలాంటి చట్టబద్ధత లేకుండా ఫీజును పెంచుతూ నిర?యం తీసుకున్నారని సవాలు చేస్తూ న్యూయార్క్ అటార్నీ జనరల్ లెటీటియా జేమ్స్‌తోపాటు మరో 18 ఇతర అటార్నీ జనరల్స్ శుక్రవారం దావా వేశారు. వైద్య, విద్య, ఇతర సాంకేతిక రంగాల్లో అత్యవసర సేవలు అందిస్తున్న హెచ్1 బి సిబ్బందిపై ఈ భారం పడుతుందని ఫలితంగా ప్రభుత్వానికి, లాభాలతో సంబంధం లేని సంస్థలకు ఇబ్బందులు ఎదురవుతాయని వీరు పేర్కొన్నారు. హెచ్1 బి వీసాలు నైపుణ్యం కలిగిన డాక్టర్లు, నర్సులు, టీచర్లు , ఇతర కార్మికులు అమెరికాలో అత్యవసర సేవలు చేయడానికి వీలు కల్పిస్తున్నాయి. ఇప్పుడు వీసా ఫీజు లక్ష డాలర్లకు అమాంతంగా పెంచడంతో ఈ కార్యక్రమం కష్టతరమౌతుంది. పిల్లల విద్య దెబ్బతింటుంది.ఆర్థికంగా నష్టం కలుగుతుందని జేమ్స్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## అమరావతిలో భూమిలేని నిరుపేదలకు పెన్షన్లు

### • 4,929 మంది పింఛన్ల పునరుద్ధరణకు త్రిసభ్య కమిటీ నిర్ణయం

**అమరావతి,డిసెంబర్ 13 :** రాజధాని అమరావతిలో భూమిలేని పేదలకు పింఛన్లు ఇవ్వటానికి సీఆర్‌డీఏ చర్యలు చేపట్టింది. త్రిసభ్య కమిటీ సమావేశంలో 4,929 మంది పింఛన్ల పునరుద్ధరణపై కీలక నిర్ణయం తీసుకున్నారు. త్రిసభ్య కమిటీ నిర్ణయం మేరకు అర్హులైన వారికి నెలకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వటానికి సీఆర్డీఏ ఏర్పాట్లు చేస్తోంది. రాజధానికి భూసమీకరణ జరిగిన సమయంలో భూమిలేని పేదలకు ఉపాధికి ఇబ్బంది లేకుండా పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అప్పట్లో 4,929 మంది పేదలు పెన్షన్లు తీసుకునేవారు.వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజధాని పనులు నిలిపివేయటంతో పాటు.. పేదలకు పెన్షన్లు రద్దు చేసింది. ఇప్పుడు వారందరికీ పునరుద్దరించేందుకు సీఆర్డీఏ దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. గ్రామాల్లోని సీఆర్‌డీఏ కార్యాలయాల్లో పెన్షన్ దరఖాస్తులు ఇవ్వాలని కమిషనర్ కన్నబాబు ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామసభల సమయంలోనూ అర్జీలు సమర్పించవచ్చున్నారు. భూమి లేని పేదలకు న్యాయం చేస్తామని కమిషనర్ కన్నబాబు తెలిపారు.

## ఉపాధి హామీ పథకం పేరు మార్పులో ఆంతర్యమేమిటో..?

(మొదటి పేజీ తరువాయి)

ప్రియాక గాంధీ శనివారం స్పందించారు. ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ పేరును మార్చే పక్రియ కోసం ప్రభుత్వ నిధులు ఖర్చవుతాయి. ఇది అనవసరమైన పక్రియ అని ఆమె కేంద్రాన్ని విమర్శించారు. ఈ విషయంపై మీడియాతో మాట్లాడుతూ.. 'ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ పేరు మార్చడం వెనుక ఉన్న ఆలోచనలేంటో నాకర్థం కాలేదు. మొదట మహాత్మాగాంధీ పేరు పెట్టారు. ఇప్పుడు ఆ పేరును మార్చాలని ప్రయత్నిస్తున్నారు. ఈ పేరు మార్చే పక్రియ కోసం చాలా ప్రభుత్వ నిధుల్ని ఖర్చు చేయాల్సి ఉంది. కార్యాలయాల నుండి, స్టేషనరీ వరకు.. ఇలా ప్రతిదానికీ పేరు మార్చాలి. ఇది ఖర్చుతో కూడుకున్న పక్రియ. అనవసరంగా ఇలా చేయడం వల్ల ప్రయోజనం ఏమిటి? నాకు అర్థం కాలేదు అని ఆమె కేంద్రాన్ని ప్రశ్నించారు.

## హాస్టల్ విద్యార్థులకు పట్టెడన్నం పెట్టలేరా?

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులు కలుషిత ఆహారం తిని హాస్పిటల్ పాలవుతున్నారు. మొన్న షామీర్‌పేట బీసీ గురుకుల పాఠశాలలో అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు ఏకంగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లే పరిస్థితి వచ్చింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విద్యార్థులే ఫిర్యాదు చేశారు. నిన్న మాదాపూర్‌లోని చందునాయక్ తండాలో మధ్యాహ్న భోజనం వికటించి 43 మంది పిల్లలు దవాఖానలో చేరారు. ఇప్పుడు ముషీరాబాద్ నియోజకవర్గంలో బాగ్ లింగంపల్లి మైనార్టీ గురుకులంలో కలుషిత ఆహారం తిని 90 మంది ఆసుపత్రి పాలయ్యారు. రేవంత్ రెడ్డి విజన్ 2047 అని డబ్బా కొట్టుకుంటున్నాడు. ఇది విజన్ 2047 కాదు.. విద్యార్థుల పాలిట పాయిజన్ 2047 గా మారింది. రేవంత్ రెడ్డి పిల్లల పాలిట పాయిజన్ 2047గా మారిండు. నీకు నిజాయితీ ఉంటే గురుకులాల్లోని పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టు. ఆసుపత్రిలో చేరిన విద్యార్థులు తిరిగి మళ్లీ హాస్టల్‌కి వెళ్ళము అని భయపడి చెబుతున్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. కేసీఆర్ హయాంలో సన్నబియ్యంతో మంచి నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందేది. ఇప్పుడు దొడ్డు బియ్యం పెడుతున్నారు, అన్నం ఉడకడం లేదు, సరైన భోజనం పెట్టట్లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫుట్‌బాల్ ఆడడంలో ముఖ్య మంత్రి బిజీగా ఉంటాడు. మెస్సితో ఫుట్‌బాల్ ఆడటానికి మేస్త్రి కోట్లు ఖర్చు చేస్తున్నాడు.ఈరోజు రాష్ట్రంలో దాదాపు 300 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే రాహుల్ గాంధీ రాడు. 160 మంది ఆటో డ్రైవర్లు చనిపోతే రాడు. 116 మంది విద్యార్థులు చనిపోతే రాడు. 42 శాతం రిజర్వేషన్ కోసం బీసీలు పోరాటం చేస్తున్నా రాడు. రాష్ట్రంలో ఎన్ని సమస్యలు ఉన్నా ముఖం చాటేసి, ఈరోజు ఫుట్‌బాల్ మ్యాచ్ చూడటానికి వస్తున్నాడు. రాహుల్ గాంధీ ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు వచ్చి రేవంత్ రెడ్డి ఆడే ఫుట్‌బాల్ మ్యాచ్ చూసి పరవశిస్తాడంట. కలుషిత ఆహారంతో కడుపునొప్పి భరించలేక ఏడుస్తున్న విద్యార్థుల కన్నీళ్లు చూడు రాహుల్ గాంధీ అని హరీష్ ఎద్దేవా చేశారు. విద్యార్థులకు పాడైన భోజనం పెట్టి వారి ప్రాణాలతో చెలగాటమాడుతారా? అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ మండిపడ్డారు. బాగ్‌లింగంపల్లి మైనారిటీ గురుకులంలో ఫుడ్ పాయిజన్ ఘటనపై ఆయన స్పందిస్తూ విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో నిర్లక్ష్యం తగదని సూచించారు.

నిజాలు నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక
ఆదివారం, డిసెంబర్ 14, 2025




# నేను పాలకుడిని కాదు ప్రజాసేవకునిగా మీ ముందుకు వస్తున్నాను

- సర్పంచ్ గా గెలించండి
- సర్పంచ్ గా పోటీచేస్తున్నా వెలిశెట్టీ కళ్యాణి కిషోర్ హామీ..





చర్చ :- బ్యూరో కరీంనగర్ :నేను పాలకుడిని కాదు ప్రజాసేవకునిగా మీ ముందుకు వస్తున్నాను.ఈ సారీ సర్పంచ్ గా గెలిపించి ఆశీర్వదించాలని కోరుతున్నాను. తాను గత రెండు మార్లు సర్పంచ్‌గా పోటీ చేసి ఓడిపోయినా కూడా ప్రజాసేవను మరవలేదు.గ్రామంలోనే ఉంటూ ప్రజాసేవ చేస్తూ మీ ముందుకు వస్తున్నాను.ఈ సారీ గెలిపించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.గ్రామాభివ ృద్ధితో పాటు ప్రజల సమస్యలపై నా తనువు ఉన్నంతవరకు పోరాడి వాటి పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాను.గతంలో రెండు సార్లు సర్పంచ్ గా పోటీ చేసి డిపోయాను అయినా కూడా ప్రజల సమస్యలపై పోరాడుతూనే ఉన్నాను.ఈ సారీ తనను సర్పంచ్ గా గెలిపించి గ్రామాభివ ృద్ధికి, ప్రజాభివ ృద్ధికి తోడ్పాడాలని కోరుతున్నాను.గతంలో ఊటూరి గ్రామాభివ ృద్ధికి తన శక్తి వంచనా లేకుండా క ృషిచేశానన్నారు. తనను ఈ సారీ గెలిపిస్తే ఊటూరు గ్రామం చుట్టు పక్కల గ్రామాలకు రవాణ రాకపోకలు సాగేందుకు రహదారులను మరమ్మతులు చేస్తానని ఇంటర్ రోడ్లు వేయించి ప్రజల రాకపోకలను మెరుగుపరుస్తానని హామి ఇచ్చారు.అలాగే . కాలనీ లోని స్మశాన వాటిక. %జ. జ% రోడ్డు, కుల సంఘాలకు కమ్యూనీటి భవనాలు నిర్మించడంతో ప్రజల అవసరాలను తీరుస్తానని ఆమే హామీఇచ్చారు.గ్రామంలో కోతులు లేకుండా చేసి ప్రజలకు రక్షణ కల్పిస్తానని హామి ఇచ్చారు.ఊటూరు గ్రామంలో వైకుంఠ రథం ఏర్పాటు చేయడం ఫ్రీజర్ సౌకర్య ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చారు.
ఊటూరు గ్రామ నలువైపులా రోడ్డు వేయడంతో పాటు
గవర్నమెంట్ తెలుగు మీడియం పాఠశాలను ఇంగ్లీష్ మీడియం మోడల్ పాఠశాలగ ఆధునీకరిస్తానన్నారుపల్లె దవాఖాన లో ప్రతి రోజు డాక్టర్ అందుబాటులో ఉండి ప్రజలకు వ్యై సేవలందించే విదంగా క ృషి చేస్తానన్నారు. అవినీతి రహిత గ్రామ పంచాయతిగా మారుస్తానన్నారు. తీర్చిదిద్దుతానన్నారు.వంద శాతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుకు క ృషి చేస్తానన్నారు.ఊటూరు గ్రామంలోనలైబ్రరీ ప్రతి రోజు నల్లా నీటి సరఫరా అయ్యే విదంగా చొరవ చూపుతానని హామీ ఇచ్చారు.ఊటూర్ గ్రామంలో పెండింగ్‌లో ఉన్నా అభివ ృద్ధి పనులను పూర్తి చేయించి గ్రామాభివ ృద్ధికి తన వంతు క ృషి నందిస్తానన్నారు.



**వెలి శెట్టి కళ్యాణి కిషోర్ కు అడుగడున ప్రజల నీరాజనాలు..**
ఊటూరు గ్రామ సర్పంచ్ పోటీ చేస్తున్నా వెలిశెట్టి కళ్యాణి కిషార్ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో గ్రామ ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. ఎక్కడ చూసిన
ప్రజలు స్వాగతం పలుకు తున్నారు.

# 20న జరుగు ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర సదస్సును జయప్రదం చెయండి

- ఐ.ఎల్.పీ.ఏ జిల్లా కన్వీనర్ జే. గోపిక ృష



చర్చ,భద్రాద్రి కొత్తగూడెం : నవంబర్ 20వ తేదీన కొత్తగూడెం క్లబ్ లో జరుగు ఇండియాన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర ఐదవ సదస్సును జయప్రదం చేయాలని ఐ.ఎల్.పీ.ఏ జిల్లా కన్వీనర్ జే గోపిక ృష? కోరారు. శనివారం జిల్లా కోర్టు లైబ్రరీ హాల్ నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇదిగో మీ భావాన్ని నిలుపుతూ,భాషా-వ్యాకరణ దోషాలు సరిచేసి పెద్దగా,ప్రభావవంతంగా మళ్లీ రచించి ఇస్తున్నానాని అంబేద్కర్ ఇచ్చిన పిలుపులో భాగంగా
బ్లాక్ కోట్స్ ఫర్ బ్లూ రెవల్యూషన్న్యాయవాదుల హక్కులు, సమస్యలు, భవిష్యత్‌ను ద ృష్టిలో పెట్టుకొని, న్యాయవాదులు ఎదుర్కొంటున్న వ ృత్తిపరమైన, సామాజిక,ఆర్థిక సమస్యలపై నిరంతర పోరాటం చేయడమే కాకుండా, ప్రత్యేకంగా అట్టడుగు వర్గాల న్యాయవాదులను విద్య ద్వారా మాత్రమే విముక్తి చేయాలనే లక్ష్యంతో 365 రోజులు ఆన్లైన్ ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని జూనియర్ సివిల్ జడ్జ్ (జేసీజే), అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు (ఏపిపి) తదితర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న న్యాయవాదులకు నిరంతరంగా అందిస్తున్న ఏకైక న్యాయవాద సంస్థ ఐ.ఎల్.పీ.ఏ నిలుస్తోందని. మహాత్మా జ్యోతిబా పూలే, బాబాసాహెబ్ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ భావజాలాన్ని ఆధారంగా చేసుకొని, సమానత్వం, న్యాయం, సామాజిక చైతన్యాన్ని లక్ష్యంగా పెట్టుకొని న్యాయవాదుల మధ్య అవగాహన పెంచుతూ, వ ృత్తిలో వెనుకబడిన వర్గాలకు దిశానిర్దేశం చేసే ఈ రాష్ట్ర మహాసభనుఅందరూ కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎల్.పీ.ఏ సభ్యులు భానుప్రియ,యెర్రా కామేష్,సాధిక్ పాషా, అంబటి రమేష్,మారపాక రమేష్, వడ్లకుండ హరి పాల్గొన్నారు

# రెండవ దఫా పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- మానకొండూర్, తిమ్మాపూర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన







చర్చ:-బ్యూరో కరీంనగర్ :రెండవ విడతలో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో 14న రెండవ విడత పోలింగ్ జరగనున్న నేపథ్యంలో తిమ్మాపూర్ మండలం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేశారు. అదేవిధంగా మానకొండూర్ మండలానికి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు.ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ?ంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు జిల్లాకేంద్రానికి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.
పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు.

# బిజెపి నాయకుల, కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్

- మొలంగూర్ లో బిజెపి సర్పంచ్ అభ్యర్థి కొమురయ్య పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి.
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి క ృష్ణారెడ్డి



చర్చ:- మానకొండూర్ : శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో బిజెపి సర్పంచ్ అభ్యర్థి దండు కొమురయ్య పై శు క్రవారం రాత్రి దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి క ృషా?రెడ్డి డిమాండ్ చేశారు. సర్పంచ్ అభ్యర్థి దండు కొమురయ్య పై శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసిన నేపథ్యంలో శనివారం రోజున బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి క ృషా?రెడ్డి, పార్టీ జిల్లా మండల నాయకులు కొమురయ్యను పరామర్శించి, దాడి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందఠరేగా గంగాడి క ృషా?రెడ్డి మాట్లాడుతూ
మొలంగూర్ గ్రామంలో బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గా బరిలో నిలిచిన దండు కొమురయ్య శుక్రవారం రాత్రి తెనుగు వాడలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన పిట్టల కొమురయ్య అనే వ్యక్తిని పరామర్శించి , ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు దండు కొమురయ్య పై కారంపొడి చల్లి, చాతి మీద ,పొట్టలో, మొఖంపై పిడిగుద్దులు గుద్ది విచక్షణారహితంగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున ్నట్లు చెప్పారు. దాడిలో కొమురయ్య తీవ్రంగా గాయపడి, అపస్మా రక స్థితిలో ఉండి సొమ్మసిల్లి పడిపోవడం జరిగింద న్నారు. ఆ ప్రాంతానికి చెందిన కొందరు కొమురయ్యను గుర్తించి కుటుంబ సభ్యులకు , 100 నంబర్ కు సమాచారం అందించారని , అనంతరం 108 వాహనము ద్వారా చికిత్స నిమిత్తం దండు కొమురయ్యను హుజరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని వివరించారు. బిజెపి బలపరిచిన అభ్యర్థిగా బరిలో నిలిచిన దండు కొమురయ్య ను ఎదుర్కోలేకనే కొంతమంది ప్రత్యర్థులు ఈ దాడికి పాల్పడ్డారని గ్రామంలో చర్చ జరుగుతుందని తెలిపారు.
ఈ దాడి కి పాల్పడిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి తాటాకు చప్పులకు, దాడులకు బిజెపి భయపడదన్నారు. బిజెపి నాయకుల కార్యకర్తల జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని, ఖబర్దార్ ఆయన హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడుల సంస్క ృతి మంచిది కాదని, వారిని ప్రోత్సహించే పార్టీలకు, వ్యక్తులకు ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో శంకరపట్నం మండల నాయకులు కార్యకర్తల తో పాటు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ కళాశాల ఆవరణలో సింగరేణి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ జీఎం సుధాకర్‌రావు

చర్చ , రామగిరి, డిసెంబర్ 13:ఈ నెల 19న జేఎన్టీయూ కళాశాల ఆవరణలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏరియా3 జనరల్ మేనేజర్ ఎన్. సుధాకర్‌రావు తెలిపారు. శనివారం జీఎం కానారేన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఏరియా3 పరిధిలోని బొగ్గు గనులను సమగ్రంగా అభివ ృద్ధి చేస్తూ రామగుండం కోల్ మైన్స్ ఏరియాను తీర్చిదిద్దే క్రమంలో ఈ పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రామగిరి మండలం పన్నూర్, నాగేపల్లి,



లద్నాపూర్, రత్నపూర్, బుధవారంపేట గ్రామాలతో పాటు కమాన్‌పూర్ మండలం ముల్కలపల్లి, జూలపల్లి గ్రామాలకు చెందిన ప్రభావిత ప్రజలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని జీఎం సుధాకర్ రావు కోరారు.ఈ సమావేశంలో ఎస్‌వోటు జీఎం ఎం. రామ్మోహన్, పర్యావరణ అధికారి పి. రాజారెడ్డి, ఐఈడీ డీజీఎం బి.టి. మురళీక ృష?, క్వాలిటీ డీజీఎం బి.వి. సత్యనారాయణ, సివిల్ డీజీఎం రాజేంద్రకుమార్, పర్సనల్ విభాగాధిపతి బి. సుదర్శనం, ఎస్టేట్స్ అధికారి కె. ఐలయ్య, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరచిన "కృషవేణి" కుసుమాలు




చర్చ : రామగిరి, డిసెంబర్ 13:పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గల నందన గార్డెన్స్ లో జరిగిన వేదిక్ మ్యాథ్స్ మరియు అబాకస్ జిల్లాస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి వేదిక్ మ్యాథ్స్ లో ప్రథమ స్థానం లో 8వ తరగతి చదువుతున్న సాగర్ల. రమ్య , అబాకస్ లో ప్రథమ స్థానంలో 5వ తరగతి చదువుతున్న బిరుక శ్రీవాణి, ద్వితీయ స్థానంలో 4వ తరగతి చదువుతున్న శాన్వి శ్రీ లతో పాటు కాన్సోలేషన్ విభాగంలో రియా అర్బా, సాయి వర్షిణి, రిషి, రంజిత్ కుమార్, తేజ శ్రీ, లోహిత లు బహుమతులు పొందారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఈ విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు, వారి విజయం నకు కారణమైన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలి : ఎస్పీ రోహిత్ రాజు

- ఇల్లందు సబ్ డివిజన్ పోలీసు అధికారులతో పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసిన ఎస్పీ





చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం నాడు ఇల్లందు పోలీస్ స్టేషన్లో సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో సమావేశమయ్యారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక వ్యక్తులను గుర్తించి వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ సందఠరేగా సబ్ డివిజన్లోని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పంచాయతీల వారీగా ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రజలు నిఠర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు విధులను నిర్వర్తించే అధికారులు,సిబ్బంది భాద్యతాయుతంగా మెలగాలని తెలిపారు.ఎన్నికల నియమాలని కచ్చితంగా పాటించాలని సూచించారు.ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ ద ృష్టికి తీసుకు రావాలని సూచించారు.ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై ఎన్నికల నియ మావళి ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రభాను,ఇల్లందు సీఐ సురేష్,టేకులపల్లి సీఐ సత్యనారాయణ,గుండాల సీఐ రవీందర్, ఎస్సై లు రవూఫ్,నాగుల్ మీరా,హసీనా,రాజేందర్,సోమేశ్వర్,శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రెండవ విడత పంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

- ప్రజలందరూ నిఠర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :జిల్లాలో రెండవ విడతలో జరగబోయే పంచాయితీ ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనను విడుదల చేశారు. మొత్తం 766 పోలింగ్ స్థానాలలోని పోలింగ్ కేంద్రాలలో పోలీస్ శాఖ తరపున పూర్తిస్థాయి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.సుమారుగా 1500 మంది పోలీసులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నారు.1392 పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు-878, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు-179, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు-285, క్మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలు-50 లను గుర్తించినట్లు తెలిపారు.ప్రజలందరూ నిఠర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు పోలీస్ అధికారులు,సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశాలు జారీ చేశారు. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా నగదు,మద్యం వంటి వాటితో పట్టుబడితే చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

# పెద్దపల్లి జిల్లాలో రెండో విడత పోలింగ్ కు సర్వం సిద్ధం



చర్చ,పెద్దపల్లి బ్యూరో:రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేశారు అధికారులు. పెద్దపల్లి జిల్లాలో రెండో విడత లో బాగంగా 4 మండలాల్లో పాలకుర్తి, అంతరెం, ధర్మారం, జూలపల్లి మండలాల్లో



ఎన్నిక జరగనుంది. మొత్తం 73 గ్రామ పంచాయతీకు గాను 3 ఏక గ్రీవం కాగా 70 గ్రామపంచాయతులకు రేపు పోలింగ్ జరగనుంది. మొత్తం 286 మంది బరి లో ఉన్నారు. అలాగే మొత్తం 684 వార్డులకు గాను 177 ఏకగ్రీవం కాగా 507 వార్డులకు పోలింగ్ జరగనుంది. మొత్తం 1417 మంది బరి లో ఉన్నారు. పోలింగ్ సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు పంపించారు అధికారులు. ఏర్పాట్ల ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. ప్రశాంత వాతావరణం పోలింగ్ జరిగేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు పోలీసులు. పోలింగ్ కేంద్రాల వద్ద 163సెక్షన్ అమలు చేశారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన గొడవలు చేసిన ఎన్నికల నియమావళి అతిక్రమించిన చర్యలు తప్పవని సిపి పేర్కొన్నారు.

## మానకొండూర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే




చర్చ:- మానకొండూర్ :గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో రెండవ విడత పోలింగ్ జరగనున్న మానకొండూర్ మండలం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను మానకొండూర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు.ఈ కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడి ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ?ంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.

## వంగర కో-ఆప్షన్ మెంబర్ గా అవకాశం కలిపిచాలిని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు



చర్చ :- మానకొండూర్ :మంద్రి దేవరాజు యాదవ్ వేడుకున్నాడు
మొదటి దశలో జరిగిన ఎన్నికల్లో వంగర గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలిచిన సందర్భంగా గత 13 సంవత్సరాలు గా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించిన అన్ని వంగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంద్రి దేవరాజు యాదవ్ వేడుకున్నాడు దేవరాజు మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తానని తెలిపారు


## ఘనంగా అయ్యప్ప స్వామి పంబ ఆరట్టు ఉత్సవం




చర్చ:- హుస్నాబాద్: పట్టణంలో : పంబా అరట్టు ఉత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది అయ్యప్ప దేవస్థానం నుండి అయ్యప్ప ఉత్సవ విగ్రహాలను నగర పురవీధులో ఊరేగింపు చేసి హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువులో ప్రత్యేక అభిషేకాలు చేసి తిరిగి దేవాలయం లో పునఃప్రవేశం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ ఆకుల వెంకట్ గౌరవ అధ్యక్షులు సుద్దాల చంద్రయ్య, సురేందర్ రెడ్డి, శివరామ్, శివ, సంపత్,నవీన్,ప్రవీణ్, శ్రీకాంత్, కోకంటి రవి, ఒగ్గోజు సదానందం, ఒగ్గోజు వెంకన్న, మాటూరి గోపి, నర్సింగ్, వంగ రాజిరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు పోలోజు భానుమూర్తి,రామక పవన్ శర్మ, నాయకులు గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత,చిత్తారి రవి, మాజీ కౌన్సిలర్లు చిత్తారీ పద్మ, వాల సుప్రజ నవీన్, వలపు రాజు , పున్న సధి మరియు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## రాజీవ్ రహదారిపై రోడ్డు ప్రమాదం

**బొలెరో వాహనం బోల్తాపడి వలస కూలీలకు గాయాలు**




చర్చ,పెద్దపల్లి:సుల్తానాబాద్ మండలం చిన్న కల్వల వద్ద రాజీవ్ రహదారిపై బొలెరో వాహనం అదుపుతప్పి బోల్తా పడింది.చంద్రపూర్ నుండి సుల్తానాబాద్ కు పొలం పనుల కోసం కూలీలతో వస్తున్న బొరెరో వాహనం అదుపు తప్పి పల్టీ కొట్టింది.వాహనంలో ప్రయాణిస్తున్న15 మంది కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను 108 వాహనంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## సుడా కమర్షియల్ బిల్డింగ్,ఐడిఎస్ఎంటి పనులు పరిశీలించిన సుడా చైర్మన్



చర్చ :- కరీంనగర్ :సుడా కమర్షియల్ బిల్డింగ్ మరియు ఐడీఎస్ఎంటి పనులను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పరిశీలించారు.సంక్రాంతి వరకు ఐడీఎస్ఎంటి పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.సుడా కమర్షియల్ బిల్డింగ్ పనులు ఇంకా వేగవంతం చేసి మార్చి వరకు మొదటి దశ పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.డిఈఈ రాజేంద్ర ప్రసాద్,కాంట్రాక్టర్లు ఉమేందర్ రావు,చిందం శ్రీనివాస్, అజ్మల్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీ త్రీ ఏరియాలో పర్యటించిన అటవీ శాఖ ముఖ్య సంరక్షణ అధికారి డాక్టర్ సి.సువర



చర్చ:రామగిరి :తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ డాక్టర్ సి.సువర ఐఎఫ్ఎస్ శనివారం రామగుండం-3 ఏరియా లో పర్యటించారు. రామగిరి అతిథి గృహం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికారు.అనంతరం ఓసిపి-2 ఉపరితల గనినీ సందర్శించి వ్యూ పెయింట్ నుండి క్వారీని పరిశీలించారు. తదుపరి మొక్కను నాటారు. సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం అవసరమైన అటవీశాఖ భూములకు సహాయ, సహకారాలు అందించాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ కోరారు. అందుకు తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ సానుకూలంగా స్పందించారు.కార్యక్రమంలో అటవీ శాఖ సిసిఎఫ్ ప్రభాకర్,
డిఎఫ్ఓ శివయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ఎస్టేట్స్ అధికారి ఐలయ్య, ఇతర అధికారులు, ఫారెస్ట్ అధికారులు తదితరులు ఉన్నారు.

# 2026 సంవత్సరానికి తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ న్యూజిలాండ్ నూతన కార్యవర్గ కమిటీ ఏర్పాటు



చర్చ:-బ్యూరో కరీంనగర్ :న్యూజిలాండ్ అంతటా నివసిస్తున్న తెలంగాణ వాసులను ఏకతాటిపైకి తీసుకురావాలనే దృఢ సంకల్పంతో దశాబ్దానికి పైగా క్రితం స్థాపితమైన తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ న్యూజిలాండ్ నేడు 10,000 మందికి పైగా సభ్యులతో బలమైన మరియు చురుకైన సంస్థగా ఎదిగింది. తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన కుటుంబాలను ఏకం చేస్తూ, సాంస్కృతిక-సామాజిక సేవల్లో విశేష పాత్ర పోషిస్తోంది.ఈ రోజు ఆక్‌లాండ్‌లో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో 2026 సంవత్సరానికి నూతన కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వరుసగా రెండోసారి శ్రీ కోడూరి చంద్రశేఖర్ అధ్యక్షులుగా తిరిగి ఎన్నిక కావడం ఆయన నాయకత్వంపై సంఘ సభ్యులు చూపుతున్న విశ్వాసానికి నిదర్శనం.గత పదేళ్లుగా తెలంగాణ సంస్కృతి, ఐక్యత మరియు సామాజిక సంక్షేమ కార్యక్రమాల ప్రచారంలో కీలక పాత్ర పోషిస్తోంది. బతుకమ్మ, బోనాలు, సంక్రాంతి, ఉగాది, దసరా వంటి ప్రధాన పండుగలతో పాటు ఇఫ్తార్ విందులు, క్రిస్మస్ వేడుకలు మరియు బహుళసాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తూ తెలంగాణ యొక్క గంగాజమునా తహజీబ్ ఆత్మను ప్రతిబింబిస్తోంది.
నిర్వహించిన కార్యక్రమాలకు జాతీయ-అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. న్యూజిలాండ్ గౌరవ ప్రధాన మంత్రి క్రిస్టోఫర్ లక్సన్, ఆక్‌లాండ్‌లోని భారత కాన్సుల్ జనరల్ డా. మదన్ మోహన్ సేథి, తెలంగాణకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రముఖ గాయకులు మరియు సాంస్కృతిక కళాకారులు పలు సందరాల్లో కార్యక్రమాలను అలంకరించడం ద్వారా సంస్థకు ఉన్న ప్రతిష‘ మరింత పెరిగింది.
జులపల్లి మండలం, పెద్దపల్లి జిల్లాకు చెందిన చంద్రశేఖర్ కోడూరి (చందు) గతంలో %టాగ్సీ%లో వివిధ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థి నాయకుడిగా సేవలందించడం, తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించడం, అలాగే తెలుగు యువతకు అంకితభావంతో సేవ చేయడం ఆయన నేపథ్యం. ఆయన నాయకత్వం మరియు సేవలను గుర్తించి సంఘంలోని సీనియర్ సభ్యులు ఆయనను ఏకగ్రీవంగా తిరిగి అధ్యక్షునిగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా తన ప్రసంగంలో చంద్రశేఖర్ కోడూరి, సీనియర్ సభ్యులు, కార్యవర్గ సభ్యులు మరియు సమస్త తెలంగాణ సమాజానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. న్యూజిలాండ్‌లో నివసిస్తున్న 10,000కు పైగా తెలంగాణ వాసుల ఐక్యతను మరింత బలోపేతం చేయడం, డయాస్పోరా సంక్షేమ కార్యక్రమాలను విస్తరించడం, సాంస్కృతిక మరియు సామాజిక సంస్థలతో భాగస్వామ్యాలను పెంపొందించడం తన ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఘనమైన సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహిస్తూ, న్యూజిలాండ్ బహుళసాంస్కృతిక సమాజానికి సానుకూలంగా దోహదపడే విధంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.2026 సంవత్సరానికి కార్యవర్గ కమిటీలో అధ్యక్షుడిగా చంద్రశేఖర్ కోడూరి, ప్రధాన కార్యదర్శిగా విశ్వనాధు బాల, ఉపాధ్యక్షులుగా విజయేత మరియు మధు, ఖజాంచిగా వర్ష, జాయింట్ ఖజాంచీలుగా కావ్య మరియు అవిటీ వ్యవహరిస్తుండగా, పద్మ, ఆర్తి, నిఖిత, హరీష్, రవి, రమేష్, సలీమ్, రమేష్ అదేపు, విజయ్, శ్రీనివాస్, బిలాలుద్దీన్, మనోహర్, ప్రమోద్, అనిల్, పాండిల్లా, మారుతి మరియు మహేందర్ కార్యవర్గ సభ్యులుగా సేవలందించనున్నారు.ఈ కార్యక్రమానికి నరేందర్ రెడ్డి పట్లొల్ల, జగదీశ్వర్ రెడ్డి పట్లొల్ల, రాజేందర్ ధరణికోట, ధర్మేందర్ ఆలయ తదితర భారతీయ డయాస్పోరాకు చెందిన ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని మరింత ఘనతపరిచారు.

# రెండోవ విడత పంచాయితీ ఎన్నికలకు భారీ బందోబస్తు


- **శాంతియుత ఎన్నికల నిర్వహణే లక్ష్యం**
- **రామగుండం పోలీస్ కమీషనర్**

**అంబర్ కిషోర్ ఝా వెల్లడి**



చర్చ,గోదావరిఖని:రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో రెండో విడుత గ్రామపంచాయతీ ఎన్నికలు ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించడం జరిగిందని ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు.పెద్దపల్లి జోన్ పరిధిలో రెండో విడుత పాలకుర్తి , అంతర్గాం , జూలపల్లి , ధర్మారం నాలుగు మండలాలలో 73... గ్రామపంచాయతీలు .97.. పోలింగ్ కేంద్రాలలో 684.. పోలి ంగ్ లొకేషన్స్ ఉన్నట్లు తెలిపారు.మంచిర్యాల జోన్ పరిధిలో బెల్లంపల్లి , కన్నేపల్లి , భీమిని, తాండూర్, నేన్నెల, కాసిపేట్, వేమనపల్లి ఏడు మండలాలలో 114 గ్రామ పంచాయితీలు,112 పోలింగ్ కేంద్రాలలో,724 పోలింగ్ లొకేషన్స్ ఉన్నట్లు తెలిపారు. రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధి లో మొత్తం 1680.పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు-1161, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు 519 ఉన్నట్లు తెలిపారు.రెండో విడుత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు ఇద్దరు డీసీపీలు , ఏడుగురు ఏసీపీలు, సీఐలు 30 మంది ,ఎస్ఐలు 95 ఏఎస్ఐలు,హెడ్ కానిస్టేబుళ్లు 270, కానిస్టేబుళు 520, హోం గార్డులు 240, ఆర్మడ్ సిబ్బంది 190, టీమ్స్ 32,రూట్ మొబైల్ పార్టీలు 62, మిగతా సిబ్బంది, సుమారు 200, సుమారు 1700 మంది పోలీస్ మరియు భద్రతా సిబ్బందితో బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే, స్థానిక పోలీస్ లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. పోలీస్ సిబ్బందితో రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# రెండవ విడత ఎన్నికలకు సర్వం సిద్ధం




చర్చ:- అశ్వారావుపేట :స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా రెండవ విడత ఎన్నికలకు రంగం సిద్ధం అయింది. రెండవ విడత ఎన్నికలకు సంబంధించి నియోజకవర్గ వ్యాప్తంగా కావాల్సిన ఏర్పాట్లను అధికారులు పర్యవేక్షణలో కొనసాగుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండవ విడతలో అశ్వారావుపేట నియోజకవర్గంలోని అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, మండలాలతో పాటు పాల్వంచ, చుంచుపల్లి మండలాలలో డిసెంబర్ 14 న ఎన్నికలు జరుగనున్న తరుణంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు ఎన్నికలకు సర్వం సిద్ధం చేసి ఎన్నికల యుద్ధానికి సిద్ధంగా ఉన్నారు.రెండవ విడతలో భాగంగా 156 పంచాయతీలకు , 1392 వార్డులకు పోలింగ్ స్టేషన్లను అధికారులు ఏర్పాట్లు చేశారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొనున్నారు. అదేరోజు మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ అనంతరం విజేతలను ప్రకటించడం జరుగుతుందని ఎన్నికల అధికారులు తెలిపారు.
రెండవ విడత ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ఎక్కడ కూడా ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్, ఫైర్, స్పెషల్ బేటాలియన్ ఫోర్స్, సిబ్బందిని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్నట్టు సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేయనున్నట్టు ఎన్నికల అధికారులు తెలిపారు.ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా సాగేలా సహకరించాలని ఎక్కడ అవాంచనీయ ఘటనలు జరగకుండా అవసరమైతే 100 కు డయల్ చేసి సేవలను వినియోగించుకుంటూ జాగ్రత్తగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఎక్కడైనా ఆశాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల్లో రద్దీ ఏర్పడకుండా తగిన ఏర్పాటు చేయాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ రిజిస్టర్‌ను కచ్చితంగా నిర్వహించాలని ప్రతి ఓటరును రిజిస్టర్‌తో సరిపోల్చి ధృవీకరించిన తరువాతే ఓటు వేయడానికి అనుమతించాలని, దొంగ ఓట్లకు ఎట్టి పరిస్థితుల్లో చోటు ఇవ్వకూడదని అధికారులు అన్ని ఏర్పట్లు చేస్తున్నారు.
కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు, రెండు వేలకుపైగా ఓటర్లు ఉన్న జగన్నాధపురం, నరసాపురం, పెద్దిరెడ్డిగూడెం, వినాయకపురం, చంద్రుగొండ, చుంచుపల్లి, దమ్మపేట తదితర ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో అవసరమైనన్ని టేబుళ్లు ఏర్పాటు చేసి ప్రక్రియను సజావుగా కొనసాగించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.
ఆదివారం పోలింగ్ రోజున ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఓటింగ్ జరుగనున్నందున, ఓటర్లలో అవగాహన పెంచేందుకు పంచాయతీ వాహనాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున పోలింగ్ అనంతరం ర్యాలీలు, విజయోత్సవాలు నిర్వహించేందుకు అనుమతి లేదని అధికారులు తెలిపారు.

# సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ట్రాన్స్‌కో, జెన్‌కో నుంచి రావలసిన 43,600 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి





చర్చ , సింగరేణి, హైదరాబాద్:సింగరేణికి వేలంపాటలో అన్ని గనులు కేటాయించాలి: సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్
ఈ రోజు కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రివర్యులు శ్రీ జి. కిషన్ రెడ్డి గారు హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి బీఎంఎస్ నాయకులు శ్రీ పి. మాధవ నాయక్ (ఏబీకేఎంఎస్ కార్యదర్శి), శ్రీ టీఎస్ పవన్ కుమార్ (చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ)లు ప్రత్యేకంగా సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గారి గదిలో సమావేశమయ్యారు.ఈ సమావేశంలో నైనివీకే7, పూసపల్లి దొర్లి తదితర గనులకు అనుమతులు మంజూరు చేసి బొగ్గు ఉత్పత్తికి సింగరేణి అభివృద్ధికి సహకరించినందుకు బీఎంఎస్ యూనియన్ తరఫున కేంద్ర మంత్రివర్యులకు అభినందనలు తెలియజేశారు.
అలాగే సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వ సంస్థలైన లిట్రాన్స్‌కో, జెన్కో నుంచి రావలసిన బకాయిలను వెంటనే చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి తగిన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. సుమారు 43 వేల కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో సింగరేణి సంస్థ తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.
సింగరేణి సంస్థ అభివృద్ధి దృష్ట్యా, తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా కొత్త గనుల కేటాయింపు, అలాగే విద్యుత్ ఉత్పత్తి రంగంలో, ముఖ్యంగా సోలార్ విద్యుత్ విస్తరణకు అవసరమైన అవకాశాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు.దీనికి స్పందించిన మంత్రివర్యులు, సింగరేణి యాజమాన్యం కోల్ మినిస్ట్రీకి పంపిన ప్రతి ఫైల్‌ను అత్యంత సానుకూలంగా పరిశీలించి, దశలవారీగా సమస్యలను పరిష్కరిస్తూ సింగరేణి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఇట్లు,టీఎస్ పవన్ కుమార్చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ
సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్)

# అవినీతి మరక లేని యువ నాయకుడు బానోత్ జగన్



**చర్చ, జూలూరుపాడు :**జూలూరుపాడు మండలం, గుండ్లరేవు గ్రామపంచాయతీ లో సిపిఎం, సిపిఐ, ఎల్ ఎం బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా భానోత్ జగన్ విజయం ఖాయం అంటున్నాయి కాంగ్రెస్ శ్రేణులు. గత ప్రభుత్వంలో సర్పంచ్ ఉపసర్పంచ్ లకు మద్దతు తెలపడమే కాకుండా, అభివృద్ధిలోనూ, ప్రతి కష్టంలోనూ పంచాయతీకి అండగా నిలబడ్డాడు బానోతు జగన్. గత ప్రభుత్వంలో సర్పంచ్ అభ్యర్థులకు చెక్ పవర్ రావడానికి సంవత్సర కాలం పట్టింది. అయినా కూడా, చెత్త, మురికి కాలువలు శుభ్రం చేయడం, బ్లీచింగ్ చల్లడం, దోమల మందు కొట్టడం వంటి పారిశుద్ధ్యం పనులు వంటి అనేక కార్యక్రమాలు సొంత నిధులతో నిర్వహించారు. కరోనా కష్ట కాలంలో ప్రపంచమే భయపడుతున్న రోజుల్లో సర్పంచులు వారి సిబ్బంది మాత్రమే గ్రామాలకు రక్షణగా నిలిచాయి. ప్రాణాలకు తెగించి పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు బ్లీచింగ్ చల్లడం, ప్రతి ఇంటికి కూరగాయలు, బియ్యం అందించడం, వలస కూలీలకు అండగా నిలబడడం, కోవిడ్ టెస్ట్ కేంద్రాలను ఏర్పాటు చేయడం, కోవిడ్ వ్యాక్సిన్సు వేయించడం వంటి అనేక కార్యక్రమాలు సర్పంచులతో కలిసి గ్రామాభివృద్ధికి సహకరించాడు జగన్. గ్రామాలలో ఉన్న అనేక అంతర్గత రోడ్లకు గ్రావెల్ పోయించి గ్రావెల్ రోడ్లుగా మలిచారు. పంట పొలాలకు వెళ్లే దారులను గ్రావెల్ రోడ్లుగా మాలిచారు. అనేక విద్యుత్ స్తంభాలను వేయించారు.

పల్లె ప్రకృతి వనాలని నిర్మించారు. స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారు. గుండ్లరేవు పంచాయతీలో మూడు గ్రామాల ప్రజలకు గల ప్రధాన సమస్య పోడు భూముల సమస్య. ఎమ్మెల్యే రాందాస్ నాయక్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లను సంప్రదించి పోడు భూముల సమస్యలను పరిష్కరిస్తానని, అంతర్గత గ్రావెల్ రోడ్లను సిసి రోడ్లుగా మలుస్తానని, గ్రామానికి పల్లె దవాఖాన ను నిర్మాణం చేయిస్తానని, యువతకు ఇండోర్ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తానని, లైబ్రరీలను నిర్మిస్తానని, ప్రభుత్వ అధికారులను ప్రజాప్రతినిధులను సంప్రదించి యువతకు జాబ్ మేళా క్యాంపులను నిర్వహిస్తానని, పంచాయతీకి మంచినీటి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని ఇంకెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని వాగ్దానం చేసారు. మీ అమూల్యమైన ఓటుని కత్తెర గుర్తుపై వేసి నన్ను సర్పంచ్ గా గెలిపించాలని కోరుతున్నాను.

# కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు: సీపీ గౌష్ ఆలం







**చర్చ :- బ్యూరో కరీంనగర్ :**?కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 14, 2025న జరగనున్న రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ (సీపీ) శ్రీ గౌస్ ఆలం తెలిపారు. ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం అనంతరం, ఆయన ఎన్నికల బందోబస్తు ప్రణాళిక వివరాలను వెల్లడించారు.

**ఎన్నికల వివరాలు:**

రెండవ విడత మండలాలు (5): కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చిగురుమామిడి, గన్నేరువరం, తిమ్మాపూర్, మానకొండూరు మరియు శంకరపట్నం మండలాల పరిధి.
గ్రామ పంచాయతీలు: 113
మొత్తం పోలింగ్ కేంద్రాలు: 1046

**ముఖ్య భద్రతాంశాలు:**

సున్నిత/సమస్యాత్మక కేంద్రాలు: గత సంఘటనల ఆధారంగా గుర్తించిన సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించడంతో పాటు, వెబ్ కాస్టింగ్ లేదా మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేస్తున్నారు.

**బలగాల మోహరింపు:** ప్రతి పోలింగ్ స్టేషన్‌లో స్టాటిక్ పోలీసు పార్టీ, మరియు ప్రతి మార్గంలో (రూట్) రూట్ మొబైల్ పార్టీ ఉండేలా ప్రణాళిక రూపొందించారు.

**స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్:** ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, వారి అధీనంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌ను కేటాయించారు. ఈ ఫోర్స్‌లో స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు పూర్తి స్థాయి రైట్ గేర్‌తో సిద్ధంగా ఉంటారు.

**నిషేధాజ్ఞలు:** శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారతీయ నాగరిక్ సురక్ష సంహిత లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

**పోలింగ్ కేంద్రం నిబంధనలు:** పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల వరకు ప్రచారం, పార్టీ చిహ్నాలు, గుంపుల గుమికూడింపులు పూర్తిగా నిషేధం. పోలింగ్ స్టేషన్‌లో మొబైల్ ఫోన్లు మరియు ప్రచార సామగ్రి అనుమతించబడవని పేర్కొన్నారు.

**పోలీస్ సిబ్బంది కేటాయింపు:**
మొదటి విడత ఎన్నికల బందోబస్తు కోసం దాదాపు 852 మంది పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. ఇందులో 06 ఏసీపీలు, 18 ఇన్స్పెక్టర్లు, 36 ఎస్సైలు, 37 ఏఎస్సై/ హెడ్ కానిస్టేబుల్స్, 450 కానిస్టేబుళ్ళు, 40 స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు, 165 హోంగార్డ్స్ తో 100 మంది బెటాలియన్ స్పెషల్ పోలీసులతో పాటుగా అదనంగా ఈ విడతలో ఎన్.సి.సి. సభ్యులను కూడా వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు.

**కమ్యూనికేషన్ నిఘా:**
సమాచారం వేగంగా చేరవేసేందుకు 5 మండలాల్లో అదనంగా రిపీటర్, బేస్ సెట్లను ఏర్పాటు చేసి, వైర్ లెస్ కమ్యూనికేషన్‌ను పూర్తి సంసిద్ధంగా ఉంచారు. పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లను రిసీవింగ్ సెంటర్లకు తరలించే ప్రక్రియ కట్టుదిట్టమైన భద్రతల మధ్య, పోలీసుల నిరంతర నిఘాలో జరుగుతుందని సీపీ వివరించారు.

**విజయోత్సవ ర్యాలీలపై నిషేధం:**
ఎన్నికల అనంతరం అదేరోజు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని సీపీ స్పష్టం చేశారు.
సీపీ గౌస్ ఆలం ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం

- సర్పంచులను గెలిపించే బాధ్యత మీదే
- ఎమ్మెల్యే మట్టా రాగమయి



**చర్చ, సత్తుపల్లి:** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మీ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు.గ్రామ అభివృద్ధే లక్ష్యంగా మండలంలో ఉన్న సర్పంచ్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత ప్రతి కార్యకర్త దేనని పిలుపునిచ్చారు. శనివారం కల్లూరు మండలములో ముచ్చవరం, ఓబుల్ రావు బంజర్, యజ్ఞ నారాయణపురం, లింగాల ఎర్ర బోయినపల్లి గ్రామాలలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డిసెంబర్ 17న జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను వారికి కేటాయించిన గుర్తుపై ఓటు వేసి అఖండ విజయం అందిం చాలని ఆయా గ్రామ ప్రజలను కోరారు.మండల పరిధిలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విస్తృతమైన ప్రచారం నిర్వహించారు. ఈ సందరరేగా లింగాల గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి బీరవల్లి దుద్దేలు నివాసగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ ప్రజలతో మాట్లాడారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బర్త్ డే కేకును ఎమ్మెల్యే రాగమై కట్ చేశారు.లింగాల గ్రామం అభివృద్ధి చెందాలంటే దుద్దేలు ను గెలిపించాలని అన్నారు. సంక్షేమ పథకాలు అందాలంటే, గ్రామం అభివృద్ధి చెందాలంటే మన కోసం పోరాటం చేసే వ్యక్తిని మనం గెలిపించుకోవాలని కోరారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే రాగమయి ని గ్రామ ప్రజలు శాలువతో ఘనంగా సన్మానించినారు. అదే విధంగా ముచ్చవరం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని సర్పంచ్ అభ్యర్థిగా శీలం కోటేశ్వరమ్మ పోటీ చేస్తున్నారని,వారికికేటాయించిన కత్తెర గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ గ్రామంలో 10 వార్డులు ఉండగా,బాలజీ నగర్ వార్డు ఏకగ్రీవం అయిందని 9 వార్డులకు పోటీ జరుగుతుందని వారిని గెలిపించాలని కోరారు. ఓబుల్ రావు బంజర ఎన్నికల ప్రచారంలో పాల్గొని గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మాలోత్ అనురాధ పోటీ చేస్తున్నారని కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ గ్రామంలో కేవలం సర్పంచ్ ఎన్నిక మాత్రమే జరుగుతుందని వార్డు మెంబర్లు ఇనామస్ చేయడం జరిగిందని తెలిపారు. యజ్ఞ నారాయణపురం గ్రామంలో ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్, టిడిపి, సిపిఎం బలపర్చిన అభ్యర్థి నాగబత్తిని సుజాత కత్తెర గుర్తుతో పోటీ చేస్తున్నారని వారితోపాటు 8 మంది వార్డు సభ్యులు పోటీ చేస్తున్నారని అత్యధికమైన మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఎర్రబోయినపల్లి గ్రామంలో భారీ ర్యాలీతో రోడ్ షో నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థి గా పోట్రు అర్జున్ రావు పోటీ చేస్తున్నారని వారితో పాటు వార్డు సభ్యులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, దేవరపల్లి వెంకటేశ్వరరావు, ఏనుగు సత్యబాబు, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, దేవరపల్లి మంగపతి, తాళ్ల వెంకటేశ్వర్లు,యూత్ నాయకులు పోట్రు చక్రి, బత్తుల రాము, పాములపాటి వెంకటేశ్వరరావు, పాములపాటి మురళి, కిలారి శ్రీనివాసరావు, మాలోతు నరసింహ, ఎర్రమల సత్యనారాయణ రెడ్డి, భూక్య కృష?, భూక్య మాన్ సింగ్, వైకుంత శ్రీనివాసరావు, శీలం జమలయ్య, వరదబోయిన పుల్లారావు, పొనుగుమాటి కమలాకర్ రావు, ముదిగొండ రాము,నోటి కృష?రెడ్డి, దామల రాజు, మేకల రవికుమార్, వేము దినాకర్, బైర్ల కాంతారావు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజాస్వామ్యానికి ఓటే పునాది




**చర్చ:- హుస్నాబాద్:**పట్టణంలో సంకల్ప స్వఛరేద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ విలేకరులకు ప్రకటన విడుదల చేసి ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటే పునాదని ఆయన అన్నారు ప్రతి పౌరుడు స్వేఛగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు శత శాతం ఓటింగ్ కోసం అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు ఓటు వజ్రాయుధం లాంటిదని అన్నారు ఇలాంటి ప్రలోభాలకు లోను కావద్దని పౌరులకు పిలుపునిచ్చారు ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆయన కోరారు గతంలో మా సంకల్ప సంస్థ ద్వారా లోకసభ శాసనసభ ఎన్నికల్లో సిద్దిపేట జిల్లాలో యువతకు ప్రజలకు మహిళా సంఘాలకు ఓటర్ చైతన్యంపై సైకిల్ యాత్ర చేపట్టినట్టు ఆయన గుర్తు చేశారు వారి వెంట న్యాయవాది జేరిపోతుల రవీందర్ చొప్పరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముప్వ అభిమాని జన్మదిన వేడుకలు



**చర్చ, సత్తుపల్లి :** సత్తుపల్లి మండలం సిద్ధారం గ్రామానికి చెందిన ముప్వా అభిమాని సిద్ధిబోయిన సత్యనారాయణ జన్మదిన వేడుకలలో టి జి ఐ డి సి చైర్మన్ ముప్వ విజయ్ బాబు పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పొగిలేటి, ముప్వ అభిమానులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురం లో స్థానిక సంస్థలు



**చర్చ :- కరీంనగర్ :**కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురం లో స్థానిక సంస్థలు మున్సిపల్ ఎన్నికల్లో బీజేపి ఆద్వర్యంలో ఎన్డీయే గెలవడం పట్ల బీజేపి నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు హర్షం వ్యక్తం చేశారు. కరీంనగర్ లో శనివారం రోజు పత్రిక ప్రకటన ద్వారా మాట్లాడుతూ... కేరళ లాంటి రాష్ట్రం లో బీజేపి పుంజుకోవడం శుభపరిణామం అన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఎంపిగా గెలిచి కేంద్ర మంత్రి వర్గంలో చోటు దక్కించుకొని... ప్రస్తుత ఎన్నికల్లో రాష్ట్ర రాజధాని తిరువనంతపురం మున్సిపల్ స్థానాన్ని ను ఎన్డీయే కూటమి కైవసం చేసుకోవడం అతిశయోక్తి కాదన్నారు. భారత దేశంలో నలుములల్లో భారతీయ జనతా పార్టీ ని ప్రజలు ఎంత గొప్పగా ఆదరిస్తున్నారో ఇదే నిదర్శనం అన్నారు. తప్పకుండ కూడ రోబోయే రోజుల్లో కేరళ రాష్ట్రంతో పాటు అన్ని రాష్ట్రాల్లో కూడ బీజేపి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. కేరళ తిరువనంతపురం మున్సిపల్ స్థానాన్ని బీజేపి నాయకత్వం కైవసం చేస్కోవడం శుభ సూచకమని తెలిపారు. కేరళ రాష్ట్రం తిరువనంతపురం ఓటర్ మహాశయులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వం పట్ల దేశంలో ప్రతి ప్రాతంలో పూర్తి విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పదంలో నడుస్తోందని... సురక్షితంగా ఉంటుందని ప్రజలు పూర్తి విశ్వాసం చూపిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ఎన్డీయే విజయం సాధిస్తుందని దీనికి నిదర్శనం అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం లో పార్టీ గుర్తులతో జరిగే ఏ ఎన్నికల్లో అయినా బీజేపి కైవసం చేస్కోవడం ఖాయం అన్నారు. కేరళ రాష్ట్రంలో ఎన్డీయే ను ఇంత గొప్పగా ఆదరిస్తున్న ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :**రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కొత్తగూడెం క్లబ్ నందు ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శని వారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందరరేగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.పోలింగ్ సిబ్బందికి అవసరమైన తాగునీటి వసతి, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు తదితర అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అలాగే పీ.ఓలు, ఓ.పీ.ఓలతో కూడిన పోలింగ్ బృందాలన్నీ హాజరయ్యారా లేదా అన్న విషయాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఎటువంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్ట్ ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందిందా లేదా అన్నది ప్రతి అధికారి జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు.పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను కలెక్టర్ పరిశీలించారు. సిబ్బంది సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా సమర్థవంతమైన పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ప్రత్యేకించి పోలింగ్ సామాగ్రి, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సంబంధిత ఆర్.ఓలకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ఎన్నికలను పూర్తి స్థాయిలో సమర్థవంతంగా, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని ఎన్నికల సిబ్బందికి సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న సమస్య తలెత్తినా వెంటనే సంబంధిత పై అధికారులను సంప్రదించి పరిష్కారం పొందాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, శాంతియుతంగా సాగేందుకు ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ తెలిపారు.ఈ పరిశీలనలో సంబంధిత శాఖల అధికారులు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## అసలు జుట్టు ఎందుకు రాలిపోతుంది.. దీని వెనుక ఉండే ప్రధాన కారణాలు ఏమిటి



ప్రస్తుతం చాలా మంది జుట్టు రాలే సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. చిన్నా పెద్ద, ఆడ మగ అని తేడా లేకుండా ప్రతి ఒక్కరికి జుట్టు రాలే సమస్య వస్తోంది. పురుషుల్లో అయితే జుట్టు రాలడం మరీ తీవ్రతరం అయి బట్టతల కూడా వస్తోంది. అయితే జుట్టు రాలేందుకు అనేక కారాణాలు ఉంటాయి. సరైన కారణాన్ని గుర్తించి అందుకు అనుగుణంగా వ్యవహరిస్తే ఈ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. జుట్టు రాలేందుకు అసలు కారణం ఏమిటో ముందుగా గుర్తిస్తే ఆ సమస్య తగ్గేందుకు అంత ఎక్కువగా అవకాశాలు ఉంటాయని అంటున్నారు. ఇలా కారణాన్ని వెతికి పలు చిట్కాలను పాటిస్తే అన్ని రకాల జుట్టు సమస్యలను తగ్గించుకునే అవకాశాలు ఉంటాయి. జుట్టు రాలేందుకు ప్రధాన కారణాల్లో ఒకటి మరీ చల్లని లేదా మరీ వేడిగా ఉంటే నీటిని వాడడం. దీని వల్ల జుట్టుపై తీవ్ర ప్రభావం పడుతుంది. జుట్టు బలహీనంగా మారి త్వరగా రాలిపోతుంది. కనుక స్నానం చేసేందుకు ఎల్లప్పుడూ గోరు వెచ్చని నీటిని వాడడం మంచిది. అలాగే హెల్మెట్స్ ను ఎక్కువ సేపు పెట్టుకొని ప్రయాణం చేయడం వల్ల తలలో చెమట ఎక్కువగా పట్టి కురుల మూలాలు బలహీన పడేలా చేస్తుంది. అందు వల్లనే అతి చిన్న వయస్సులో ఉన్నవారిలో కూడా జుట్టు రాలడం కనిపిస్తుంటుంది. ఇక తల దువ్వేటప్పుడు ముందుగా పెద్ద పళ్లు ఉన్న దువ్వెనలతో చిక్కుముడులు వదిలించి, ఆ తర్వాతే వేరే దువ్వెనతో మ ృదువుగా దువ్వుకోవాలి. లేదంటే చిక్కుముడులతో లాగడం వల్ల వెంట్రుకలు తెగిపోయే ప్రమాదం ఉంటు ంది. అలాగే తలస్నానం చేసినప్పుడు కురులను బాగా తడి ఆరనిచ్చి తలదువ్వాలి. చాలామంది తల తడిగా ఉన్నప్పుడే తలదువ్వుతుంటారు. . అయితే అలా చేయడం మంచి పద్ధతి కాదు. దాని వల్ల ఎక్కువగా జుట్టు రాలే సమస్య ఏర్పడుతుంది.

వీటి వల్ల కూడా సమస్యే..జుట్టు చెదిరిపోకుండా హెయిర్ బ్యాండ్లు రక్షిస్తాయి కానీ కురులను గట్టిగా బ్యాండ్లు, క్లిప్పులతో బంధించడం వల్ల మధ్యలో తెగిపోయే ప్రమాదం ఉంటుంది. జుట్టు మరీ పలుచగా ఉన్నవారిలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంటుంది. కాబట్టి హెయిర్ బ్యాండ్లు, హెయిర్ క్లిప్పులను ఎక్కువ వాడకపోవడమే మంచిది. ఇక నీటి కాఠిన్యత వల్ల కూడా జుట్టు రాలిపోతుంది. కనుక మీరు వాడే నీరు సాఫ్ట్‌గా ఉందో లేదో చెక్ చేయడం మంచిది. అలాగే పౌష్టికాహారం తీసుకోకపోవడం వల్ల కూడా జుట్టు రాలిపోతుంది. కొందరిలో థైరాయిడ్ సమస్య మరీ తీవ్రంగా ఉంటే జుట్టు రాలిపోతుంది. ఇక చాలా మందికి ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉంటాయి. కనుక జుట్టు సులభంగా రాలిపోతుంది. ఇలా జుట్టు రాలిపోయేందుకు పలు కారణాలు ఉంటాయని చెప్పవచ్చు.ఈ చిట్కాలను పాటించండి..అయితే జుట్టు రాలిపోయే సమస్య ఉన్నవారు పలు చిట్కాలను పాటిస్తుంటే ఎంతో మేలు జరుగుతుంది. నారింజ పండ్ల రసం, నీరు, ఒక టేబుల్ స్పూన్ తేనె, కొన్ని చందనపు నూనె చుక్కలను కలిపి మిశ్రమంగా చేసి దీన్ని మీ జుట్టుకు రాయండి. కాసేపు అయ్యాక తలస్నానం చేయండి. దీని వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది. అదే విధంగా కోడిగుడ్డును బాగా బీట్ చేసిన తరువాత టేబుల్‌స్పూన్ పాలతో బాగా కలిపి జుట్టుకు పట్టించండి. తరువాత కాసేపు ఆగి స్నానం చేయండి. జుట్టు రాలడాన్ని తగ్గించేందుకు ఈ చిట్కా కూడా బాగానే పనిచేస్తుంది. అలాగే బాగా మగ్గిన అరటికాయను నలిపి గుజ్జుగా చేసి అందులో కొన్ని చుక్కల ఆల్మండ్ నూనె కలపండి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టిస్తూ మసాజ్ చేసుకోండి. ఇలా చేస్తున్నా కూడా ఉపయోగం ఉంటుంది. అలాగే నిమ్మకాయ గింజలను నల్లటి మిరియాలను తీసుకుని తగినంత నీరు కలిపి బాగా మెత్తగా దంచాలి. ఈ మిశ్రమాన్ని తలకు పట్టించి కాసేపు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా కనీసం వారం పాటు రెగ్యులర్‌గా తలకి పట్టిస్తే జుట్టు రాలడం తగ్గుతుంది. ఇలా ఆయా చిట్కాలను పాటిస్తుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

## తేనె, నువ్వులను కలిపి ఉదయాన్నే పరగడుపునే తింటే కలిగే అదుతేమైన లాభాలు ఇవే



తేనెతో మనకు ఎన్ని లాభాలు కలుగుతాయో తెలిసిందే. దీంతో అనేక రకాల అనారోగ్యాలను నయం చేసుకోవచ్చు. శరీరానికి శక్తి అందు తుంది. అలాగే నువ్వులు. వీటి నుంచి తీసిన నూనెను చాలా మంది వంటల్లో వాడు తారు. నువ్వులను డైరెక్ట్‌గా కొన్ని పిండి వంటల్లోనూ వేస్తారు. అయితే తేనె, నువ్వులను కలిపి తీసుకు ంటే ఎన్నో లాభాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. తేనె, నువ్వుల మిశ్రమం అనేక పోషకాలను కలిగి ఉంటుంది. దీన్ని ఉదయం పరగడుపునే తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. నిత్యం ఉదయాన్నే పరగడుపున ఒక టేబుల్ స్పూన్ తేనెలో ఒక టేబుల్ స్పూన్ నువ్వులు కలిపి తింటే దాంతో పలు అనారోగ్యాలను నయం చేసుకోవచ్చు. ఈ మిశ్రమం శక్తివంతమైన ఔషధంగా పనిచేస్తుంది. ఇది శక్తిని, పోషకాలను రెండింటినీ అందిస్తుంది. దీంతో అనేక వ్యాధులు సైతం నయమవుతాయి.

తేనె, నువ్వులు రెండింటిలోనూ ప్రోటీన్లు, కాల్షియం సమ ృద్ధిగా ఉంటాయి. దీంతో ఇవి శరీర నిర్మాణానికి ఉపయోగపడతాయి. ప్రోటీన్ల వల్ల కణజాలం వ ృద్ధి చెందుతుంది. కండరాలు ద ృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. శరీరానికి కావల్సిన శక్తి లభిస్తుంది. ఉదయాన్నే ఈ మిశ్రమాన్ని తినడం వల్ల రోజంతా శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. దీంతో ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. నీరసం, అలసట తగ్గుతాయి. బద్దకం పోతుంది. అలాగే ఈ మిశ్రమంలో ఉండే క్యాల్షియం వల్ల ఎముకలు ద ృఢంగా మారుతాయి. పిల్లలకు తేనె, నువ్వులను రోజూ పెడితే చాలా మంచిది. పోషణ సరిగ్గా అందుతుంది. వారికి శక్తి లభించడమే కాకుండా ఆరోగ్యంగా ఉంటారు. మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. చదువుల్లో రాణిస్తారు. రోగ నిరోధక శక్తికి..తేనె, నువ్వులు రెండిం టిలోనూ యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. దీంతో ఇవి శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షిస్తా యి. వ్యాధులు రాకుండా చూస్తాయి. ముఖ్య ంగా ఈ కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు రావు. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం పొందవచ్చు. ఈ మిశ్రమాన్ని తినడం వల్ల ఇన్‌స్టంట్ ఎనర్జీ అందుతుంది. ఉదయాన్నే శక్తి అందడం వల్ల బాడీ యాక్టివ్‌గా ఉంటుంది. రోజంతా ఉల్లాసంగా ఉంటారు. ఎంత పనిచేసినా అంత త్వరగా అలసిపోరు. ఎనర్జీ స్థాయిలు పెరుగుతాయి. వ్యాయామం చేసే వారికి శక్తి లభిస్తుంది. దీంతో త్వరగా అలసట రాదు. అలాగే ఈ మిశ్రమాన్ని తినడం వల్ల మహిళలకు సైతం ఎంతో మేలు జరుగుతుంది. మహిళలకు రుతు సమయంలో వచ్చే నొప్పులు, తిమ్మిర్లు తగ్గుతాయి. వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

## మీరు ఏ భంగిమలో నిద్రిస్తున్నారు దాంతో ఎలాంటి లాభాలు, నష్టాలు ఉంటాయంటే



నిద్ర అనేది మనకు ఎంత అవసరమో అందరికీ తెలిసిందే. ఎవరైనా రోజూ తగినంత సమయం పాటు కచ్చితంగా నిద్ర పోవాల్సిందే. దీంతో శరీరం మరమ్మత్తులు చేసుకుంటుంది. అనారోగ్య సమస్యలు తొలగిపోతాయి. మరుసటి రోజు పనిచేసేందుకు కావల్సిన శక్తి మనకు వస్తుంది. దీంతో రోజంతా యాక్టివ్‌గా ఉంటాం. అయితే నిద్ర విషయానికి వస్తే పడుకున్నాక ఎవరైనా తమకు సౌకర్యవంతంగా ఉన్న భంగిమలో శరీరాన్ని ఉంచి నిద్రపోతారు. కానీ ఒక్కో భంగిమలో నిద్ర పోవడం వల్ల కొన్ని లాభాలు ఉంటాయి. అలాగే కొన్ని నష్టాలు కూడా ఉంటాయి. ఈ క్రమంలో ఎలాంటి భంగిమలో నిద్రిస్తే ఎలాంటి లాభాలు ఉంటాయి, ఎలాంటి నష్టాలు ఉంటాయి.. అన్న వివరాలను వైద్యులు తెలియజేస్తున్నారు. వాటిని తెలుసుకుంటే నిద్రించేటప్పుడు ఏ భంగిమను ఉపయోగించాలి అన్న విషయంపై స్పష్టత వస్తుంది. దీంతో శరీరంపై ఒత్తిడి పడకుండా నిద్రించవచ్చు.సోల్జర్ పొజిషన్.. ఎవరికైనా నిద్రించడానికి ఇదే కరెక్ట్ భంగిమ అని చెబుతారు. దీన్ని యోగాలో శవాసనం అంటారు. దీని వల్ల మన వెన్నెముకకు విశ్రాంతి లభిస్తుంది. మెడ, చేతులకు బలం కలుగుతుంది. శరీర భంగిమను మెరుగు పరుస్తుంది. అసిడిటీ తగ్గుతుంది. ఛాతి కరెక్ట్ సైజ్‌లో ఉంటుంది. నిద్రలేమి సమస్య దూరమవుతుంది. తలనొప్పి ఉండదు. ముఖంపై ముడతలు రావు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ సర్పంచులు “నామోషీ” అయ్యేలా

- బీజేపీ సర్పంచులు గెలిచిన గ్రామాలను అభివృద్ధి చేస్తా
- ఇతర పార్టీల నుండి గెలిపించన సర్పంచ్ లు 18లోపు వస్తే బీజేపీలో చేర్చుకుంటాం
- ఆ తరువాత వారిని పట్టించుకునే ప్రసక్తే లేదు
- త్వరలోనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలొచ్చే అవకాశముంది
- లేటైతే ప్రజలు తిరగబడతారని కాంగ్రెస్ భావిస్తోంది
- బీజేపీ నుండి ఎన్నికైన తొలిదశ సర్పంచుల, ఉప సర్పంచుల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు
- గెలిచిన ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానించిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుండి గెలిచిన సర్పంచ్ లు అసూయ పడేలా బీజేపీ సర్పంచులున్న గ్రామాలను అభివృద్ధి చేస్తానని







**చర్చ :-బ్యూరో కరీంనగర్ :** కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఆయా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిని, ఖర్చు చేస్తున్న నిధులను చూసి కాంగ్రెస్, బీఆర్ఎస్ లో ఎందుకు ఉన్నామా? అని ఆయా పార్టీల సర్పంచులు నామోషి అయ్యేలా చేస్తానని చెప్పారు.గ్రామ పంచా యతీ తొలి దశ ఎన్నికల్లో గెలిచిన బీజేపీ బలపర్చిన సర్పంచ్, ఉప సర్పంచ్ లతో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈరోజు కరీంనగర్ కరీంనగర్ లోని రాజశ్రీ గార్డెన్ లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులను బండి సంజయ్ ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి లేనప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు గట్టి పోటీనిచ్చి గెలిచిన బీజేపీ సర్పంచులను ఈ సందర్భంగా బండి సంజయ్ “హీరో”లుగా అభివర్ణించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ “రాబోయే రోజుల్లో సర్పంచులపై తీవ్ర మైన ఒత్తిళ్లు వచ్చే అవకాశముంది. ఎందుకంటే గ్రామాల్లో అభివృద్ధి పనులన్నీ కుంటుపడ్డాయి. తట్టెడు మట్టి ఎత్తి పోయడానికి కూడా పైసల్లేవు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నయాపైసా ఇచ్చే పరిస్థితి లేదు.” అని చెప్పారు. అయినా బీజేపీ నుండి గెలిచిన సర్పంచ్ లు ఎవరూ బాధపడొద్దని, వారికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఎంపీ లాడ్స్, సీఎస్సార్ ఫండ్స్ తోపాటు కేంద్రం నుండి వచ్చే నిధులను ఆయా గ్రామాల అభివృద్ధికి వెచ్చిస్తానని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ నుండి గెలిచిన సర్పంచ్ లు, ఉప సర్పంచులకు బీజేపీలోకి వస్తే ఆయా గ్రామాలను కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు సహకరిస్తానని చెప్పారు. అయితే ఈనెటల 18లోపు మాత్రమే ఆయా పార్టీల సర్పంచులు బీజేపీలో చేరడానికి డెడ్ లైన్ విధిస్తున్నట్లు చెప్పారు. ఆ తరువాత వస్తానని చెప్పినా ఎవరినీ బీజ్జేపీలో చేర్చుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, అది తీవ్రస్థాయికి చేరకముందే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోందన్నారు. అతి త్వరలోనే ఆయా ఎన్నికలు కూడా జరిగే అవకాశముందన్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ కార్యకర్తలతోపాటు కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులంతా ఆయా గ్రామాల్లో బీజేపీ గెలుపు కోసం ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. దీంతోపాటు రెండో, మూడో దశ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక సర్పంచ్ స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల బీజేపీ అధ్యక్షులు గంగాడి క్రిషా?రెడ్డి, రెడ్డబోయిని గోపి, బీజేపీ నాయకులు చెన్నమనేని వికాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అండగా ఉండేది కమ్యూనిస్టు ప్రజా ప్రతినిధులే

- సమస్యల పరిష్కారానికి పెద్దపేట
- మౌళిక వసతుల కల్పనే ధ్యేయం
- సుజాతనగర్ మండలంలో కూనంనేని విస్తృత పర్యటన







**చర్చ, సుజాతనగర్ :**సుజాత నగర్ ప్రజలకు అండగా ఉండేది కమ్యూనిస్టులే అని, గ్రామపంచాయితీ ఎన్నికల్లో భాగంగా మండలంలో సిపిఐ బలపరిచిన అభ్యర్థులను అత్యధిగ మెజార్టీతో గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ కూనంనేని సాంబశివరావు తెలిపారు. స్థానిక సంస్థల మూడో విడత ఎన్నికలను పురస్కరించుకుని శనివారం సుజాతనగర్ మండలంలోని జామ్లా తండా, బేతంపూడి తండా, కోయగూడెం, కొత్త అంజనాపురం, పాత అంజనాపురం, సింగభూపాలెం, రాఘవాపురం, మాలబంజర, సేతంపేట బంజర, సీతంపేట, గరిబపేట గ్రామ పంచాయితీల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పేదలు, రైతులు, రైతు కూలీలతో పాటు అన్ని వర్గాలకు చెందిన ప్రజలకు కమ్యూనిస్టు పార్టీయే అండని చెప్పారు. ఆపద, దౌర్జన్యం, దోపిడీ, పెత్తందారీ విధానం ఉన్న చోట కమ్యూనిస్టులు వాటిపై పోరాటాలు సాగిస్తూ ప్రజలకు మేలు చేస్తారని చెప్పారు. అలాంటి కమ్యూనిస్టులను గెలిపించుకోవడం ద్వారా గ్రామాల్లోని సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని తెలిపారు. ఈ దిశగా అన్ని రంగాల్లో అభివ ృద్ధి పథంలో తీసుకుపోయిందేకు ముందునుండీ పాటు పడుతూ సమస్యల పరిష్కరమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, ప్రతీ కాలనీలో మౌళిక సదుపాయాల కల్పనకు పాటుపడుతున్నామని చెప్పారు. అనునిత్యం ప్రజలను వెన్నంటి ఉండి వారి కష్టాలు, సమస్యలపై స్పందించేది కమ్యూనిస్టు పార్టీ ప్రజాప్రతినిధులే అని ఈనెల 17న జరగనున్న గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సిపిఐ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఓట్ల కోసం అనేక రకాల ప్రలోభాలకు గురిచేసే వారు డబ్బు మూటలతో వస్తుంటారని, అలాంటి గుంటనక్కల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వారి ఆగడాలను అడ్డుకునేందుకు అంతా ఒక కంట కనిపెట్టాలని సూచించారు. అనంతరం నాయకులు గూడెం వద్ద సిపిఐ సీనియర్ నాయకులు తెలంగాణ సాయిధ పోరాట సమరయోధుడు కొమారి రామయ్య ఐదో వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి అరుణ పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా దస్రు, మండల కార్యదర్శి కొమారి హన్మంతరావు, జిల్లా కార్యవర్గసభ్యులు జక్కుల రాములు, తాళ్ల వెంకటేశ్వర్లు, తాళ్లూరి పాపారావు, తాళ్లూరి ధర్మారావు, మండల నాయకులు మూడు గణేష్, వీర్ల మల్లేష్, దుర్గా ప్రసాద్, బొడ్డు శేశవరావు, గడ్డం రాజేందర్, బానోతు అనీల్, భాగం క ృషా?, లావుడియా గోపి, భూక్యా శ్రీను, బండి రమేష్, దొడ్డ వెంకన్న, మిత్రపక్షాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చలిలో ప్రయాణికులను ఆదుకుని మానవత్వం చాటుకున్న 108 సిబ్బంది

- ప్రమాదమరియుఆత్మహత్యాయత్నానికి గురైన బాధితులకు సేవలుు



**చర్చ, సత్తుపల్లి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నుంచి బయలుదేరిన యల్ఎమ్ఎల్ టూర్స్ అండ్ ట్రావెల్స్ బస్సు తెలంగాణ ఖమ్మం జిల్లా తల్లాడ 108 ఆఫీస్ ఎదురుగా రిపేర్ వచ్చి ఆగిపోయింది ( మరమ్మతులకు గురైంది ). బస్సు భద్రాచలం వైపు వెళ్లడానికి వెళ్తున్నారు. అప్పటికే మధ్య రాత్రి12(00:30).గంటలుదాటింది.చలిలోబిక్కుబిక్కుమంటున్న ప్రయాణికుల పరిస్థితిని గమనించిన తల్లాడ 108 సిబ్బంది ప్రజల సంక్షేమం కోసం 24 గంటలు అహర్నిశలు కష్టపడుతున్న 108 సిబ్బంది ఆ ప్రయాణికులకు 108 లొకేషన్ లో ఆశ్రయం కల్పించారు. సుమారు 40 మంది అందులో వ ృద్ధులు, చిన్న పిల్లలు మహిళలు ఉన్నారు. 108 సిబ్బంది సీనియర్ ఉద్యోగి పైలట్ ముళ్ళపాటి నరసింహారావు,ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషి యన్ నల్లగట్ల రామారావు, ఆదూరి రాజేష్, మరొక సీని యర్108 ఉద్యోగి పైలట్ తాళ్లూరి క ృష?,వారికి ఏర్పాట్లు చేశా రు. ఉదయం వారికి మరల కొత్త బస్సు వచ్చే వరకు వారికి అన్ని



రకాల వసతులు కల్పించారు. గమనించిన ఖమ్మం జిల్లా 108 సర్వీస్ మేనేజర్ ఆవులూరి దుర్గాప్రసాద్ మూడు జిల్లాలను నిరం తరం పర్యవేక్షిస్తున్న108 ప్రోగ్రాం మేనేజర్ పాటి. శివకుమార్, ప్రయాణికులు తల్లాడ 108సిబ్బందిని అభినందించారు.

**బైక్ చైన్ తెగి పడిపోయిన యువకుడిని కాపాడిన 108 సిబ్బంది**

అతివేగంగా వస్తున్న బైకు ( ద్విచక్ర వాహనం). అకస్మాత్తుగా చైన్ తెగిపోవడంతో యాక్సిడెంట్ అయింది. రోడ్డు మధ్యలో పడిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సత్తుపల్లి మండలం బుగ్గ పాడు గాంధీనగర్ కు చెందిన తాటి వెంకటేష్ 36 సంవత్సరాలు తండ్రి పేరు సత్యం. బ్యాంకు పని నిమిత్తం సత్తుపల్లి వచ్చి తిరుగు ప్రయాణంలో కాకర్లపల్లి సమీపంలో చైన్ తెగిపోయి రోడ్డు మీద పడిపోయాడు. సమాచారం అందుకున్న సత్తుపల్లి 108 సిబ్బంది ఇఎంటి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల క ృష ,పైలెట్ రాధాకృష హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయాల పాలైన వ్యక్తికి ప్రథమ చికిత్స చేసి అంబులెన్స్ లో మెరుగైన వైద్యం అందిస్తూ సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. ఆసుపత్రికి వచ్చిన తరువాత క్షతగాత్రుడికి అతని మొబైల్ ఫోన్ అందజేసి నిజాయితీ చాటుకున్నారు సత్తుపల్లి 108 సిబ్బంది. సకాలంలో స్పందించిన సత్తుపల్లి 108 సిబ్బందిని. వాహనదారులు108 సర్వీస్ జిల్లామేనేజర్అవులూరి.దుర్గాప్రసాద్ ,ప్రోగ్రాం మేనేజర్ పాటి. శివ కుమార్ అభినందించారు.అలాగే సత్తుపల్లి మండ లం కొమ్ముగూడెం లో పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నం సమాచారం అందుకున్న సత్తుపల్లి 108 సిబ్బంది( ఇఎంటి) ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల క ృష పైలెట్ రాధాకృష హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. సోయం అజయ్. 20 సంవత్సరములు తండ్రి పేరు సత్యం.వ్యక్తిగత కారణాలవల్ల కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. అంబులెన్స్ లోనే మెరుగైన వైద్యం అందిస్తూ సత్తుపల్లి ఆసుపత్రికి చేర్పించారు.

# రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలో ఆదివారం నిర్వహించనున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రక్రియను శాంతియుతంగా, పారదర్శకంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.జిల్లాలోని ఏడు మండలాల్లో 156 గ్రామపంచాయతీలకు సర్పంచ్ పదవులు, 1,392 వార్డులకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా, ఎన్నికల ప్రక్రియలో భాగంగా 16 గ్రామపంచాయతీల్లో సర్పంచ్ పదవులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయని తెలిపారు. పాండురంగాపురం గ్రామపంచాయతీ పరిధిలో నామినేషన్లు దాఖలు కాకపోవడంతో పాటు, చాప్రాలపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించి కోర్టు కేసు పెండింగ్‌లో ఉండటంతో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడలేదని కలెక్టర్ వివరించారు.
దీంతో మిగిలిన 138 గ్రామపంచాయతీల్లో సర్పంచ్ పదవులకు ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. అలాగే మొత్తం వార్డుల్లో 248 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయని పేర్కొన్నారు. పాండురంగపురం గ్రామపంచాయతీ పరిధిలో 8 వార్డులు, చాప్రాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో 8 వార్డులు, పాల్వంచ మండలం సంఘం గ్రామపంచాయతీ పరిధిలో 4వ, 8వ వార్డులు, పాల్వంచ మండలం సోములగూడెం గ్రామపంచాయతీ పరిధిలో 1వ, 3వ వార్డులు, అశ్వరావుపేట మండలం కేసప్పగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని 2వ వార్డుకు నామినేషన్లు దాఖలు కాకపోవడంతో, మిగిలిన 1,123 వార్డులకు రేపు ఆదివారం ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00




గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.పోలింగ్ ముగిసిన అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టి అదే రోజున ఫలితాలు ప్రకటించేలా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ఇందుకోసం లెక్కింపు కేంద్రాల్లో అవసరమైన సిబ్బంది, భద్రతా ఏర్పాట్లు, మౌలిక వసతులు సిద్ధం చేసినట్లు వెల్లడించారు.రెండవ విడత ఎన్నికలు అన్నపురెడ్డిపల్లి, అశ్వరావుపేట, చంద్రుగొండ, చుంచుపల్లి, దమ్మపేట, ములకపల్లి, పాల్వంచ మండలాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ విడతలో మొత్తం 1,392 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, 2,11,892 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని కలెక్టర్ వివరించారు.ప్రతి పోలింగ్ కేంద్ర ంలో తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్ తదితర మౌలిక వసతులు అందుబాటులో ఉంచామని తెలిపారు. ఎన్ని కల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, సీల్స్, ఓటర్ల జాబితాలు, ఫారాలు తదితర అన్ని ఎన్నికల సామగ్రిని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా సంబంధిత పోలింగ్ కేంద్రాలకు ఇప్పటికే తరలించడం జరిగిందని పేర్కొన్నారు. పోలింగ్ సిబ్బ ంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు సమయానికి చేరుకుని విధులు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.
పోలింగ్ సిబ్బంది, సెక్టార్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, రిటర్నింగ్ అధికారులకు ముందుగానే శిక్షణ అందించామని, ఎన్నికల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.
భద్రతా పరంగా జిల్లా పోలీస్ శాఖతో సమన్వయం చేసి సున్నితమైన, అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనపు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, చెక్‌పోస్టులు, మొబైల్ పెట్రోలింగ్ ద్వారా అక్రమ నగదు, మద్యం రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కీలక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ చేపడుతున్నట్లు తెలిపారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణకు ఐడీఓసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా ఎన్నికల ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే స్పందించేందుకు ప్రత్యేక బ ృందాలు సిద్ధంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్
వి. పాటిల్ విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ఎన్నికల సిబ్బంది అం దరూ ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటిస్తూ సహకరిం చా లని కోరారు. జిల్లాలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్ని క లు శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

# ఇది ఫ్రెండ్లీ మ్యాచ్ కోల్‌కతా లాంటి సంఘటనలకు తావులేదు



**హైదరాబాద్, డిసెంబర్ 13:** స్టార్ ఫుట్‌బాలర్ లియోనెల్ మెస్సీ(శనివారం) సాయంత్రం భాగ్య నగరానికి రానున్న సంగతి తెలిసిందే. ఉప్పల్ స్టేడియంలో మెస్సీ జట్టుతో సీఎం రేవంత్ రెడ్డి టీమ్.. ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడనుంది. అయితే.. ఈ మ్యాచ్ పూర్తిగా స్నేహపూర్వకంగా మాత్రమే జరగనుందని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఛైర్మన్ శివసేనా రెడ్డి తెలిపారు.'నేడు జరగబోయేది పూర్తిగా ఫ్రెండ్లీ మ్యాచ్.. పూర్తి స్థాయి మ్యాచ్ కాదు. కేవలం క్రీడలను ప్రోత్సహించడానికి మాత్రమే దీన్ని నిర్వహిస్తున్నాం. కోల్‌కతా లాంటి సంఘటనలు హైదరాబాద్‌లో జరగవు' అని శివసేనా రెడ్డి చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయంతో విద్యార్థులు క్రీడలవైపు ఆలోచిస్తారని ఆయన అన్నారు. రాజకీయాల్లో అయినా, క్రీడల్లో అయినా.. రేవంత్‌దే పైచేయి అని కొనియాడారు.అంతకముందు.. కోల్‌కతాలో గందరగోళ పరిస్థితులు నెలకొనడంతో మెస్సీ ఎక్కువ సేపు స్టేడియంలో సమయం కేటాయించలేకపోయాడు. మెస్సీని చూసేందుకు జనం భారీఎత్తున తరలిరావడంతో.. భద్రతా కారణాల దృష్ట్యా కేవలం 10 నిమిషాల్లోనే అతణ్ని స్టేడియం నుంచి తీసుకెళ్లిపోయారు నిర్వాహకులు. దీంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. కొందరు ఆగ్రహానికి లోనై స్టేడియంలోని కుర్చీలు విరగ్గొట్టినట్టు సమాచారం.

# కాంగ్రెస్ ప్రజల నమ్మకాన్ని కోల్పోయింది




**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రెండేళ్ల సమయం పట్టిందని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి ఉంటే ఎప్పుడో ఈ ఎన్నికలను పెట్టేవారని తెలిపారు. హామీలు అమలు చేసి ఉంటే కాంగ్రెస్ పార్టీ ఎప్పుడో ఎన్నికలు పెట్టేదని పేర్కొన్నారు. హామీలు అమలు సాధ్యం కాదన్న విషయం సీఎం రేవంత్ రెడ్డికి కూడా తెలుసని వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో 700 మంది రైతులు, చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. గురుకులాల్లో చదివే 60 మంది విద్యార్థులు మ ృతిచెందారని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో కేంద్ర ఉద్యోగుల కంటే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎక్కువ జీతం ఇచ్చారని గుర్తుచేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లుగా రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కూడా అందించడం లేదని విమర్శించారు. యాసంగి మొదలైందని.. ఈసారి రైతుబంధు ఇస్తారో ఇవ్వరో కూడా చెప్పడం లేదని అని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒకటే సీజన్‌లో రైతుబంధు వేసిందని అన్నారు.ఎన్నికల విధుల్లో సిబ్బంది నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచించారు. బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు చాలాచోట్ల ఏకగ్రీవమయ్యారని తెలిపారు. కాంగ్రెస్ ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందని తొలి విడత ఫలితాలు చాటిచెప్పాయని అన్నారు. రెండు, మూడో విడతల్లోనూ ఇలాంటి ఫలితాలే వస్తాయని ఆశిస్తున్నామని అన్నారు.

# మా డబ్బులు ఇచ్చేయండి ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి కన్నీరు

**నల్లగొండ, డిసెంబర్ 13:** తెలంగాణలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల కోసం బరిలోకి దిగిన అభ్యర్థులు ఎంతో ఖర్చు పెట్టారు. తమను గెలిపించాలని ఇంటింటికీ తిరిగి ఓటర్లను కోరారు. అంతేకాకుండా ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు భారీగా డబ్బులు ఖర్చుపెట్టారు. అయితే ఈనెల 11న మొదటి విడత ఎన్నికలు జరుగగా.. అదే రోజు ఫలితాలు వచ్చేశాయి. ఎన్నికల్లో గెలుస్తామనే ఆశతో.. పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు పెట్టినప్పటికీ కొందరు అభ్యర్థులు మాత్రం ఎన్నికల్లో ఓటమిని చవిచూశారు.దీంతో ఓటమిపాలైన అభ్యర్థులు కన్నీరు పెట్టుకుంటున్న పరిస్థితి. చివరకు ఎన్నికల్లో ఖర్చు పెట్టిన డబ్బులను తమకు తిరిగి ఇచ్చేయాలంటూ ప్రాధేయపడుతున్నారు. నల్లగొండ జిల్లాలో ఓ సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల్లో ఓడిపోయాడు. దేవుడి ఫోటోతో ఇంటింటికీ తిరుగుతూ తన డబ్బులు ఇవ్వాలని కోరుతున్నాడు.జిల్లాలోని నార్కట్ పల్లి మండలం ఔరవాణి గ్రామంలో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి ఇంటింటికీ తిరుగుతూ.. ఎన్నికల్లో ఓడిపోయానని ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని గ్రామస్తులను కోరుతున్నాడు. అయితే ప్రజలు మాత్రం అతడికే ఓటు వేసినట్లు చెబుతున్నారు.

# ప్రియదర్శిని విద్యా సంస్థలకు హైయర్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు



**ఖమ్మం రూరల్, డిసెంబర్ 13 :** దేశంలోని విద్యా సంస్థల్లో అత్యున్నత స్థాయికి చేరుకుని సమాజాన్ని ప్రభావితం చేస్తున్న సంస్థలను గుర్తించి వాటికి అరుదైన గౌరవం ఇస్తున్న విద్యా శిక్షణా రంగ సంస్థ ఎట్ టెక్, తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో 2024-2025 సంవత్సరానికి గాను హైయర్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు ప్రియదర్శిని విద్యా సంస్థలు దక్కించుకున్నాయి. శనివారం హైదరాబాద్ హైటెక్స్ లో జరిగిన కార్యక్రమంలో అవార్డును ప్రియదర్శిని విద్యా సంస్థల అధినేత డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు అందుకున్నారు. తమ 25 సంవత్సరాల నిరంతర క ృషికి, విద్యార్థిని విద్యార్థులను ఉన్నత విలువలతో తీర్చిదిద్దిన విధానాలకు దక్కిన గుర్తింపుగా తాము ఈ అవార్డును స్వీకరిస్తున్నామని తెలుపుతూ నవీన్ బాబు హర్షం వ్యక్తం చేశారు.తమను నమ్మి వచ్చిన ప్రతి విద్యార్థులు అత్యున్నత స్థాయిలో స్థిరపడటానికి కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించడం వల్లే ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా విద్యార్థులు అత్యున్నత స్థితిలో ఉన్నారని, అలాంటి తమ క ృషికి పురస్కారం లభించడంపై విద్యా సంస్థల డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ పురస్కారం మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్ అన్నారు. అవార్డు స్వీకారంపై డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్స్ వి.రామారావు, నయీం పాషా, డైరక్టర్ శ్రీ రామినేని, చలపతిరావు, అకడమిక్ డైరెక్టర్ ఎం.శివకుమార్, వివిధ విభాగాల హెచ్.ఓ.డిలు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తమ సంస్థ సాధించిన మైలురాయికి ఆనందం వ్యక్తం చేశారు.

# ఆ ఉద్యోగులకు బిగ్‌షాక్ ఇచ్చిన కలెక్టర్ 182 మంది సస్పెండ్


**సిద్ధిపేట జిల్లా :** సిద్ధిపేట జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె. హైమావతి గ్రామ పంచాయతీ ఎన్నికల విధులకు హాజరు కాని ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకున్నారు. మొదటి విడత ఎన్నికల విధులకు హాజరుకాని ఏకంగా 182 మంది ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జిల్లాలో సంచలనంగా మారింది. ఎన్నికల విధులకు సంబంధించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ.. ఇంత పెద్ద సంఖ్యలో ఉద్యోగులు విధులకు గైర్హాజరు కావడంపై కలెక్టర్ ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు.తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు సిద్ధిపేట జిల్లా పరిధిలోని రెండు డివిజన్లలో జరిగాయి. సిద్ధిపేట, గజ్వేల్ డివిజన్ల పరిధిలో ఎన్నికలు జరిగాయి. మొత్తం ఏడు మండలాల్లో.. దౌల్తాబాద్, రాయపోల్ (సిద్దిపేట డివిజన్), గజ్వేల్, జగదేవ్‌పూర్, మర్కుక్, ములుగు, వర్గల్ (గజ్వేల్ డివిజన్) పోలింగ్ జరిగింది. జిల్లాలోని ఈ ఏడు మండలాల్లో మొత్తం 88.05 శాతం పోలింగ్ నమోదైంది. జిల్లాలోని మొత్తం 163 గ్రామ పంచాయతీలకు గాను.. 16 పంచాయతీలు ఏకగ్రీవం కావడంతో, మిగిలిన 147 గ్రామాలకు పోలింగ్ నిర్వహించారు. ఇందులో 149 సర్పంచ్, 1208 వార్డు మెంబర్



స్థానాలకు ఎన్నికలు జరిగాయిసాధారణంగా ఎన్నికల విధులు అనేది అత్యంత ముఖ్యమైన విధి. ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగడానికి ఎన్నికల సిబ్బంది సమయానికి విధులకు హాజరు కావాలి. ఎన్నికల విధులకు స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, 182 మంది ఉద్యోగులు విధులకు హాజరు కాకపోవడం అనేది విధి నిర్వహణలో నిర్లక్ష్యం కిందకు వస్తుంది. కలెక్టర్ తీసుకున్న ఈ సస్పెన్షన్ నిర్ణయం.. మిగిలిన ఉద్యోగులకు ఒక ముఖ్యమైన సందేశాన్ని పంపుతుంది. భవిష్యత్తులో ఎన్నికల విధులు లేదా ఇతర ముఖ్యమైన ప్రభుత్వ కార్యక్రమాలకు నిర్లక్ష్యం వహిస్తే, కఠిన చర్యలు ఉంటాయని ఈ నిర్ణయం స్పష్టం చేసింది.సిద్ధిపేట జిల్లాతో సహా రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో మొత్తం 3,834 గ్రామాల్లో పోలింగ్ జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 53.57 లక్షల ఓటర్లకు గాను. 45.15 లక్షల మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 84.28 శాతం పోలింగ్ నమోదైంది. అత్యధిక పోలింగ్ శాతం యాదాద్రి భువనగిరి జిల్లాలో (92.88%) నమోదు కాగా.. అత్యల్ప ంగా భద్రాద్రి జిల్లాలో (71.79%) నమోదైంది. ఇటీవల జిల్లాలో ఓ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ మెడికల్ ఆఫీసర్‌తో సహా పలువురు సిబ్బంది గైర్హాజరు కావడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. వారి నెల శాలరీలో ఒక రోజు జీతం కట్ చేసిన విషయం తెలిసిందే.

# తీన్మార్ మల్లన్నపై హెచ్‌ఆర్సీకి ఫిర్యాదు

**హైదరాబాద్ :** తెలంగాణ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ కార్యాలయం ఎదుట ఇటీవల జరిగిన సాయి ఈశ్వరాచారి ఆత్మహత్య ఘటనపై నెలకొన్న అనుమానాలను నివ ృత్తి చేయాలని డిమాండ్ చేస్తూ పలువురు యూట్యూబ్ ఛానళ్ల ప్రతినిధులు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్) కు ఫిర్యాదు చేశారు. ఈశ్వరాచారి మరణం వెనుక ఉన్న నిజానిజాలు బయటపెట్టాలని.. ఈ సంఘటనకు సంబంధించిన సమగ్ర విచా రణ జరపాలని వారు విజ్ఞప్తి చేశారు.యూట్యూబ్ ఛానళ్ల ప్రతినిధులు హెచ్‌ఆర్సీకి సమర్పించిన ఫిర్యాదులో ఈశ్వరాచారి మరణంపై పలు కీలక అంశాలను లేవనెత్తారు. ఈశ్వరాచారి మరణాన్ని కేవలం వ్యక్తిగత అంశంగా కాకుండా.. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని వారు కోరారు.మల్లన్న ఈ విషయాన్ని బీసీ ఉద్యమానికి ముడిపెట్టి చూపుతున్న తీరును కూడా విచారణ చేయాలని యూట్యూబర్‌లు డిమాండ్ చేశారు. బీసీలకు 42




శాతం రిజర్వేషన్లు అమలులో అన్యాయం జరిగిందని ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రచారం జరుగుతున్నప్పటికీ.. అసలు కారణాలపై నిజానిజాలు తెలుసుకోవాలని కోరారు. ఈశ్వరాచారి మ ృతికి గల కారణాలపై స్పష్టత రావాలంటే.. తీన్మార్ మల్లన్న కార్యాలయం లోపలికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌ను తక్షణమే బయటపెట్టాలని వారు డిమాండ్ చేశారు.ఈ ఘటనపై వార్తలు ప్రసారం చేసిన యూట్యూబ్ ఛానళ్లపై తీన్మార్ మల్లన్న తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని, తప్పుడు ఆరోపణలు చేస్తూ వేధింపులకు పాల్పడు తున్నారని ఫిర్యాదుదారులు ఆరోపించారు. మల్లన్న చర్యల వల్ల సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానళ్ల ప్రతినిధుల పరువు, వ ృత్తి గౌరవం దెబ్బతింటున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. మల్లన్న తన అధికారాన్ని, మీడియా పలుకుబడిని ఉపయోగించుకుని నిజాలను దాచిపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఫిర్యాదుదారులు వెంటనే హెచ్‌ఆర్సీ జోక్యం చేసుకోవాలని.. ఈ విషయంలో పారదర్శక విచారణ జరిగేలా చూడాలని అభ్యర్థించారు.


# కాసిపేటలో పంచాయతీ ఎన్నికలకు అంతా సిద్ధం



**కాసిపేట :** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలో పంచాయతీ ఎన్నికలకు అధికారులు అంతా సిద్ధం చేశారు. రెండో విడుత ఎన్నికలు ఆదివారం జరుగనుండగా అధికారులు అన్ని ఏర్పాటు చేశారు.కాసిపేట కళాశాలలో ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఎన్నికల అధికారులకు, సిబ్బందికి పంపిణీ చేశారు. దీంతో ఆయా పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల ఉత్తర్వుల కాపీలతో పాటు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, తదితర సామగ్రితో ఎన్నికల సిబ్బంది చేరి ఏర్పాట్లు చేశారు.మండలంలో మొత్తం 22 గ్రామ పంచాయతీలు ఉండగా ధర్మారావుపేట పంచాయతీ ఏకగ్రీవం కాగా మిగతా 21 పంచాయతీల్లో సర్పంచ్ ఎన్నికలు జరగనున్నాయి. 21 పంచాయతీల్లో 64 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉన్నారు. మొత్తం 190 వార్డులు ఉండగా 48 మంది ఏకగ్రీవం కాగా 133 వార్డుల్లో ఎన్నికలు జరగనుండగా 349 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు.ఉదయం 7 గంటల నుంచి మద్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ ఉండగా 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి తర్వాత ఫలితాలు ప్రకటించనున్నారు. ఎటువంటి సంఘటనలు జరగకుండా భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు వాటిపై ఫోకస్

**హైదరాబాద్, డిసెంబరు13 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు దూకుడు పెంచారు. ఈ కేసులో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ) మాజీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్(సీవోవో) ప్రభాకర్‌రావు కీలకంగా ఉన్నారు. ఆయనను విచారిస్తే సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని సిట్ అధికారులు భావిస్తున్నారు. ఇందులో భాగంగానే (శుక్రవారం) మొదటిరోజు రాత్రి వరకు ఆరున్నర గంటల పాటు ప్రభాకర్‌రావుని విచారించారు సిట్ అధికారులు. విచారణ ముగిసిన తర్వాత జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లోనే రాత్రి పడుకున్నారు ప్రభాకర్‌రావు. అయితే, (శనివారం) రెండోరోజు విచారణ ప్రారంభమైంది. ప్రభాకర్‌రావును పలు అంశాలపై విచారణ చేస్తున్నారు సిట్ అధికారులు. విచారణలో ప్రభాకర్‌రావుకు సంబంధించిన ఐదు ఐ క్లౌడ్, ఐదు జీమెయిల్



ఖాతాల్లోని డేటాపై సిట్ అధికారులు ఫోకస్ పెట్టారు. గతంలో నాలుగు జీమెయిల్ ఖాతాలు, ఐక్లౌడ్‌కు సంబంధించిన రెండు ఖాతాల పాస్‌వర్డ్‌లను గుర్తించారు. ఈ ఖాతాల్లో కనిపించని డేటాను ఫోరెన్సిక్‌కు పంపించారు. ఫోరెన్సిక్ డేటా ఆధారంగా ప్రభాకర్‌రావును ప్రశ్నిస్తున్నారు సిట్ అధికారులు.మరోవైపు.. సింక్ అయిన డేటా కోసం యాపిల్, జీమెయిల్ కంపెనీల నుంచి సమాచారం సేకరిస్తున్నారు సిట్ అధికారులు. ఈ డేటాపై సమగ్ర దర్యాప్తు జరుపుతున్నారు. అలాగే, విచారణలో ప్రభాకర్‌రావు నోరు విప్పితే కీలకమైన ఆధారాలు లభించే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు. ఆయన వాగ్మూలంపై వాస్తవం ఎంత అనేది జీమెయిల్, యాపిల్ కంపెనీల డేటాతో ముడిపడి ఉంది. రెండోరోజు సిట్ విచారణలో ఫోన్ ట్యాపింగ్ కోసం డేటా ఎలా సేకరించారు..? ఎవరు ఇచ్చారు..? అనే అంశాలపై అధికారులు దృష్టి సారించారు. ఎలాంటి పరికరాలు వాడి ట్యాపింగ్‌కు పాల్పడ్డారు..? ఇలాంటి కీలక అంశాలు అన్నింటిపై ఆరా తీస్తున్నారు సిట్ అధికారులు.

# వాహనదారులకు అలర్ట్ నేటి నుంచి ఆ రూట్‌లో వెళ్లకండి



**అమరావతి, డిసెంబరు13 :** చింతూరు టూ మారేడుమిల్లి ఘాట్ రోడ్డు ప్రయాణంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు విధించింది. రాత్రి వేళ ఘాట్ రోడ్డుపై ప్రయాణం చేయకుండా ఆంక్షల ఉత్తర్వులు జారీ చేశారు చింతూరు ఐటీడీఏపీవో శుభం నోక్‌వాల్. భద్రాచలం నుంచి రాత్రి వేళ ఆంధ్రప్రదేశ్ వెళ్లే వాహనదారులకు ఆంక్షలపై ప్రభుత్వం ఈ విజ్ఞప్తి చేసింది.ప్రజా భద్రత కోసం ఆంక్షలు నేటి నుంచి అమల్లోకి రానున్నాయని ఏపీ సర్కార్ తెలిపింది. అల్లూరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం నేపథ్యలో ప్రభుత్వం ఈ ఆంక్షలు విధించింది. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ఈ ప్రయాణంపై ఆంక్షలు ఉండనున్నాయి. వాహనదారులు ఈ విషయాన్ని గమనించాలని ఏపీ సర్కార్ సూచించింది.కాగా, అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం ఘాట్ రోడ్‌లో నిన్న(శుక్రవారం) తెల్లవారు జామున బస్సు ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో 10 మంది మృతిచెందగా.. 20మందికి తీవ్ర గాయాలయ్యాయి.

# మూడవ రోజుకు దీక్ష విరమణలుతరలివచ్చిన భవానీలు



**విజయవాడ, డిసెంబర్ 13:** ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ సన్నిధిలో భవానీ దీక్ష విరమణలు మూడవ రోజుకు చేరుకున్నాయి. దీక్ష విరమించేందుకు పెద్ద ఎత్తున భవానీలో ఇంద్రకీలాద్రికి తరలివచ్చారు. దీంతో కనుచూపు మేరకు ఎర్రటి దుస్తులలో భవానీలు నిండిపోయారు. వారాంతం కావడంతో భవానీలు పెద్ద సంఖ్యలో దుర్గమ్మ సన్నిధికి తరలివచ్చారు. దీంతో జై దుర్గా జై జై దుర్గా నామస్మరణతో ఇంద్రకీలాద్రి మారుమోగుతోంది. తెల్లవారుజాము నుంచే భవానీలు విజయవాడకు తరలివచ్చి అమ్మను దర్శించుకుని దీక్షను విరమిస్తున్నారు. ముందుగా గిరి ప్రదక్షిణ చేసుకుని ఆపై అమ్మ దర్శనం కోసం క్యూలైన్లలో భవానీలు వేచి ఉన్నారు.దుర్గమ్మ దర్శనం పూర్తి చేసుకున్న తర్వాత కొండ దిగువకు చేరుకుని ఇరుముడులు సమర్పిస్తున్నారు. ఇక భవానీల కోసం ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భవాని భక్తులు ఇరుముడులు సమర్పించేందుకు ప్రత్యేక కౌంటర్లు , కేశఖండనశాల, ఘాట్లలో షవర్ బాతులు, లడ్డు ప్రసాదాల కౌంటర్లు, మూడు హోమగుండాలను అధికారులు ఏర్పాటు చేశారు. కాగా.. ఐదు రోజుల పాటు భవానీ దీక్ష విరమణలు కొనసాగనున్నాయి. ఈనెల 11న దీక్ష విరమణలు ప్రారంభంకాగా 15వ తేదీన ముగియనుంది. అగ్ని ప్రతిష్టాపనతో ఇరుముడులు మొదలయ్యాయి.

# త్వరలోనే లాటరీ విధానంలో ప్లాట్ల కేటాయింపు



**అమరావతి, డిసెంబర్ 13:** రైతుల సమస్యల పరిష్కారంపై సమావేశంలో ప్రధానంగా చర్చించామని మంత్రి నారాయణ అన్నారు. రాయపూడి సీఆర్డీఏ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ సమావేశం అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ...700 మంది రైతులకు చెందిన 921 ప్లాట్లు ల్యాండ్ పూలింగ్‌కు ఇవ్వని భూమిలో వచ్చాయని.. అలాంటి రైతులకు ఫోన్‌లు చేసి వారి అభిప్రాయాలు తీసుకున్నామన్నారు. చాలా మంది రైతులు ల్యాండ్ అక్విజిషన్ తర్వాత అవే ప్లాట్లు తీసుకుంటామని చెప్పారని తెలిపారు.37 మంది రైతులు వేరే చోట ప్లాట్లు కేటాయించమని అడిగారన్నారు. జరీబు, గ్రామ కంఠం ప్లాట్లపై కమిటీ నివేదిక ఆధారంగా 15 రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతులకు కేటాయించిన ప్లాట్లలో ఇప్పటి వరకూ 61,793 ప్లాట్ల రిజిస్ట్రేషన్ పూర్తయిందన్నారు. ఇంకా కేవలం 7628 ప్లాట్లు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని వెల్లడించారు. 29, 233 మంది రైతులకు ప్లాట్లు అలాట్‌మెంట్ జరిగిందన్నారు. 312 కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.వీధి పోటు, ఎన్ఆర్ఐల వల్ల కొన్ని రిజిస్ట్రేషన్‌లు జరగలేదని చెప్పుకొచ్చారు. ఉండవల్లిలో భూమి ఇచ్చిన రైతులకు త్వరలో లాటరీ విధానంలో ప్లాట్లు కేటాయిస్తామని ప్రకటించారు. ఆర్ 5 జోన్‌పై న్యాయ తీసుకుంటున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# రోజాపై టీడీపీ నగరి నేతల ఫైర్



**తిరుపతి, డిసెంబర్ 13:** మాజీ మంత్రి రోజాపై టీడీపీ నగరి నేతలు నిప్పులు చెరిగారు. నగరిలో తాము పెట్టిన భిక్షే రోజా రాజకీయ జీవితమన్నారు. ఇక జీవితంలో రోజా నగరిలో గెలవలేదని స్పష్టం చేశారు. తాము పార్టీ మారడానికి రోజానే కారణమని ఫైర్ అయ్యారు. రోజా ఫ్రస్టేషన్‌లో మదమెక్కి మాట్లాడుతోందంటూ టీడీపీ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం నాడు.. మాజీ శ్రీశైలం బోర్డు చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, వడమాలపేట జడ్పీటీసీ మురళీధర్ రెడ్డి, విజయపురం ఎంపీపీ లక్ష్మీపతిరాజు, నింద్ర ఎంపీపీ భాస్కర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రోజాపై విమర్శలు గుప్పించారు.నగరిలో తాము పెట్టిన భిక్షే రోజా రాజకీయ జీవితమని మాజీ శ్రీశైలం బోర్డు చైర్మన్ చక్రపాణి రెడ్డి అన్నారు. ఎంపీపీ ఎన్నికలు న్యాయబద్ధంగానే జరిగాయన్నారు. ఓ అబ్బకు పుట్టావా అంటూ రోజా మాట్లాడటం బాధాకరమన్నారు. 'రోజా నువ్వు ఎవరికి పుట్టావో తెలుసుకో.. నువ్వు టెస్ట్ చేసుకో.. నువ్వు ఒక ఆడదానివేనా. నగరి నియోజకవర్గ చరిత్రలో అత్యంత దారుణంగా ఓడిపోయింది నువ్వే' అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇక జీవితంలో రోజా నగరి నియోజకవర్గంలో గెలవదని హెచ్చరించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో తమ సత్తా ఏంటో చూపిస్తామని చక్రపాణి రెడ్డి స్పష్టం చేశారు.

# రైతుల ఇష్యూపై కేంద్రమంత్రి పెమ్మసాని క్లారిటీ



**అమరావతి, డిసెంబరు13 :** అమరావతి రైతులతో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఇటీవల సమావేశం అయ్యారు. ఈ మీటింగులో జరిగిన చిన్న ఇష్యూపై క్లారిటీ ఇచ్చారు. ఈ ఇష్యూ జరగడానికి గల కారణాలపై (శనివారం) మీడియాతో మాట్లాడారు పెమ్మసాని. అన్నదాతలతో సమావేశం ప్రారంభించే ముందు కొన్నిసూచనలు చేశానని ప్రస్తావించారు పెమ్మసాని చంద్రశేఖర్.సీరియస్ విషయంపై చర్చ జరుగుతోందని.. ప్రశాంతంగా ఉండాలని.. ఎవరూ అనవసరంగా డిస్టర్బ్ చేయొద్దని తాను మూడుసార్లు చెప్పానని గుర్తుచేశారు. సీరియస్ ఇష్యూ జరుగుతుంటే.. యూట్యూబ్ వీడియోలు, ఫోన్‌లో మాట్లాడవద్దని తాను సూచించానని తెలిపారు. కానీ కొంతమంది చెప్పినా పట్టించుకోకపోవడంతో తాను ఇలా చేయొద్దని వారించానని పేర్కొన్నారు. అయినా కొంతమంది యూట్యూబ్ వీడియోలు చూశారని.. వేలమంది రైతులకు సంబంధించిన విషయం చర్చిస్తుంటే ఇలా చేస్తే ఎలా అని ప్రశ్నించారు పెమ్మసాని చంద్రశేఖర్.దేనికైనా ఓ పద్ధతి ఉంటుందని.. ఇష్టం వచ్చినట్లుగా చేస్తే ఎలా అని అడిగారు. రైతన్నలతో జరిగిన ఈ సమావేశంలో ఇంకో వ్యక్తి నాలుగుసార్లు మాట్లాడారని.... ప్రతిసారి ఆయనే మాట్లాడతానంటే ఎలా.. మిగతా వారికి కూడా అవకాశం ఇవ్వాలి కదా అని ప్రశ్నించారు. ఏదైనా సీరియస్ ఇష్యూ జరుగుతుంటే రూల్స్ పాటించాలని సూచించారు. ఎవరైనా కొన్ని రూల్స్ పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. చిన్న, సన్నకారు రైతులు శని ఆదివారాల్లో తన కార్యాలయానికి ఎప్పుడైనా రావచ్చని తెలిపారు. అన్నదాతల సమస్యలు తనకు నేరుగా చెప్పవచ్చని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

# కర్నూలులో అతిపెద్ద పరిపాలనా భవనం: మంత్రి ఆనం



**కర్నూలు, డిసెంబర్ 13:** విజయవాడ తరువాత కర్నూలులో అతిపెద్ద పరిపాలన భవనం ఏర్పాటు చేశామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. నగరంలో ఏపీ దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిపాలన భవన సముదాయాన్ని రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, టీజీ భరత్ (శనివారం) ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దేవాదాయ శాఖలో 95శాతం అమలు చేశామని చెప్పారు. వైదిక, ఆగమ శాస్త్రం ద్వారా ఉత్సవాలు, పూజా కార్యక్రమాలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇచ్చిందని తెలిపారు.వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి నిర్యాణం రోజును ప్రభుత్వ అధికార కార్యక్రమంగా నిర్ణయించారని అన్నారు. అర్చకులకు కనీస వేతనం కింద రూ.15 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. వేద విద్య నేర్చుకున్న వారికి సంభావణ రూపంలో రూ.3 వేలు ఇస్తున్నామన్నారు. టెంపుల్ టూరిజం డెవలప్‌మెంట్ కోసం మంత్రుల కమిటీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆలయ భూములను పరివేక్షణ చేయడానికి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశామన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం రిటైర్డ్ ఐఎస్ఐను నియమించామని అన్నారు. పురాతన ఆలయాలను పునర్నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని.. రూ. 595 కోట్లతో 490 ఆలయాలను పునర్నిర్మాణం చేయబోతున్నామని వెల్లడించారు. 888 జీవో అమలుపై నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.మా ప్రభుత్వంతోనే సాధ్యం: మంత్రి టీజీ భరత్గత ప్రభుత్వంలో అన్నీ శంకుస్థాపనలకే పరిమితమయ్యాయని.. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్నింటినీ పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తున్నామని మంత్రి టీజీ భరత్ అన్నారు. రూ. 5 కోట్లతో దేవాదాయశాఖ పరిపాలన భవనం ప్రారంభించామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి తమ ప్రభుత్వంతోనే సాధ్యమని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వమే కొనసాగితే రాష్ట్రం అభివృద్ధిలో దేశంలో టాప్‌లో ఉంటుందని తెలిపారు. రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని మంత్రి టీజీ భరత్ వెల్లడించారు. కాగా.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గౌరు చరితా రెడ్డి, దస్తగిరి, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ డా.సిరి, శ్రీశైలం ఆలయ ఈవో శ్రీనివాస్ రావు, చైర్మన్ రమేష్ నాయుడు, డైరెక్టర్లు, పాల్గొన్నారు.

# ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు తీపికబురు ఇకపై ఉచితంగానే, ఆ డబ్బులు త్వరలోనే



ఏపీలో ఆర్టీసీ ఉద్యోగులకు ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు తీపికబురు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఆర్టీసీ ఎన్ఎంయూఏ ద్వితీయ రాష్ట్ర మహాసభలకు ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఎండీ ద్వారకా తిరుమలరావు, ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు విద్యాసాగర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం గురించి, ప్రభుత్వం చేస్తున్న సహాయం గురించి వివరించారు. గతంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం వల్ల అనేక ఇబ్బందులు వచ్చాయని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు అన్నారు. అయితే, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అండగా నిలబడి, ఆ సమస్యలన్నింటినీ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తోందని ఆయన తెలిపారు. ప్రభుత్వ సహకారంతోనే ఆర్టీసీ సంస్థ వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి తీసుకున్న అప్పులను సకాలంలో చెల్లిస్తోందని ఆయన వివరించారు.ఏపీఎస్ఆర్టీసీలో స్త్రీ శక్తి పథకం విజయవంతంగా అమలు అవుతోందన్నారు ద్వారకా తిరుమలరావు. ఆర్టీసీ సిబ్బంది చేసిన కృషిని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారన్నారు. ఇటీవల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు 7 శాతం పెరిగాయని ద్వారకా తిరుమలరావు తెలిపారు. అయితే, ఏపీఎస్ఆర్టీసీలో మాత్రం ప్రమా దాలు 9 శాతం తగ్గాయని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇది ఆర్టీసీ సిబ్బంది అప్రమత్తతకు నిదర్శనమని ఆయన అన్నారు. సీఎం చంద్రబాబు ఆమోదంతో ఆర్టీసీలో 7,000 మంది ఉద్యోగులకు పదోన్నతులు లభించాయని తిరుమలరావు వెల్లడించారు. అలాగే, రిటైర్ అయిన ఉద్యోగులకు గతంలో రద్దు చేసిన ఈహెచ్ఎస్ (ను ఈ ప్రభుత్వం తిరిగి పునరుద్ధరించిందని ఆయన తెలిపారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని దీని ద్వారా స్పష్టమ వుతోందని ఆయన అన్నారు.ఆర్టీసీ రిటైర్డ్, సర్వీస్ ఉద్యోగులకు దీర్ఘకాలిక వ్యాధులకు ఉచిత మందులు అందించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఎండీ తెలిపారు. ఉద్యోగులకు భరోసా కల్పించే దిశగా, 1/2019 సర్క్యులర్ను అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఆర్టీసీ ఉద్యోగులకు రావాల్సిన ఎస్బీటీ బకా యిలను వీలైనంత త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 7 అత్యాధునిక డిస్పెన్సరీలను నిర్మించినట్లు ఎండీ తెలిపారు. ప్రయాణికులకు మరింత నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని సిబ్బందిని ఆయన ప్రోత్సహించారు. ముఖ్యంగా, స్త్రీ శక్తి పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ఉద్యోగులు కృషి చేయాలని సూచించారు.

# చంద్రబాబు విధానాలే నా విజయానికి కారణం



**అమరావతి, డిసెంబర్ 13:** ఏ రాష్ట్రంలో లేని విధంగా నూతన పారిశ్రామిక విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఏపీ చాంబర్స్ బిజినెస్ ఎక్స్ పోలో మంత్రి మాట్లాడుతూ.. పాతికేళ్ళ క్రితం చంద్రబాబు ఎలా ఆలోచించారో చూశామని.. ఐటీకి భవిష్యత్తు ఉంటుందని, నాటి యువతను ప్రోత్సహించారని గుర్తుచేశారు. అవసరమైన మౌళిక సదుపాయాలను ఆ నాడు ఏర్పాటు చేశారని తెలిపారు. తాను ఐటీ రంగంలో 16 ఏళ్ళు రాణించానంటే చంద్రబాబు నాయుడు ఆనాడు ఏర్పాటు చేసిన విధానాలే కారణమని చెప్పుకొచ్చారు. ప్రతీ ప్రొడక్ట్ కూడా భారత సమాజంలో విక్రయించే అవకాశం ఉంటుందని.. ప్రపంచంలో వాడే ప్రతీ వస్తువు భారత్‌లో వినియోగిస్తారని తెలిపారు.భారత్ వైపు ప్రపంచం చూస్తోందన్నారు. భారత్‌లో పెట్టుబడులు ఎలా పెట్టాలని.. భారత్ మార్కెట్‌లో ఎలా అడుగు పెట్టాలనే దానిపై ప్రపంచ దేశాలు చూస్తున్నాయని వెల్లడించారు. ఈ మేరకు ఎన్డీఏ ప్రభుత్వం, ప్రధాని పని చేస్తున్నారని అన్నారు. డ్రోన్ టెక్నాలజీ, ఏరో స్పేస్, బయో టెక్నాలజీ ఇలా అనేక రంగాల్లో క్లస్టర్‌లను ఏర్పాటు చేశారని మంత్రి తెలిపారు. చంద్రబాబు నాయుడు పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా పని చేస్తున్నారన్నారు. చిన్న తరహా పరిశ్రమలు అన్నీ ఆ దిశగా అడుగులు వేయాలని.. పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని సూచనలు చేశారు.పెద్ద పరిశ్రమలు వచ్చే దగ్గర చిన్న తరహా పరిశ్రమలకు అవకాశాలు ఉన్నాయని.. వాటిని చిన్న తరహా పరిశ్రమల పారిశ్రామిక వేత్తలు వినియోగించుకోవాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తులకు భారత్‌లో మంచి డిమాండ్ ఉందని.. అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టుగా పని చేయాలన్నారు. భారత్‌లో అగ్రికల్చర్ ప్రొడక్ట్స్ ఎక్కువగా తయారు అవుతాయని.. వీటికి అంతర్జాతీయ మార్కెట్ కల్పించే దిశగా అడుగులు వేయాలని చెప్పుకొచ్చారు. స్థానిక ఉత్పత్తులను గుర్తించి వాటికి తగ్గట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు.రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు వెళ్లి.. ఉన్న సమస్యలు అక్కడ వివరిస్తే.. పారిశ్రామిక భవిష్యత్తుకు కావాల్సిన పరిష్కారాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇటువంటి సిద్ధాంతం ప్రపంచంలో జర్మనీలో ఉందన్నారు. విద్యార్థులను పారిశ్రామిక రంగానికి అనుసంధానం చేసే వ్యవస్థ ఇది అని తెలిపారు. మంత్రి నారా లోకేష్.. ఈ వ్యవస్థను దగ్గర ఉండి మానిటర్ చేస్తూ ఒక ఐఏఎస్ ఆఫీసర్‌ను కేటాయించారని చెప్పారు. వెంచర్ క్యాపిటల్ క్రియేట్ చేసి.. మానిటైజ్ చేసే ఉద్దేశంతో ప్రభుత్వం ఏ విధంగా అడుగులు వేస్తుందో తెలుసుకోవాలని అన్నారు.ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త విధానాన్ని అందరూ వాడుకోవాలని... ఆచరణలో పెట్టాలని అన్నారు. మీ ఐడియాకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కార్యరూపం ఇస్తుందన్నారు. రుణ, మార్కెట్, ప్రాజెక్ట్ తయారీ సహా ఇతర సహకారాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. మార్కెట్‌ను ఏ విధంగా పెంచుకోవాలనే దానిపై అందరూ కృషి చేయాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# పులులు, సింహాలన్నారు గ్రామ సింహాలయ్యారు



**అమరావతి, డిసెంబర్ 13:** మాజీ మంత్రి కొడాలి నానికి కార్మికశాఖ మంత్రి సుభాష్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సంతోషం కోసం కొడాలి నాని నోటికి వచ్చినట్టు బూతులు మాట్లాడారని మండిపడ్డారు. రెడ్ బుక్ పేరెత్తితేనే గజగజ లాడిపోతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. అవాకులు చవాకులు పేలాటం ఎందుకు ఇప్పుడు డైపర్లు వేసుకు తిరగడం ఎందుకు అంటూ ఎద్దేవా చేశారు. పులులు, సింహాలు అంటూ ఇప్పుడు గ్రామ సింహాలుగా మారిపోయారంటూ సెటైరికల్ కామెంట్స్ చేశారు. ముందు యోగా, వాకింగ్ చేసి ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకో అంటూ కొడాలి నానికి హితవుపలికారు. మెడికల్ కాలేజీల విషయంలో వైసీపీ నేతల సంతకాల సేకరణ ఓ బోగస్ అని అన్నారు. వైసీపీ కార్యకర్తలు సంతకాలు పెట్టి పెట్టి వాళ్ళ చేతులు పడిపోతున్నాయంటూ ఎద్దేవా చేశారు. 151 యొక్క సీట్ల నుంచి 11 సీట్లకు ఎందుకు దిగజారేమో సంతకాల సేకరించాలని అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి విషయంలో విశాఖ దూసుకుపోతోందన్నారు. వైసీపీ హయాంలో విశాఖను గంజాయి హబ్‌గా, కబ్జాలకు కేంద్రంగా మార్చారని మండిపడ్డారు.విశాఖ అభివృద్ధిని చూసి వైసీపీ నేతలు ఓర్చుకోలేకపోతున్నారని ఫైర్ అయ్యారు. కక్ష సాధింపు చర్యలలో భాగంగా చంద్రబాబుపై పెట్టిన కేసులు ఒక్కొకటిగా వీగిపోతున్నా యని తెలిపారు. చంద్రబాబుని చూసి నేర్చుకుంటే ఇంకో 25 సంవత్సరాల తర్వాత అయినా అధికారం కోసం పోటీపడే అవకాశం ఉంటుంది అంటూ మంత్రి సుభాష్ పేర్కొన్నారు.

# మాటలతో యుద్ధాలు గెలవలేం – పాకిస్థాన్‌కు సీడీఎస్ చురక

భారత్‌తో జరిగిన ఘర్షణలో తామే గెలిచామని చెప్పుకుంటున్న పాకిస్థాన్‌కు సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ గట్టి కౌంటర్ ఇచ్చారు. మాటలతో యుద్ధాలు గెలవలేరని, ఆచరణాత్మక చర్యలతోనే గెలుపు సాధ్యమవుతుందని చురకలు అంటించారు. శనివారం హైదరాబాద్‌లోని దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో జరిగిన కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌లో మాట్లాడుతూ ఆయన పాకిస్థాన్?కు చురకలంటించారు.క్రమశిక్షణ, కచ్చితమైన ప్రణాళిక, వేగంగా తీసుకునే నిర్ణయాలను అమలు చేయడం ద్వారా అసలైన దృఢత్వం లభిస్తుందని సీడీఎస్ అన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు తీవ్ర నష్టం వాటిల్లింది. కానీ ఇంకా తామే విజయం సాధించామంటూ ఆ దేశం డప్పు వేసుకుంటోంది. ఈ నేపథ్యంలోనే సీడీఎస్ పాక్?పై తనదైన రీతిలో కౌంటర్ ఇచ్చారు. బలహీన వ్యవస్థల కారణంగా ప్రపంచంలోని పలు ప్రాంతాలు (పాకిస్థాన్?) అస్థిరత్వంతో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. దానివల్ల తరచూ అభద్రత, ఘర్షణాత్మక పరిస్థితులు కనిపిస్తుంటాయని అన్నారు. “అదే సమయంలో భారత్‌కు స్థిరమైన ప్రజాస్వామ్య వ్యవస్థ ఉంది. భారత్‌కు ఉన్న బలం సాయుధ దళాల నైపుణ్యం, దృఢమైన వ్యవస్థలు. ప్రపంచవ్యాప్తంగా వస్తోన్న మార్పులను భారత బలగాలు సమర్థవంతంగా అందిపుచ్చుకుంటున్నాయి” అని సీడీఎస్? జనరల్ అనిల్ చౌహాన్ అన్నారు.భారత భవిష్యత్ పోరాట శక్తికి ‘మూలస్తంభాలుబారతదేశ భవిష్యత్ పోరాట శక్తికి అనే మూడు మూలస్తంభాలు అవసరం. అవి ‘సమిష్టితత్వం, ఆత్మనిర్భరత, ఆవిష్కరణ’– అని సీడీఎస్ అన్నారు. అలాగే కొత్తగా విధుల్లోకి చేరనున్న యువ అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. దేశ సేవకు తమ పిల్లల్ని అందించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఆపరేషన్ సిందూర్ ఆగలేదుఈ సందర్భంగా ‘ఆపరేషన్ సిందూర్ ముగియలేదు. అది ఇంకా కొనసాగుతూనే ఉంటుంది. మీరు (యువ అధికారులు) వైమానిక దళంలో చేరుతున్నారు. కనుక మీరు 24 గంటలు, 365 రోజులూ అలర్ట్‌గా ఉండాలి” అని సీడీఎస్? సూచించారు. “ఈ అకాడమీలో క్యాడెట్లకు అత్యుత్తమ శిక్షణ అందించారు. విధుల్లో ఉన్నప్పుడు ఏమాత్రం నిర్లక్ష్యం పనికిరాదు. ఇక్కడ ఎవరు చేసే తప్పులకు వారే బాధ్యులు అవుతారు. ఒకప్పుడు యుద్ధాలు క్షేత్రస్థాయిలో మాత్రమే జరిగేవి. కానీ ఇప్పుడు టెక్నాలజీదే కీలకపాత్ర” అని అన్నారుజమ్మూకశ్మీర్?లోని పహల్గాంలోకి ఉగ్రవాదులు చొరబడి అమాయ కులైన హిందూ పురుషులను లక్ష్యంగా చేసుకు న్నారు. ఈ ఉగ్రదాడిలో 26 మంది పౌరులు మృతిచెందారు. దీనితో భారత్? ఆపరేషన్ సిందూర్ చేపట్టి, పాక్, పీవోకేల్లోని ఉగ్రస్థావ రాలను, ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని 10 మంది హతమయ్యారు. దీనికి ప్రతిగా పాక్? నేరుగా భారత్?పై దాడుల కు దిగింది. దానికి చైనా సహా కొన్ని ముస్లిం దేశాలు సపోర్ట్ చేసినప్పటికీ, భారత బలగాలు రంగంలోకి దిగి పాకిస్థాన్?కు గట్టిగా బుద్ధిచెప్పాయి. దీనితో కాళ్ల బేరానికి వచ్చి కాల్పుల విరమణకు ప్రతిపాదించింది. సహజంగానే శాంతికాముక దేశమైన భారత్?, అందుకు అంగీకరించింది. అయితే పాక్ బుద్ధి మారలేదు. ఈ ఘర్షణలో తామే గెలిచామని ప్రపంచమంతా డప్పుడు వేసుకుంటోంది. ఈ నేపథ్యంలో సీడీఎస్? పాక్?కు పరోక్షంగా గట్టి కౌంటర్ ఇచ్చారు.



# తిరువనంతపురం కార్పొరేషన్ బీజేపీ కైవసం




**తిరువనంతపురం:** కేరళలోని తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌కు జరిగిన ఎన్నికల్లో అధికార లెఫ్ట్ డెమోక్రటక్ ఫ్రెంట్ , కాంగ్రెస్ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ ఫ్రంట్ గట్టి దెబ్బ తగిలింది. భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ విజయకేతనం ఎగురవేసింది. 101 వార్డులకు జరిగిన ఎన్నికల్లో 50 వార్డులను బీజేపీ కైవసం చేసుకుంది. ఎల్‌డీఎఫ్ 29 వార్డుల్లో గెలుపు సాధించగా, 19 వార్డులను యూడీఎఫ్ సొంతం చేసుకుంది. రెండు వార్డుల్లో ఇండిపెండెంట్లు గెలిచారు.తిరువనంతపురంలో ఇంతకుముందు 2020లో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగగా, ఎల్‌డీఎఫ్ 52 వార్డులు గెలుచుకుని విజయకేతనం ఎగురవేసింది. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే 33 వార్డులు, యూడీఎఫ్ 10 వార్డులు దక్కించుకున్నాయి.కాగా, వచ్చే ఏడాది కేరళ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉండగా తాజాగా జరిగిన తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌కు జరిగిన ఎన్నికల్లో బీజేపీ గెలుపు సాధించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. 45 ఏళ్ల తర్వాత కామ్రేడ్ల కోటలో బీజేపీ పాగా వేయడం రాజకీయవర్గాల్లో ఆసక్తిని కలిగిస్తోంది.

# లియోనల్ మెస్సికి సారీ చెప్పిన సీఎం మమతా బెనర్జీ

**కోల్‌కతా:** ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సి భారత పర్యటనకు వచ్చిన సంగతి తెలిసిందే. మూడు రోజుల పాటు ఆయన ఇండియాలో పర్యటించనున్నారు. శనివారం కోల్‌కతాతో పాటు హైదరాబాద్‌లో ఆయన పర్యటించనున్నారు. ఈ ఉదయం కోల్‌కతాలో ఏర్పాటు చేసిన తన విగ్రహాన్ని వర్చువల్‌గా ఆవిష్కరించారు. అనంతరం సాల్ట్ లేక్ స్టేడియానికి ఆయన వెళ్లారు. కేవలం 10 నిమిషాలు మాత్రమే ఆయన అక్కడ ఉన్నారు. ఆ వెంటనే అక్కడినుంచి వెళ్లిపోయారు. ఆయనను చూడ్డానికి వచ్చిన ఫ్యాన్స్ తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. మ్యాచ్ ఆడతానని చెప్పి ఆడకుండా వెళ్లిపోయాడని ఫ్యాన్స్ తీవ్ర స్థాయిలో రెచ్చిపోయారు.ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్టేడియంలో కుర్చీలు విరగ్గగొట్టారు. విరగ్గొట్టిన కుర్చీలను సాల్ట్ లేక్ స్టేడియంలోని ట్రాక్‌పై పడేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక, ఈ సంఘటనపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. మెస్సికి క్షమాపణ చెప్పారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. ‘సాల్ట్ లేక్ స్టేడియంలో నిర్వాహణ లోపం గురించి తెలిసి షాక్‌కు గురయ్యాను. బాధ కూడా వేసింది. నేను స్టేడియానికి వస్తూ ఉన్నా ను. లియోనల్ మెస్సి, స్పోర్ట్స్ లవర్స్, మెస్సి ఫ్యాన్స్‌కు క్షమాపణ చెబుతున్నాను.ఈ సంఘటనపై నేను ఎంక్వైరీ కమిటీ వేస్తున్నాను. కమిటీ ఈ సంఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తుంది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకుంటాము. మరో సారి స్పోర్ట్స్ లవర్స్‌కు నా హృదయ పూర్వక క్షమాపణలు చేబుతున్నాను’ అని ఆమె అన్నారు. కాగా, మరికాసేపట్లో మెస్సి హైదరాబాద్ బయలుదే రుతారు. రాత్రి ఏడు గంటల సమయంలో ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో పాల్గొంటారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మెస్సితో ఫుల్‌బాల్ ఆడనున్నారు.



# ఢిల్లీలో తీవ్ర వాయు కాలుష్యం స్టేజ్-3 ఆంక్షలు అమల్లోకి



**ఢిల్లీ :**దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం డేంజర్ బెల్స్ మోగిస్తోంది. గాలి నాణ్యత రోజురోజుకూ క్షీణిస్తోంది. శనివారం ఉదయం ఢిల్లీ–ఎన్సీఆర్ ప్రాంతంలో వాయు కాలుష్యం ప్రమాదకరస్థాయిలో నమోదైంది. 18 మానిటరింగ్ స్టేషన్లలో ఏక్యూఐ లెవెల్స్ 400కిపైగానే నమోదయ్యాయి. తీవ్ర వాయు కాలుష్యం నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. రాజధాని నగరంలో ఆంక్షలు అమల్లోకి తెచ్చారు.తీవ్ర వాయు కాలుష్యం నేపథ్యంలో ఢిల్లీ–ఎన్సీఆర్ ప్రాంతంలో జీఆర్ఏపీ స్టేజ్–3 ఆంక్షలు అమలు చేస్తున్నట్లు అధికారులు శనివారం తెలిపారు. అనవసరమైన నిర్మాణాలు, కూల్చివేత పనులు, రాత్రి క్రషింగ్, మైనింగ్ కార్యకలాపాలపై నిషేధం విధించారు. అంతేకాదు డీజిల్‌తో నడిచే పాత వాహనాలకు ఢిల్లీలోకి ప్రవేశం లేదు. మరోవైపు విద్యాసంస్థలకు కూడా ప్రభుత్వం కీలక విజ్ఞప్తి చేసింది. హైబ్రిడ్ పద్ధతిని అవలంభించాలని సూచించింది. ఐదవత తరగతి వరకూ పిల్లలకు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించాలని సూచించింది. ఢిల్లీ–ఎన్సీఆర్‌లోని కార్యాలయాలు 50 శాతం సిబ్బందితో మాత్రమే పనిచేయాలని సూచించింది.కాలుష్య కోరల్లో ఢిల్లీసెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకారం.. శనివారం ఉదయం ఢిల్లీ–ఎన్సీఆర్ ప్రాంతంలోని 18 మానిటరింగ్ స్టేషన్లలో ఏక్యూఐ లెవెల్స్ 400కిపైగానే నమోదయ్యాయి. ఇవాళ ఢిల్లీలో ఓవరాల్ ఏక్యూఐ 387గా నమోదైంది. వజీర్‌పూర్‌లో అత్యధికంగా ఏక్యూఐ లెవెల్స్ 443గా నమోదయ్యాయి. ఆ తర్వాత జహంగీర్‌పురిలో 439, వివేక్ విహార్‌లో 437, రోహిణి, ఆనంద్ విహార్ ప్రాంతాల్లో ఏక్యూఐ లెవెల్స్ 434 చొప్పున, అశోక్ విహార్‌లో 431, సోనియా విహార్, డీటీయూలో 427 చొప్పున, నరేలాలో 425, బవానా ప్రాంతంలో 424, నెహ్రూ నగర్‌లో 421, పట్పర్‌గంజ్‌లో 419, ఐటీవోలో 417, పంజాబీ బాగ్‌లో 416, ముండ్కా ప్రాంతంలో 415, బురారీ క్రాసింగ్ వద్ద 413, చాందినీ చౌక్ ఏరియాలో 412, ఢిల్లీ యూనివర్సిటీ నార్త్ క్యాంపస్ ప్రాంతంలో 401గా ఏక్యూఐ లెవెల్స్ నమోదయ్యాయి. ఎన్సీఆర్ ప్రాంతంలోనూ వాయు కాలుష్యం ప్రమాదకరస్థాయిలోనే ఉంది. నోయిడాలో ఏక్యూఐ స్థాయిలు 422గా నమోదయ్యాయి.

# మ్యాచ్ ఆడకుండా వెళ్లిపోయిన మెస్సి ఫ్యాన్స్ ఆగ్రహం

**కోల్‌కతా:**గోట్ ఇండియా టూర్‌లో భాగంగా ప్రపంచ లెజెండ్ ఫుట్‌బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సీ శనివారం కోల్‌కతాలోని సాల్ట్‌లేక్ స్టేడి యానికి వచ్చారు. ఇక్కడ నిర్వహించిన గోట్ ఈవెంట్‌లో ఆయన పాల్గొన్నారు. అయితే మెస్సీ టూర్‌గో భాగంగా స్టేడియ ంలో ఫ్రెండ్లీ మ్యాచ్ ఉంటుందని నిర్వాహకులు ప్రకటించడంలో మెస్సీ మ్యాచ్ చూసేందుకు భారీగా అభిమానులు తరలివచ్చారు. కానీ అక్కడికి వచ్చిన మెస్సీ ఎలాంటి మ్యాచ్ ఆడలేదు. కేవలం ప్రేక్షకు లకు అభివాదం మాత్రమే చేసి వెళ్లిపోయారు. దీంతో మెస్సీ మ్యాచ్ చూద్దామని వచ్చిన ఫ్యాన్స్ తీవ్ర నిరాశ చెందారు. నిర్వాహకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ..స్టేడియంలోకి వాటర్ బాటిళ్లు, కుర్చీలు విసిరేశారు. ఫ్లేక్సీలు, కటౌట్‌లు చించేవారు. కొన్నింటింని అంటించేశారు.దీందో పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు రంగంలోకి దిగి ఫ్యాన్స్‌ను అడ్డుకున్నారు. ఇక ఘటనపై ఫ్యాన్స్ మాట్లాడుతూ.. మెస్సీని చూసేందుకు పక్క రాష్ట్రం నుంచి వచ్చామని.. ఒక్కో టికెట్‌ను రూ.5 నుంచి 45 వేల ఖచ్చు చేశామని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటి కనీసం ఆయన్ను ప్రత్యక్షంగా చూడలేని పరిస్థితి నెలకొందని మండిపడ్డారు.సీఎం క్షమాపణలుఇదిలా ఉండగా ఈ సంఘటన రాష్ట్ర గవర్నర్ సీరియస్ అయ్యారు. మీ టూర్ ఏర్పాట్లపై నివేదిక ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. దీంతో ఈ ఘటనపై బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కూడా స్పందించారు. మెస్సీ టూర్‌లో జరిగిన గందరగోళానికి క్షమించాలని ఆమె అభిమానులను కోరారు. అలాగే మెస్సీ టూర్‌లో నిర్వహణ లోపంపై విచారణకు ఆదేశించారు. ఇందుకోసం ఒక కమిటీని సైతం ఏర్పాటు చేశారు.తెలంగాణ పోలీసుల అప్రమత్తం ఇక మెస్సీ కోల్‌కతా టూర్‌లో జరిగిన గందరగోళంతో తెలంగాణ పోలీసులు అప్రమత్తమయ్యారు. శంషాబాద్ ఎయిర్పోర్టులో దిగిన నిమిషం నుంచి మళ్లీ వెళ్లేంతవరకు మూడంచల బద్ధతను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం జెడ్ కేటగిరి భద్రతతో పాటు ప్రత్యేక బలగాల మోహరించారు. 20 వెహికల్స్ కాన్వా య్‌తో మెస్సీని ఎయిర్ పోర్టు నుంచి ఉప్పల్ స్టేడియంకు తీసుకెళ్లనున్నారు. ఆ తర్వాత మెస్సీ వెళ్లనున్న పలక్నామా ప్యాలెస్ దగ్గర సైతం భారీ భద్రతను పోలీసులు ఏర్పాటు చేశారు. ఆయన హైదరాబాద్.. తిరిగి వెళ్లేంత వరకు ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అన్ని భద్రతా ప్రమాణాలను పోలీసులు పాటిస్తున్నారు.



# మెరుగుపడిన ఇండిగో కార్యకలాపాలు రోజుకు 2 వేల విమానాల రాకపోకలు

**న్యూఢిల్లీ:** ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో కార్యకలాపాలు మళ్లీ సాధారణ స్థితికి చేరుకున్నాయి. వరుసగా రెండో రోజు కూడా 2 వేలకుపైగా విమానాలను నడిపినట్లు కంపెనీ ఒక ప్రకటనలో వెల్లడించింది. గత ఐదు రోజులుగా కొనసాగుతున్నాయని, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సవరించిన షెడ్యూల్ ప్రకారం నడుపుతున్నామని ఇండిగో తెలిపింది.సంస్థ నిర్వహిస్తున్న మొత్తం 138 గమ్యస్థానాలకు విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయని, సమయపాలన కూడా సాధారణ స్థాయికి చేరిందని ఇండిగో పేర్కొంది. కాగా ఈ నెల ప్రారంభంలో ఇండిగో విమాన సర్వీసుల్లో తీవ్ర అంతరాయాలు ఏర్పడ్డాయి. దేశవ్యాప్తంగా విమానాశ్రయాల్లో వేల మంది ప్రయాణికులు చిక్కుకుపోయారు. డిసెంబర్ 8న 1,700కి పైగా విమానాలు నడిపిన ఇండిగో, ఆ సంఖ్యను క్రమంగా పెంచుకుంటూ వచ్చింది.డిసెంబర్ 12న 2,050కి పైగా విమానాలను ఆపరేట్ చేయగా కేవలం రెండు సర్వీసులు మాత్రమే సాంకేతిక కారణాలతో రద్దయ్యాయని కంపెనీ తెలిపింది. డిసెంబర్ 13న కూడా 2,050కి పైగా విమానాలు నడుపాలన్నా అంచనాలకు ఇండిగో చేరువైంది. కార్యకలాపాలలో వైఫల్యానికి గల కారణాలను విశ్లేషించడానికి ‘చీఫ్ అడ్వైజర్స్ ఎల్‌ఎల్‌సీ’ అనే స్వతంత్ర కన్సల్టెన్సీని నియమించినట్లు సంస్థ వెల్లడించింది.




# బీజేపీ పనితీరుపై అమరీందర్ సింగ్ తీవ్ర అసంతృప్తి

**న్యూఢిల్లీ:** భారతీయ జనతా పార్టీ పనితీరుపై ఆ పార్టీ సీనియర్ నేత, పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్ సింగ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బీజేపీలో ప్రధాన నిర్ణయాలన్నీ ఢిల్లీలోనే తీసుకుంటారని, తనవంటి సీనియర్ నేతల అభిప్రాయాలను అడగటం లేదని ఒక ప్రముఖ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో అభిప్రాయాలను వ్యక్తం చేయడం సరళతరంగా ఉంటుందని, సంప్రదింపుల తరహా రాజకీయాలను ఆ పార్టీ కొనసాగిస్తుంటుందని చెప్పారు.‘బీజేపీలో క్షేత్రస్థాయి నేతలను చాలా అరుదుగానే సంప్రదిస్తారు. 60 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్నప్పటికీ పార్టీలో ఏ ఒక్కరూ నా సలహాలు అడగడం లేదు. నిర్ణయాలన్నీ ఢిల్లీలోనే తీసుకుంటున్నారు’ అని అమరీందర్ సింగ్ చెప్పారు. అయితే కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి చేసే అవకాశాలను ఆయన తోసిపుచ్చారు. ముఖ్యమంత్రి పదవి నుంచి కాంగ్రెస్ పార్టీ తనను తొలగించడం ఇప్పటికీ బాధిస్తూనే ఉందని, ఆ పార్టీలో తిరిగి చేరేది లేదని చెప్పారు.బీజేపీ అంతర్గత వ్యవహారాలపై అమరీందర్ సింగ్ అసంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ప్రశంసించారు. పంజాబ్ రాష్ట్ర సంక్షేమం కోసం పని చేసేందుకు మోదీ సిద్ధంగా ఉన్నారని చెప్పారు. పంజాబ్‌లో బీజేపీ అవకాశాలపై అడిగినప్పుడు, శిరోమణి అకాలీదళ్, బీజేపీ కలిసి పనిచేస్తేనే రాష్ట్రంలో పార్టీ పరిస్థితి పటిష్టమవుతుందని అన్నారు. పొత్తు లేకుండా పంజాబ్‌లో బీజేపీ తన పరిధిని విస్తరించుకోవడం కష్టమని తెగేసిచెప్పారు.సిద్ధూ దూరంగా ఉంటేనే మంచిది.సిద్ధూ తిరిగి చురుకుగా రాజకీయాల్లోకి వచ్చే అవకాశాలపై అమరీందర్ స్పందిస్తూ, సిద్ధూ రాజకీయాలకు దూరంగా ఉండటం, క్రికెట్ కామెంటరీపై దృష్టి సారించడం మంచిదని అన్నారు. కలిసి ప్రభుత్వంలో ఉన్నప్పుడు రెండు మంత్రిత్వ శాఖలు ఇచ్చామని, అందులో ఒకటి శక్తివంతమైన మంత్రిత్వ శాఖ అనీ, అయినప్పటికీ ఆయన అసంతృప్తితోనే వ్యవహరించారని చెప్పారు. ‘ఆయన ఎప్పుడూ ఫిర్యాదులు చేస్తూనే ఉండేవారు. ఎట్టకేలకు రిజైన్ కూడా చేశారు. ఎప్పుడూ ఆయన బాధ్యత తీసుకోలేదు. నెలల తరబడి ఆయన ఫైళ్లు పెండింగ్‌లో ఉండేవి. సూటిగా చెప్పాలంటే ఆయన ఆ పదవికి తగడు’ అని అమరీందర్ అన్నారు.



# పథకం పేరు మారిస్తే ప్రజలకు ఒరిగేదేంటి

**న్యూఢిల్లీ:**కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా మార్చింది. ఈ నిర్ణయంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ స్పందించారు. ఉపాధి హామీ పథకం పేరును మార్చడంవల్ల ప్రజలకు చేకూరే ప్రయోజనం ఏమిటని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఇలాంటి చర్యలతో డబ్బు ఖర్చు తప్ప మరే ఉపయోగం లేదని విమర్శించారు. వంద రోజులు ఉపాధి కల్పించడం ద్వారా పల్లెప్రాంత పేదల జీవన ప్రమాణాలను మెరుగు పరచడం కోసం ఎన్నో ఏళ్లుగా అమలు చేస్తున్న ఈ పథకానికి ఇప్పుడు పేరు మార్చాల్సిన అవసరం ఏమిటో తనకు అర్థం కావడం లేదని అన్నారు. పథకం పేరు మార్చితే.. దానికి సంబంధించిన అన్ని కార్యాలయాలు, వస్తువులపై ఇప్పటికే ముద్రించిన పేర్లను మార్చాల్సి వస్తుందని ప్రియాంకాగాంధీ అన్నారు.ఇది ఖరీదైన ప్రక్రియ అని, చాలా డబ్బు ఖర్చు చేయాల్సి వస్తుందని ఆమె చెప్పారు. కాగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా మారుస్తూ శుక్రవారం కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే పనిదినాల సంఖ్యను 100 నుంచి 125కి పెంచింది. ఒక రోజుకు ఇచ్చే కనీస వేతనాన్ని రూ.240కి సవరించింది.



# హెచ్-1బీ వీసా ఫీజు పెంపును వ్యతిరేకిస్తూ కోర్టులో కేసు వేసిన అమెరికా రాష్ట్రాలు

**న్యూయార్క్:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ హెచ్–1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచిన విషయం తెలిసిందే. అయితే ట్రంప్ చర్యను ఖండిస్తూ అమెరికాలోని కొన్ని రాష్ట్రాలు కోర్టును ఆశ్రయించాయి. కాలిఫోర్నియాతో పాటు 19 రాష్ట్రాలు శుక్రవారం ట్రంప్ ఆదేశాలకు వ్యతిరేకంగా పరిహారం కేసు వేశాయి. విదేశీ నైపుణ్య వర్కర్ల జారీ చేసే హెచ్–1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచడాన్ని ఆయా రాష్ట్రాలు వ్యతిరేకించాయి.తాజాగా బోస్టన్ కోర్టులో కేసు వేశారు. సెప్టెంబర్‌లో ఫీజును పెంచిన విషయం తెలిసిందే. ఆ ఫీజుకు వ్యతిరేకంగా ఇప్పటికే బోస్టన్ కోర్టులో మూడు . దేశాధ్యక్షుడు రాజ్యాంగాన్ని విస్మరించరాదు అని ఆ రాష్ట్రాలు తమ పిటీషన్‌లో పేర్కొన్నాయి.

# భారతీయ ఆత్మను ఆవిష్కరించాలి !

పథకాలు, ఊళ్లు, పట్టణాలు, వీధుల పేర్లు అవసరాన్ని బట్టి మార్చడంలో తప్పులేదు. కొన్ని సందర్భాల్లో అవసరం కూడా. అయితే అవసరంలేని చోట కూడా మార్చడం సరికాదు. ఉపాధిహామీ పథకం పేరు ఇప్పుడు మారింది. దానిని పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా మార్చారు. దీనితో ఒరిగేదేమీ లేదు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉండగా దానిని మార్చడంలో ఔచిత్యం కనిపించడం లేదు.దేవ విభజన, స్వాతంత్రా÷-యనాంతరం అనేక పథకాలు, కట్టడాలు, కాలేజీలు, ఎయిర్‌పోర్టులకు రెహ్ఉ, ఇందిర, రాజీవ్ పేర్లే ఉన్నాయి. ముందుగా వీటిని మార్చాలి. దేశానికి ఈ ముగ్గురే ముఖ్యం కాదు. స్వాతంత్ర్యం కోసం ఎందరో ప్రాణత్యాగం చేశారు. వారి పేర్లు ప్రతిబింబించేలా చూడాలి. అలాగే వక్రీకరించిన చరిత్రను సక్రమంగా మార్చుకోవాలి. ఔరంగాబాద్‌ను శంభాజీనగర్‌గా మార్చడంలో ఔచిత్యం ఉంది. దేశానికి అవసరమైన పేర్లు మార్చాలే తప్ప ఇలా మార్చడంలో ఉన్న లాభమేంటో కేంద్రం వివరించాలి. ఇకపోతే ఇటీవల ఢిల్లీలో ప్రధాని కార్యాలయం సౌత్ బ్లాక్ పేరును మార్చారు. ఇది కొంతవరకు ఫర్వాలేదు. ప్రధాని నివాసం కర్తవ్య పథ్ అన్నది నేటివిటీకి తగ్గట్లుగా ఉంటుంది. వలసవాద మనస్తత్వం నుంచి మనం విముక్తి పొందాల్సిందే. ఇందులో ఎలాంటి అనుమానం అవసరం లేదు. 'వలసవాద మనస్తత్వం' నుండి విముక్తి పొందే చర్యల్లో భాగంగా మొఘల్స్ నుంచి బ్రిటిషర్ల వరకు మన ఉనికిని దెబ్బతీసేలా అనేక పథకాలు, పేర్లు పెట్టారు. చరిత్రను మార్చారు. వాటిని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చరిత్రను మార్చకుండా మన తరానికి, భావి తరానికి భారత ఔన్నత్యాన్ని తెలియచేయలేము. తెలంగాణలో కూడా కొన్ని పేర్లు మార్చుకున్నాం. తెలంగాణకు అనుగుణంగా మార్చుకున్నాం. ఎనిమిది శతాబ్దాల ఇస్లామిక్ పాలన చిహ్నాలను, పేర్లను, చారిత్రక కట్టడాలను మార్చడం ద్వారా భారతదేశ ప్రాచీన సాంస్కృతిక గుర్తింపును పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తున్న తీరు స్వాగతించాల్సిందే. కుహనా లౌకిక వాదులు చరిత్రకు వక్రభాష్యాలు చెబుతున్నారు. చరిత్రను మసకబార్చే ప్రయత్నాలు సాగాయి. వలసవాద పాలకులను ఘనంగా కీర్తిస్తూ సాగరు. చరిత్ర అంతా వారిచుట్టే సాగేలా చేశారు. మొఘల్స్, బ్రిటిషర్లు తప్ప మన చరిత్ర అంటూ లేకుండా చేసారు. ఇదంతా ఓ పథకం ప్రకారం సాగింది. ఇలాంటి వారి చరిత్రను మార్చాలి. దేశ సంస్కృతిని దెబ్బతీసిన దుర్మార్గుల చరిత్రలను ముందు మార్చాలి. భారతదేశ అసలు చరిత్రను ఆవిష్కరించుకోవాలి. ఇకపోతే 2016లో ప్రధానమంత్రి అధికారిక నివాసం పేరును 'లోక్ కళ్యాణ్ మార్గ్'గా మార్చారు. అదేవిధంగా, రాజ్‌పథ్ పేరును 'కర్తవ్య పథ్'గా మార్చారు. తాజాగా రాష్ట్ర గవర్నర్ల అధికారిక నివాసాలైన రాజ్ భవన్‌ల పేరును 'లోక్ భవన్'గా మార్చారు. అన్ని రాష్ట్రాల్లో పేర్లు మారి పోయాయి. ఇప్పుడు ప్రధాని కార్యాలయానికి 'సేవాతీర్థ్' అని నామకరణం చేశారు. నగరాలు,వీధుల పేర్లు మార్చడంతో పాటు పాఠ్యపుస్తకాలలో చరిత్రను తిరగరాయాలి. శాస్త్రీయ అధ్యయనాల ఆధారంగా మన చిత్రకు ముందు ప్రాధాన్యం ఇవ్వాలి. మన చరిత్రను మకిలి చేసిన చరిత్ర పాఠ్యాలను తొలగించాలి. రాజ్‌భవన్ అంటే.. గవర్నర్ నివాసం అనుకుంటున్నారు కానీ, దాని వెనుక వలసవాద బానిసత్వం వుందని ఇప్పటి తరానికి అసలే తెలియదు. ఈ అర్థం ప్రజాస్వామ్యంలో ఎవరూ పాటించరు. కానీ, గవర్నర్‌లు గీత దాటి పోతున్నారు. రాజ్యాంగాన్ని ధిక్కరిస్తున్నారు. రాజకీయాలు చేస్తున్నారు. గవర్నర్ పేరు మీద ప్రభుత్వం నడిచినా, ఆయనకు ఎలాంటి అధికారాలు వుండవని రాజ్యాంగం స్పష్టం చేస్తున్నది. కానీ గవర్నర్ల వ్యవస్థనే తొలగిస్తే అందరూ హర్షిస్తారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కంటిలో నలుసుగా, కేంద్రానికి తాబేదార్లుగా మారుతున్నారు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో గవర్నర్లు వ్యవహరించే తీరే దీనికి తాజా ఉదాహరణ. వీరి రాజకీయాలన్నీ రాజ్‌భవన్ వేదికగానే నడుస్తున్నాయి. గవర్నర్ల వ్యవస్థను మారిస్తే మంచిది. దేశ రాజ్యాంగం, సమాఖ్య వ్యవస్థను, సుప్రీంకోర్టు, ఎన్నికల సంఘంతో సహా అన్ని రాజ్యాంగ వ్యవస్థలను మరింతగా బలోపేతం చేయాల్సి ఉంది.

ఒకేదేశం ఒకే ప్రజ, ఒకే చట్టంతోనే ఇది సాధ్యం అవుతుంది. రాజ్‌భవన్ అయినా, లోక్‌భవన్ అయినా గవర్నర్ల పాత్రలో మార్పేమీ వుండదు. సేవాతీర్థం, లోక్ కళ్యాణ్ మార్గ్, కర్తవ్యపథ్, లోక్‌భవన్ వంటి పేర్లు నేటివిటీకి తగినట్లుగా ఉన్నా..ప్రజల జీవితాల్లో పెద్దగా మార్పు గోచరించదు. రైతుకి మద్దతు ధరలు కల్పించడం కార్మికుడికి భరోసా ఇవ్వడం యువతకు ఉద్యోగం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా గుర్తించి అందుకు అనగుణంగా తీసుకునే చర్యలు మాత్రం ప్రభావితం చూపుతాయి. ముందుగా మన భారత చరిత్రను ప్రముఖంగా ప్రజలకు తెలియచేయాలి. వలసవాద ప్రచారాలను తిప్పికొట్టాలి. మన దేశీయ విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి. విదేశీ విద్యా ప్రభావాన్ని తగ్గించాలి. మన సంస్కృతానికి ప్రాధాన్యం ఇవ్వాలి.

దేశంలో ప్రతి ఒక్కరూ తలెత్తుకుని తిరిగేలా చేయగలగాలి. కులమతాలు, ప్రాంతీయ భేదాలు, మతభేదాలు లేని సమగ్ర భారత్ నిర్మాణం కోసం కృషి జరగాలి. మతప్రాతిపదికన దేశాన్ని విభజించిన తరవాత కూడా ఇంకా మైనార్టీలు అంటూ దువ్వే ప్రయత్నాలు సరికాదు. హిందువులను అణచివేసిన దురగాతాల నుంచి బయట పడాలి. ప్రజలంతా సమానమన్న భావనను వ్యాప్తి చేయాలి. అందుకు అవసరమైన పాలనా సంస్కరణలు రావాలి. అప్పుడు ఎన్నిపేర్లు మార్చినా అభ్యంతరం ఉండదు. అయితే వలసవాదానికి ప్రతీకగా ఉన్న అనేక పేర్లను మార్చాల్సిందే. ఇందులో అభ్యంతరం కూడా ఉండరాదు. అది ప్రజలకు తక్షణ ఉపయోగమా కాదా అన్న దే ముఖ్యం. అందుకే చరిత్రతో సహా భారత్ ఆవిష్కరణ జరగాలి.

# చంద్రబాబు తదితరులకు భారీ ఊరట

## ఫైబర్ నెట్ కేసు కొట్టివేసిన ఎసిబి కోర్టు

**అమరావతి,డిసెంబర్13:** వైసీపీ అధికారంలో ఉండగా ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో అవినీతి జరిగిందంటూ అప్పటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడుపై నమోదు చేసిన సీఐడీ కేసును విజయవాడ ఏసీబీ కోర్టు కొట్టివేసింది. ఈ కేసులో ఆయనతోపాటు మిగిలిన వారందరికి క్లీన్‌చిట్ ఇచ్చింది. 2014-19 నడుమ ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో నిబంధనలను ఉల్లంఘించి వివిధ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు టెండర్లను కట్టబెట్టారని, దానివల్ల కార్పొరేషన్‌కు రూ.114 కోట్ల వరకు ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లిందని అప్పటి ఎండీ మధుసూదన్‌రెడ్డి ఫిర్యాదుతో సీఐడీ కేసు నమోదు చేసింది. నాటి ఫైబనెట్ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి హరికృష్ణ, ఎండీ కె.సాంబశివరావు, టెర్రాసాఫ్ట్ డైరెక్టర్ తుమ్మల గోపాలకృష్ణ, చంద్రబాబు (ఏ-25), ముంబై, ఢిల్లీకి చెందిన సాఫ్ట్‌వేర్ కంపెనీలు, వాటి ఉన్నతాధికారులను నిందితుల జాబితాలో చేర్చారు. మొత్తం 99 మందిని సాక్షులుగా పేర్కొన్నారు. కేసులో దర్యాప్తు పూర్తయినట్లు కొద్దిరోజుల క్రితం సీఐడీ అధికారులు విజయవాడ ఏసీబీ కోర్టుకు నివేదిక ఇచ్చారు. అయితే ఖజానాకు ఎలాంటి నష్టమూ వాటిల్లలేదని.. కేసును ఉపసంహరించుకుంటున్నట్లు అప్పటి ఎండీ మధుసూదన్‌రెడ్డి గత నెల 24న కోర్టులో అఫిడవిట్ దాఖలుచేశారు. ఇందుకు అభ్యంతరం లేదని ప్రస్తుత ఎండీ గీతాంజలి శర్మ కూడా అఫిడవిట్ ఇచ్చారు. కోర్టు తీర్పు వెలువడుతుందనే సమయానికి ఆ




కార్పొరేషన్ మాజీ చైర్మన్, వైసీపీ నేత గౌతంరెడ్డి రంగప్రవేశం చేశారు. తీర్పు ఇచ్చే ముందు తన వాదనలను వినాలని ప్రొటెస్ట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనికి విచారణార్హత లేదంటూ న్యాయాధికారి పి.భాస్కరరావు పిటిషన్‌ను గురువారం కొట్టివేశారు. ఆ క్రమంలోనే ÷బైర్ నెట్ కేసును కూడా కొట్టివేస్తూ తీర్పు వెలువరించారు. రాజకీయ కుట్రతోనే.. ఫైబనెట్ కేసులో చంద్రబాబుపై దర్యాప్తు చేపట్టిన సీఐడి అభియోగాలను నిరూపించలేక పోయింది. అక్రమాలు జరిగలేదని స్పష్టం చేసింది. ఆయనపై అవినీతి ముద్ర వేసి గత ఎన్నికల్లో లబ్ది పొందాలన్న రాజకీయ కుట్రతోనే ఈ కేసు పెట్టారని తేలిపోయింది. దీంతో సాక్ష్యాధారాలు లేక కేసును కొట్టివేసింది.

# ఎపికి పెట్టుబడులపై వైసిపి ఫేక్ ప్రచారం

## ఎపి టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

**విశాఖపట్నం,డిసెంబరు13:** ఏపీకి వచ్చే పెట్టుబడులపై వైసీపీ నాయకులు ఫేక్ ప్రచారం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం పెట్టుబడుల విషయంలో ప్రో యాక్టివ్‌గా ఉందని వ్యాఖ్యానించారు. ఏపీ స్వర్ణాంధ్ర వైపు పయనిస్తోందని పేర్కొన్నారు. శనివారం విశాఖపట్నంలో పల్లా శ్రీనివాసరావు పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు పల్లా శ్రీనివాసరావు. ఎకనామిక్ రీజన్ డెవలప్‌మెంట్ సమావేశంలో 2032 టార్గెటెను పెట్టుకున్నామని వివరించారు. 38 వేల స్క్వేర్ కిలోమీటర్లు అభివృద్ధి చేయాలని తాము అనుకుంటున్నామని తెలిపారు. కేంద్ర సహకారంతో తాము ముందుకు వెళ్తున్నామని చెప్పుకొచ్చారు పల్లా శ్రీనివాసరావు. స్టీల్ ప్లాంట్‌పై పల్లా శ్రీనివాసరావు కీలక వ్యాఖ్యలు చేశారు. స్టీల్ ప్లాంట్‌లో జరుగుతున్న ఘటనలపై విచారణ జరుగుతోందని తెలిపారు. కొంతమంది వారి మనుగడ కోసం ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారేమోనని అనుమానంగా ఉందని చెప్పుకొచ్చారు. ఈ ఘటనలపై విచారణ చేయాలని కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబంధిత అధికారులను కోరారని అన్నారు. కార్మికుల పక్షానా యాజమాన్యం బాధ్యతగా ఉండి స్టీల్ ప్లాంట్‌ని ముందుకు తీసుకువెళ్లాలని పల్లా శ్రీనివాసరావు కోరారు.



# ఓడిన అభ్యర్థుల ఆందోళన



## లక్షలు ఖర్చు చేసినా ఓట్లేయలేదని నిలదీత

**నల్లగొండ,డిసెంబర్13:** తెలంగాణలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. రెండోవిడత ఆదివారం జరుగబోతున్నాయి. తొలివిడతో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్తులు ఇప్పుడు లబోదిబోమంటున్నారు. ఈ ఎన్నికల కోసం బరిలోకి దిగిన అభ్యర్థులు ఎంతో ఖర్చు పెట్టారు. తమను గెలిపించాలని ఇంటింటికీ తిరిగి ఓటర్లను కోరారు. అంతేకాకుండా ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు భారీగా డబ్బులు ఖర్చుపెట్టారు. అయితే ఈనెల 11న మొదటి విడత ఎన్నికలు జరుగగా.. అదే రోజు ఫలితాలు వచ్చేశాయి. ఎన్నికల్లో గెలుస్తామనే ఆశతో.. పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు పెట్టినప్పటికీ కొందరు అభ్యర్థులు మాత్రం ఎన్నికల్లో ఓటమిని చవిచూశారు. దీంతో ఓటమిపాలైన అభ్యర్థులు కన్నీరు పెట్టుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. చివరకు ఎన్నికల్లో ఖర్చు పెట్టిన డబ్బులను తమకు తిరిగి ఇచ్చేయాలంటూ ప్రాధేయపడుతున్నారు. నల్లగొండ జిల్లాలో ఓ సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల్లో ఓడిపోయాడు. దేవుడి ఫోటోతో ఇంటింటికీ తిరుగుతూ తన డబ్బులు ఇవ్వాలని కోరుతున్నాడు. జిల్లాలోని నార్కట్ పల్లి మండలం ఔరవాణి గ్రామంలో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి ఇంటింటికీ తిరుగుతూ.. ఎన్నికల్లో ఓడిపోయానని ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని గ్రామస్తులను కోరుతున్నాడు. అయితే ప్రజలు మాత్రం అతడికే ఓటు వేసినట్లు చెబుతున్నారు. దీంతో ఓట్లు వేశామని చెబుతున్న ఓటర్లను దేవుడిపై ప్రమాణం చేయించుకుంటున్నాడు సదరు సర్పంచ్ అభ్యర్థి. అందరూ తనకే ఓట్లు వేస్తే ఎలా ఓడిపోయానంటూ ఓటర్లను నిలదీస్తూ కన్నీరు పెట్టుకుంటున్నాడు. ఈ ఎన్నికల కోసం రూ. 10 లక్షలకు పైగా ఖర్చు చేశానని బాధితుడు వాపోతున్నాడు. మరికొన్ని గ్రామాల్లో కూడా ఓడిపోయిన అభ్యర్థులు ఇలానే తమ డబ్బులు తమకు ఇవ్వాలని ఓటర్లను కోరుతున్నట్లు తెలుస్తోంది. డబ్బులు ఇవ్వకపోతే చచ్చిపోతామంటూ ఓడిపోయిన అభ్యర్థులు బెదిరిస్తున్నట్లు సమాచారం. ఇలా మెదక్, వరంగల్ జిల్లాల్లో కూడా కొందరు అభ్యర్థులు రోడ్డున పడ్డారు. డబ్బులు తీసుకుని తమకు ఓటేయలేదని వాపోతున్నారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత పూర్తయ్యింది. రెండో విడతలో ప్రచారం పూర్తి కావడంతో నేడు ఓటింగ్ ప్రారంభం కానుంది. ఇదిలా ఉండగా రెండు, మూడో విడతల్లో కొన్ని పంచాయతీలు ఏకగ్రీవాలయ్యాయి. పోటీ ఉన్న చోట సర్పంచ్, వార్డు అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అంతులేని హామీలతో పాటు, సాయంత్రం మందు, విందులతో పాటు, మహిళలకు చీర, సారెలను అందజేస్తున్నారు. అంతేకాక ఓటుకు, రూ.2 వేలు ఇస్తామని హామీ ఇస్తుండటంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఇప్పటికే వరి కోతలు పూర్తికావటంతో అందరూ ఎన్నికలపై దృష్టి పెట్టారు. గ్రామాల్లో ఎన్నికల సంబురాలు కనిపిస్తున్నాయి. మరో పక్క పోటీలో ఉన్న గ్రామాల్లో కొందరు యువత విజయంపై బెట్టింగ్‌లు వేస్తున్నారు. ఏకగ్రీవం అయిన పంచాయతీల్లో ఎన్నికల వాతావరణం కనిపించటం లేదు. దీంతో ఆయా గ్రామాల్లోని ఓటర్లలో నిరుత్సాహం కనిపిస్తోంది. మందు, విందు, డబ్బులు అందలేదని ఓటర్లలో ఆనందం కానరావడం లేదు. ఓడిన వారు ఏడిస్తే, గెలిచిన వారు ఇంటికి వచ్చి ఏడ్చిన మాదిరి తమ పరిస్థితి ఉందని ఏకగ్రీవాల్లో సర్పంచ్లుగా ఎన్నికైన అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ట్రంప్ దూకుడుపై చట్టసభల్లో ఆందోళన



**వాషింగ్టన్,డిసెంబర్13:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దూకుడుకు బ్రేక్ వేసేందుకు చట్టసభ ప్రతినిధులు ప్రయత్ని స్తున్నారు. ఇండియాపై అదనంగా 50 సుంకాలను విధిస్తూ ఇటీవల ట్రంప్ ఆదేశాలను జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ ఎత్తుగడను హౌజ్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌కు చెందిన ముగ్గురు ప్రతినిధులు వ్యతిరేకించారు. ట్రంప్ నిర్ణయానికి వ్యతిరే కంగా వాళ్లు తీర్మానం చేశారు. ఇండియాపై అదనపు సుంకాన్ని విధించడం అక్రమం అని పేర్కొన్నారు. అమెరికా వర్కర్లు, విని యోగదారులు, ద్వైపాక్షిక సంబంధాలకు ఇది హానికరమైందని ఆ ముగ్గురు చట్టసభ ప్రతినిధులు ఆరోపించారు. డిబోరా రాస్, మార్క్ వీసే, రాజా కృష్ణమూర్తి ఈ తీర్మానం చేశారు. అధ్యక్షుడు ట్రంప్ తన అత్యవసర అధికారాలను వినియోగించి భారత్‌తో పాటు బ్రెజిల్ దేశాలపై విధించిన అదనపు సుంకాలను ఎత్తవే యాలని చట్టసభ ప్రతినిధులు తమ తీర్మానంలో కోరారు. భార త్‌పై అదనంగా 25 శాతం సుంకాన్ని విధించారని, దాన్ని ఎత్తివే యాలని కోరుతూ చట్టసభప్రతినిధులు తమ తీర్మానంలో డిమా ండ్ చేశారు.సాంస్కృతికపరంగా, ఆర్థికంగా, వ్యూహాత్మకంగా భారత ముఖ్యమైన భాగస్వామి అని, అక్రమంగా టారీఫ్‌లు విధించడం అంటే నార్త్ టెక్సాస్ ప్రజలపై భారం మోపడమే అని కాంగ్రెస్ నేత మార్క్ వీసే అన్నారు.

నిజాలు నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
డిసెంబర్ 14, 2025





# కోల్‌కతాలో 70 అడుగుల మెస్సీ విగ్రహం

## • వర్చువల్‌గా ఆవిష్కరించిన ఫుట్‌బాల్ దిగ్గజం

**కోల్‌కతా,డిసెంబర్13:** ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' ప్రారంభమైంది. శనివారం మెస్సి కోల్‌కతాకు చేరుకున్నాడు. ఆయనతో పాటు అతడి ఇంటర్ మియామి జట్టు సహచరులు రోడ్రిగో డిపాల్, లూయిస్ సూవారెజ్ ఇండియాకు వచ్చారు. మెస్సిని చూడటానికి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఇదే సందర్భంలో కోల్‌కతాలో 70 అడుగుల మెస్సి విగ్రహావిష్కరణ జరిగింది. ఉదయం లేక్‌టౌన్‌లో తన 70 అడుగుల విగ్రహాన్ని బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్‌తో కలిసి మెస్సి వర్చువల్‌గా ఆవిష్కరించాడు. భద్రతా కారణాల రీత్యా అతడు అక్కడికి వెళ్లలేక పోయాడు. తన 70 అడుగుల భారీ విగ్రహంపై మెస్సీ ఎంతో సంతోషం వ్యక్తం చేసినట్లు పశ్చిమ బెంగాల్ మంత్రి, శ్రీభూమి స్పోర్టింగ్ క్లబ్ అధ్యక్షుడు సుజిత్ బోస్ తెలిపారు. ఈ 70 అడుగుల విగ్రహం ఫుట్‌బాల్ అభిమానులను ఆకట్టుకుంటోంది. ఫిఫా వరల్డ్‌కప్ ట్రోఫీని చేతబట్టుకున్న మెస్సీ రూపంలో ఈ విగ్రహాన్ని రూపొందించారు. 2022 ప్రపంచకప్ విజయానికి ఇది ప్రతీకగా నిలుస్తోంది. మేం మెస్సి మేనేజర్‌తో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నాం. ఈ విగ్రహ నిర్మాణానికి మెస్సి యాజమాన్యం ముందు అనుమతి ఇచ్చింది. ఈ విగ్రహంపై మెస్సి ఎంతో సంతృప్తిగా ఉన్నాడు. ఎంతో సంతోషం వ్యక్తం చేశాడు. 70 అడుగుల ఎత్తుతో ఇంత భారీ మెస్సీ విగ్రహం ప్రపంచంలో మరెక్కడా లేదు. ఈ నిర్మాణాన్ని కేవలం 40 రోజుల్లో పూర్తి చేశాం. కోల్‌కతాకు మెస్సీ వస్తుండటంతో అభిమానుల్లో అపూర్వమైన ఉత్సాహం నెలకొంది' మంత్రి సుజిత్ బోస్ అన్నారు.

# నేడు సౌతాఫ్రికాతో మూడో టీ20

## • ధర్మశాల వేదికగా టఫ్ ఫైట్



ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా సౌతాఫ్రికాతో రెండో టీ20లో ఓడిన టీమిండియా మరో పోరుకు సిద్ధమైంది. ధర్మశాల వేదికగా ఆదివారం జరిగే మూడో టీ20లో ఇరు జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. తొలి రెండు మ్యాచ్‌ల్లో భారత్, సౌతాఫ్రికా చెరొక మ్యాచ్ గెలిచాయి. దాంతో ఐదు టీ20ల సిరీస్‌లో ఇరు జట్లు 1-1తో సమంగా నిలిచాయి.పేలవ బౌలింగ్, చెత్త బ్యాటింగ్‌తో రెండో టీ20లో ఓడిన టీమిండియా.. ఆ తప్పిదాలను సవరించుకొని మళ్లీ విజయాల బాట పట్టాలని భావిస్తుండగా.. అదే జోరును కొనసాగించి సిరీస్‌పై పట్టు సాధించాలనే యోచనలో ఆతిథ్య సౌతాఫ్రికా ఉంది. తొలి రెండు మ్యాచ్‌లు ఏకపక్షంగా ముగియడంతో మూడో టీ20 అయినా రసవత్తరంగా సాగుతుందని అభిమానులు ఆశిస్తున్నారు.తొలి రెండు టీ20ల్లో దారుణంగా విఫలమైన టీమిండియా ఓపెనర్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గాయం నుంచి కోలుకొని ఈ సిరీస్‌తోనే రీఎంట్రీ ఇచ్చిన శుభ్‌మన్ గిల్ 4, 0 పరుగులతో తీవ్రంగా నిరాశపర్చాడు. గిల్ కోసం అసాధారణ ప్రదర్శన కనబర్చిన సంజూ శాంసన్‌ను టీమిండియా మేనేజ్‌మెంట్ పక్కనపెట్టింది.కానీ గిల్ మాత్రం ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం లేదు. సంజూ తర్వాత 14 ఇన్నింగ్స్‌ల్లో ఓపెనింగ్ చేసిన గిల్ ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేదు. ఆసియా కప్‌లో పాకిస్థాన్‌పై చేసిన 47 పరుగులే అత్యధికం. ఈ గణంకాల నేపథ్యంలోనే గిల్‌ను తప్పించి సంజూ శాంసన్‌ను ఓపెనర్‌గా కొనసాగించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. కానీ గిల్‌కు టీమిండియా మేనేజ్‌మెంట్ మరో అవకాశం ఇవ్వచ్చు. ఒకవేళ గిల్‌ను తప్పిస్తే మాత్రం సంజూ ఓపెనర్‌గా బరిలోకి దిగుతాడు.మరో ఓపెనర్ అభిషేక్ శర్మ రెండు టీ20ల్లో నిరాశపర్చాడు. భారీ షాట్లతో విరుచుకుపడినా పెద్ద స్కోర్లు నమోదు చేయలేకపోయాడు. మూడో టీ20లో అతను చెలరేగాల్సి ఉంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పరిస్థితి మరి దారుణంగా తయారైంది. గతేడాదిగా అతను తీవ్రంగా తడబడుతున్నాడు. కనీసం ఈ మ్యాచ్‌లోనైనా అతను బ్యాట్ ఝులిపించాల్సి ఉంది. నాలుగో స్థానంలో తిలక్ వర్మ పర్వాలేదనిపించాడు. గత మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో ఒంటరి పోరాటం చేశాడు. అక్షర్ పటేల్ స్థాయికి తగ్గ ప్రదర్శన కనబర్చలేదు. తొలి టీ20లో సత్తా చాటిన హార్దిక్ పాండ్యా.. రెండో మ్యాచ్‌లో నిరాశపర్చాడు. శివమ్ దూబే కూడా చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. జితేష్ శర్మ తన వంతు సహకారం అందిస్తున్నాడు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తి సత్తా చాటుతున్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా పర్వాలేదనిపిస్తున్నా.. అర్ష్‌దీప్ సింగ్ నిలకడలేమి ప్రదర్శనతో జట్టు పరాజయానికి కారణమయ్యాడు. అతను మెరుగ్గా రాణించాల్సి ఉంది.భారత్ తుది జట్టు(అంచనా) శుభ్‌మన్ గిల్/సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్ భారత టీ20 టీమ్ శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ,సంజూ శాంసన్, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్.

# లియోనల్ మెస్సీకి క్షమాపణలు చెప్పిన మమతా బెనర్జీ..



లియోనల్ మెస్సీ భారత్ కు వచ్చాడు. ఆయన తొలుత కోల్ కతాకు ఈరోజు తెల్లవారు జామున 2 గంటల ప్రాంతంలో చేరుకున్నారు. మరోవైపు మెస్సీని చూసేందుకు అభిమానులు భారీగా తరలివచ్చారు. మెస్సీతో కోల్ కతాలోని సాల్ట్ లేక్ స్టేడియంలో ఈవెంట్ ను ఏర్పాటు చేశారు. దీని కోసం ఎంట్రీ ఫీజులుగా వేలాది రూపాయలు దండుకున్నారు. కనీసం తమ అభిమాన ఫుట్ బాల్ దిగ్గజంను దగ్గర నుంచి చూడొచ్చని చాలా మంది వేలాది రూపాయలు ఉన్న ఎంట్రీపాస్ లను కూడా తీసుకుని స్టేడియంకు వెళ్లారు. అయితే.. మెస్సీచుట్టు రాజకీయ నాయకులు, వీఐపీలు మాత్రమే ఆయన్ను చుట్టుముట్టారు. దీంతో సాల్ట్ లేక్ స్టేడియంలో తీవ్ర గందర గోళం ఏర్పడింది. మొత్తంగా ఆయన పదినిముషాలకే ఆయన వెనుతిరి గారు. ఇక అభిమానులు ఆవేశంలో ఊగిపోయారు. కోల్ కతా స్టేడియంలో కనీసం పది నిముషాలు లేరని, వేలాది రూపాయల ఎంట్రీ పాస్ లు తాము తీసుకున్నామంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటర్ బాటిళ్లను, కుర్చీలను విసిరికొట్టారు. స్టేడియంలో రచ్చ రచ్చ చేశారు. దీనిపై వెస్ట్ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ రియాక్ట్ అయ్యారు. లియోనల్ మెస్సీకి, క్రీడాభిమానులకు సోషల్ మీడియా వేదికగా క్షమాపణలు తెలియజేశారు. మెస్సీ పర్యటన సందరరేగా సాల్ట్‌లేక్ స్టేడియంలో తలెత్తిన నిర్వహణ లోపాన్ని చూసి దిగ్భ్రాంతికి లొనైనట్లు చెప్పారు. మెస్సీ కార్యక్రమంలో పాల్గొనడానికి తొలుత ..స్టేడియానికి బయలుదేరానని అయితే, అక్కడి పరిస్థితిని చూసి తాను వెనుదిరిగానని మమతా చెప్పారు. ఈ ఘటనపై జస్టిస్ అషిమ్ కుమార్ అధ్యక్షతన విచారణ కమిటీని దర్యాప్తుకు ఆదేశిస్తామన్నారు.ఇప్పటికే ఈ ఘటనలో కోల్ కతా లియోనెల్ మెస్సీ ఇండియా టూర్ నిర్వాహకుడు సతాద్రు దత్తాను కోల్‌కతా పోలీసులు అరెస్టు చేశారు. ఈవెంట్ కు సంబంధించి అభిమానుల నుంచి తీసుకున్న డబ్బుల్ని తిరిగి చెల్లించేలా ప్రభుత్వం ఆదేశించినట్లు సమాచారం. మరోవైపు సతాద్రు కూడా తాను తిరిగి ఫ్యాన్స్ కు టికెట్ డబ్బులు రిటర్న్ చేస్తానని లిఖిత పూర్వకంగా పోలీసులకు లేఖను రాసిచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. మొత్తంగా లియోనల్ మెస్సీ కోల్ కతా పర్యటన మాత్రం ఒకింత హైటెన్షన్ వాతావరణం ఏర్పడేలా చేసింది.

# గూగుల్ ట్రెండ్స్‌లో టాప్ లేపిన సూర్యవంశీ





2025లో క్రికెట్ సంచలనం వైభవ్ సూర్యవంశీ పేరు మార్మోగిపోతోంది. ఈ ఏడాది ఐపీఎల్‌లో మొదలైన వైభవ్ జోరు ప్రస్తుతం జరుగుతున్న అండర్ 19 ఆసియా కప్‌లోనూ కొనసాగుతోంది. ఈ ఏడాదిలో వైభవ్ ఆయా టోర్నీల్లో కలిపి ఇప్పటిదాకా నాలుగు సెంచరీలు బాది ఔరా అనిపించాడు. ఈ క్రమంలో మరో అరుదైన ఘనత సాధించాడు. ఈ ఏడాది గూగుల్‌లో అత్యధిక మంది సెర్చ్ చేసిన వ్యక్తుల పేర్లలో వైభవ్ సూర్యవంశీ టాప్ ప్లేస్ దక్కించుకున్నాడు. గత ఏడేనిమిది నెలలుగా క్రికెట్‌లో రాణిస్తుండడంతో ఈ యువ సంచలనం పేరు మార్మోగిపోతోంది. ఈ క్రమంలో గూగుల్‌లో అతడి గురించి సెర్చ్ చేసేవారి సంఖ్య కూడా అమాంతం పెరిగిపోయింది. దీంతో 2025 గూగుల్ సెర్చ్ ట్రెండ్స్‌లో భారత్‌లో అత్యధిక మంది సెర్చ్ చేసిన క్రికెటర్‌గా రికార్డ్ కొట్టాడు. కాగా, ఈ జాబితాలో ప్రియాంశ్ ఆర్య రెండో ప్లేస్‌లో ఉండగా, టీమ్ఇండియా యంగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ మూడో స్థానం దక్కించుకున్నాడు. ఇటీవల ముగిసిన మహిళల వన్డే వరల్డ్‌కప్ సెమీఫైనల్‌లో అదుతే శతకంతో భారత్‌ను గెలిపించిన జెమీమా రోడ్రిగ్స్ పేరు ఐదో ప్లేస్‌లో ఉంది. అయితే స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కంటే వైభవ్ గురించే ఎక్కువ మంది శోధించడం ఇక్కడ మరో విశేషం. ఈ ఇద్దరు లెజెండ్స్ టాప్ 10లో కూడా లేరు. ప్రస్తుతం వైభవ్ అండర్ 19 ఆసియా కప్‌లో ఆడుతున్నాడు. శుక్రవారం భారత్- యూఏఈ మ్యాచ్‌లో వైభవ్ 171 పరుగులతో భారీ ఇన్నింగ్స్ ఆడాడు. అయితే ఈ మ్యాచ్ అనంతరం గూగుల్ ట్రెండ్స్ గురించి అతడు స్పందించాడు. ఇలాంటి వాటిపై తాను పెద్దగా ద ృష్టి పెట్టనని అన్నాడు. "ఇలాంటి వాటిపై నేను ద ృష్టి పెట్టను. నా ఆటపైనే ద ృష్టి పెడతాను. దీని గురించి నేను విన్నాను. ఇవి బాగానే అనిపిస్తాయి. కానీ ఎక్కువగా వీటి గురించి ఆలోచించను. త్వరగా మూవ్ ఆన్ అయిపోతాను" అని మ్యాచ్ తర్వాత జరిగిన వైభవ్ అన్నాడు.కాగా, ఆసియా కప్ అండర్ 19లో యూఏఈపై తాజా మ్యాచ్‌లో చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా రెచ్చిపోయాడు. 95 బంతుల్లోనే 171 పరుగులు నమోదు చేశాడు. ఆకాశమే హద్దుగా చెలరేగిన అతడు 55 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఓవరాల్‌గా 95 బంతుల్లో 171 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. ఈ ఇన్నింగ్స్‌లో ఏకంగా 14 సిక్స్‌లు, 9 ఫోర్లు బాదడం విశేషం. ఇక ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ సెంచరీ నమోదు చేశాడు. ఈ క్రమంలోనే సయ్యద్ ముస్తాక్‌లో శతకం సాధించిన అతి పిన్న వయస్కుడి (14ఏళ్లు)గా రికార్డు స ృష్టించాడు.

# చిన్నస్వామి స్టేడియానికి గ్రీన్ సిగ్నల్



కరాటక రాజధాని బెంగళూరులోని ఎం.చిన్నస్వామి స్టేడియం భవిష్యత్తుపై తీవ్ర చర్చ జరుగుతోంది. గత జూన్‌లో భద్రతాపరమైన లోపాల కారణంగా 11 మంది ప్రాణాలు కోల్పోయిన దురద ృష్టకర సంఘటన తర్వాత, ఈ స్టేడియంలో పెద్ద మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వడంపై నిషేధం విధించారు. దీని ఫలితంగా మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్ కూడా బెంగళూరు నుంచి వేరొక చోటికి మార్చబడింది. ఇది స్థానిక క్రికెట్ అభిమానులను నిరాశపరిచింది.అయితే తాజా పరిణామాల నేపథ్యంలో క్రికెట్ అభిమానులకు ఊరట లభించింది. కరాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన వెంకటేష్ ప్రసాద్, చిన్నస్వామి స్టేడియానికి తిరిగి మ్యాచ్‌లను తీసుకువస్తామని వాగ్దానం చేశారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా ప్రభుత్వం క్రికెట్‌ను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉందని భరోసా ఇవ్వడం ఈ ప్రయత్నాలకు మరింత బలాన్ని చేకూర్చింది. గురువారం రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనుందని డీకే శివకుమార్ వెల్లడించారు. ఈ సమావేశంలో స్టేడియంలో భవిష్యత్తులో మ్యాచ్‌లు నిర్వహించే అవకాశాలపై విస్త ృతంగా చర్చించనున్నారు. ఈ విషయాలపై ఇప్పటికే వెంకటేష్ ప్రసాద్‌కు సమాచారం అందించినట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. చిన్నస్వామి స్టేడియంలో క్రికెట్ మ్యాచ్‌లను పూర్తిగా నిలిపివేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టం చేశారు. "ఎం. చిన్నస్వామి స్టేడియంలో క్రికెట్ మ్యాచ్‌లను నిలిపివేసే ఉద్దేశం మాకు లేదు, అయితే భద్రతా చర్యలపై మేము ద ృష్టి సారించాలి. మైఖేల్ డి. కున్హా కమిటీ సూచనలను కూడా దశలవారీగా అమలు చేయాలి" అని డీకే శివకుమార్ పేర్కొన్నారు. ఈ విషయంలో వెంకటేష్ ప్రసాద్ కూడా తమతో ఏకీభవించారని ఆయన తెలిపారు. "మా ప్రభుత్వం రాష్ట్ర ప్రతిష్టకు భంగం కలగకుండా క్రికెట్, దాని అభిమానుల శ్రేయస్సు కోసం కట్టుబడి ఉంది" అని డీకే శివకుమార్ స్పష్టం చేశారు. ఆయన మరింత వివరిస్తూ.. "%ఖూజాూ% నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, వారి బ ృందం ఈ రోజు మమ్మల్ని కలిశారు, ప్రభుత్వ సహకారాన్ని కోరారు. ఐపీఎల్ మ్యాచ్‌లతో సహా ఎటువంటి మ్యాచ్‌లను బెంగళూరు నుండి వెళ్లనివ్వం. దీనిపై మనం కలిసికట్టుగా పనిచేయాలి. నూతన స్టేడియాల నిర్మాణానికి కూడా మా ప్రభుత్వం ముందుకొచ్చింది. జవగల్ శ్రీనాథ్, అనిల్ కుంబ్లే మద్దతు ఉన్న వెంకటేష్ ప్రసాద్, అతని బ ృందానికి నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అని డీకే శివకుమార్ హామీ ఇచ్చారు. వెంకటేష్ ప్రసాద్ ఇటీవల కరాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లతో సమావేశమయ్యారు. స్టేడియంలో క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించే అవకాశాలపై జరిగిన ఈ చర్చలు అత్యంత సానుకూలంగా జరిగాయని వెంకటేష్ ప్రసాద్ అభివరించారు. స్టేడియానికి తిరిగి క్రికెట్ ఉత్సాహాన్ని తీసుకురావాలనేది ప్రభుత్వ ఆశయమని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో అలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్టం చేయడానికి, ప్రేక్షకుల సౌకర్యాలను మెరుగుపరచడానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అన్నారు. ఈ చర్యల ద్వారా చిన్నస్వామి స్టేడియం మళ్లీ పెద్దస్థాయి క్రికెట్ కార్యక్రమాలకు సురక్షితమైన, అనుకూలమైన వేదికగా మారుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ పరిణామాలు క్రికెట్ ప్రేమికులకు నిజంగా ఒక పెద్ద ఊరటనిచ్చాయి. ఎం. చిన్నస్వామి స్టేడియం బెంగళూరు నగర గుర్తింపులో ఒక ముఖ్యమైన భాగం. ఇక్కడ మ్యాచ్‌లు జరగకపోవడంతో నగర క్రికెట్ అభిమానులు తీవ్ర నిరాశలో ఉన్నారు. అధిపతి, రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి ప్రయత్నాలతో, ఈ స్టేడియం త్వరలో మళ్లీ పెద్ద క్రికెట్ ఈవెంట్‌లకు ఆతిథ్యం ఇస్తుందని ఆశించవచ్చు.

# చిరు సినిమాలో వెంకీ మామ.. బర్త్‌డే రోజున స్టైలిష్ లుక్ విడుదల




ఇవాళ విక్టరీ వెంకటేశ్ పుట్టినరోజు అభిమానులకు అదిరిపోయే కానుక లభించింది. మెగాస్టార్ చిరంజీవి టైటిల్ రోల్‌లో నటిస్తున్న 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం నుంచి వెంకటేశ్ లుక్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు.

విడుదల చేసిన పోస్టర్‌లో వెంకటేశ్ చాలా స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. హెలికాప్టర్ నుంచి దిగి, గన్‌మన్ల పహారా మధ్య నడిచివస్తున్న ఆయన లుక్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఈ సినిమాలో వెంకీ పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉండబోతోందని, అదే సమయంలో ఆయన మార్క్ కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించడం ఖాయమని ఈ పోస్టర్ హింట్ ఇస్తోంది.

ఈ చిత్రంలో చిరంజీవి, వెంకటేశ్ మధ్య వచ్చే సన్నివేశాలు, వారిద్దరిపై చిత్రీకరించే పాట సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయని తెలుస్తోంది. చిరంజీవి సరసన నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా, వీటీవీ గణేశ్, కేథరిన్ థ్రెసా, హర్షవర్ధన్ వంటి నటులు ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల, విషు? ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే

# బాలయ్య కెరీర్‌లోనే ఆల్ టైమ్ రికార్డ్..

## 'అఖండ 2' ఫస్ట్ డే కలెక్షన్స్‌ను అధికారికంగా ప్రకటించిన మేకర్స్




నటసింహం నందమూరి బాలయ్య మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వచ్చిన 'అఖండ 2' చిత్రం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. భారీ అంచనాల నడుమ నిన్న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా, తొలిరోజే రూ. 59.5 కోట్లు గ్రాస్ వసూలు చేసి సరికొత్త రికార్డు నెలకొల్పింది.

ఈ భారీ వసూళ్లతో తన కెరీర్‌లోనే అత్యధిక ఫస్ట్ డే కలెక్షన్స్ సాధించిన చిత్రంగా 'అఖండ 2' నిలిచింది. ప్రీమియర్ షోలతో కలిపి ఈ మొత్తం వసూలైనట్లు చిత్ర నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ అధికారికంగా ప్రకటించింది. 2021లో విడుదలై సంచలనం సృష్టించిన 'అఖండ' చిత్రానికి సీక్వెల్‌గా ఈ సినిమా తెరకెక్కింది. బాలయ్య నటనకు, బోయపాటి టేకింగ్‌కు మంచి స్పందన ఫ్యాంటసీ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంలో బాలయ్య పవర్‌ఫుల్ నటన, బోయపాటి శ్రీను టేకింగ్‌కు అభిమానుల నుంచి అదుతేమైన స్పందన వస్తోంది. వీరిద్దరి కలయికలో వచ్చిన సినిమా కావడంతో విడుదల ముందు నుంచే దీనిపై భారీ అంచనాలు నెలకొనడం, అవి ఇప్పుడు నిజం కావడం విశేషం.

# ఆరు దేశాలలో 'ధురంధర్' సినిమాపై నిషేధం




రణ్ వీర్ సింగ్ హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా ధురంధర్. యురి ఫేమ్ ఆదిత్య ధార్ తెరకెక్కించిన ఈ సినిమాలో సారా అర్జున్ కథానాయికగా నటించింది. అలాగే అక్షయ్ ఖన్నా, సంజయ్ దత్, అర్జున్ రాంపాల్, మాధవన్ తదితర స్టారాది స్టార్స్ నటించారు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించింది. ఈ చిత్రంలోని పాటలు, సన్నివేశాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. 'ధురంధర్' చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఇప్పటికే రూ. 300 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లు రాబడుతున్న ఈ మూవీ గురించి ఒక షాకింగ్ న్యూస్ బయటకు వచ్చింది. ఈ సూపర్ హిట్ సినిమాపై నిషేధం విధించారు. ఒకటి కాదు, రెండు కాదు, ఆరు దేశాలు ఈ సినిమాను నిషేధించాయి. బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలు ఈ నిషేధాన్ని విధించాయి. స్పై థ్రిల్లర్ గా తెరకెక్కిన ధురంధర్ మూవీలో పాకిస్తాన్ కు వ్యతిరేకంగా సన్నివేశాలు ఉండడంతో ఇస్లామిక్ దేశాలు ఈ సంచలన నిర?యాన్ని తీసుకున్నాయి. గతంలో, 'స్కై ఫోర్స్', 'ఫైటర్', 'ఆర్టికల్ 370', 'టైగర్ 3' సినిమాలను కూడ ఈ దేశాలలో నిషేధించారు. అయితే ధురంధర్ చిత్ర బృందం తమకు ఆసమస్య రాకుండా శాయశక్తులా ప్రయత్నించింది. కానీ అది సాధ్యం కాలేదు. సెన్సార్ బోర్డు ఈ సినిమా రిలీజ్ కు అంగీకరించలేదు. ఈ సినిమా డిసెంబర్ 5న విడుదలైంది. అప్పటి నుండి, ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 300 కోట్లు, భారతదేశంలో రూ. 200 కోట్లు వసూలు చేసింది. ఈ వారాంతంలో ఈ సినిమా మరిన్ని వసూళ్లు రాబట్టే అవకాశం ఉంది. కాగా చాలా సంవత్సరాల తర్వాత ఈ సినిమాతో రణ్‌వీర్ సింగ్ హిట్ కొట్టాడు. ఈ సినిమా అతని కెరీర్‌కు మంచి మైలేజ్ ఇచ్చింది. వివాదాలు ఉన్నప్పటికీ, సినిమాకు భారీ కలెక్షన్లు సాధిస్తన్నాయి. అయితే ఇప్పుడు నిషేధం కూడా సినిమా కలెక్షన్లపై పెద్దగా ప్రభావం చూపదని తెలుస్తోంది.

.........



# ఓటీటీలోకి రాజు వెడ్స్ రాంబాయి..




తెలంగాణలోని ఖమ్మం జిల్లా ఇల్లెందులో జరిగిన ఓ యదార్థ సంఘటన ఆధారంగా తెరకెక్కిన చిత్రం రాజు వెడ్స్ రాంబాయి. కొత్త డైరెక్టర్ సాయిలు కంపాటి తెరకెక్కించిన ఈ ప్రేమ కథా చిత్రంలో అఖిల్ రాజ్, తేజస్వి రావు హీరో, హీరోయిన్లుగా నటించారు. వీరిద్దరికీ ఇదే మొదటి సినిమా కావడం గమనార్హం. అయినా తమ అద్భుత నటనతో ఆడియెన్స్ తో కన్నీళ్లు పెట్టించారు. ఇక సిద్దు జొన్నలగడ్డ సోదరుడు చైతన్య జొన్నలగడ్డ విలన్ పాత్రలో బాగా భయపెట్టాడు. ఈ సినిమాలో అతని నటనే హైలెట్ అని చెప్పుకోవచ్చు. నవంబర్ 21న విడుదలైన రాజు వెడ్స్ రాంబాయి సినిమా మొదటి షో నుంచే సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. బాక్సాఫీస్ వద్ద అంచనాలకు మించి కలెక్షన్లు రాబట్టింది చాలా తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ రూరల్ లవ్ స్టోరీ రూ.17 కోట్ల కు పైగా కలెక్షన్లు రాబట్టింది. థియేటర్లలో సూపర్ హిట్ గా నిలిచిన ఈ సినిమాను ఓటీటీలో చూడాలని చాలా మంది ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. త్వరలోనే వీరి నిరీక్షణకు తెరపడనుంది.

# ప్రియాంక కిల్లర్ ఫోజులు

ప్రియాంక మోహనన్ పరిచయం అవసరం లేదు. తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో నటిగా కొనసాగుతోంది ఈ ప్రతిభావని. కన్నడ సినిమా ఒంధ్ కథే హెళ్ల2019)తో సినీరంగంలోకి అడుగు పెట్టింది. తెలుగులో నాని గ్యాంగ్ లీడర్‌చిత్రం అదే ఏడాది విడుదలైంది. నేచురల్ స్టార్ సరసన ప్రియాంక నటనకు మంచి పేరొచ్చింది. ఆ తర్వాత ఈ యంగ్ ట్యాలెంటెడ్ బ్యూటీ సినీప్రయాణం అభిమానులకు సుపరిచితమే. దక్షిణాది మూడు ప్రధాన భాషల్లో అగ్ర హీరోల సరసన ఈ బ్యూటీ నటిస్తోంది. తమిళనాట శివ కార్తికేయన్ సరసన డాక్టర్, డాన్ లాంటి భారీ సినిమాల్లో నటించింది. సూర్య హీరోగా పాండిరాజ్ దర్శకత్వంలోని భారీ చిత్రంలోను అవకాశం అందుకుంది. ఇటీవల పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన ఓజీలోను నటించింది.

ఈ గ్యాంగ్ స్టర్ డ్రామాలో కన్మణి అనే పాత్రలో ప్రియాంక నటనకు మంచి గుర్తింపు దక్కింది. ప్రియాంక లుక్ వైజ్ పూర్తిగా ట్రెడిషనల్. అసాధారణమైన ఎక్స్ పోజింగ్, గ్లామర్ ఎలివేషన్ కోసం అంతగా తపించదు ఈ బ్యూటీ. అనవసరమైన ఎలివేషన్ల కంటే నటిగా తనను తాను నిరూపించుకునేందుకు ప్రయత్నిస్తుంది. ఇతర కథనాయికలలో లేని ఈ స్పెషల్ క్వాలిటీ ఇలాంటి రఫ్ కాంపిటీషన్ లోను అవకాశాలు కల్పిస్తోందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇటీవల ప్రియాంక మోహనన్ సోషల్ మీడియాల్లోను స్పీడ్ గా ఉంది. తాజాగా ఈ బ్యూటీ తనలోని గ్లామర్ సైడ్ ని పరిచయం చేయాలని భావించినా, దానిని కూడా హద్దుమీర కుండా డీసెంట్ గా ప్రెజెంట్ చేసిన తీరు ఆకట్టుకుంది. బాటమ్‌లో పసుపు రంగు లాంగ్ ఫ్రాక్ ధరించిన ప్రియాంక దానికి కాంబినేషన్ గా మెడలో బంగారు ఆభరణాన్ని ఎంపిక చేసుకుంది. టాప్ లో కేవలం బ్లాక్ ఇన్నర్ ని ధరించి ఆపై బ్లాక్ కలర్ సూట్ ని ధరించి ఫోజులిచ్చింది. ప్రియాంక స్టైలింగ్, ఫ్యాషన్ ఎంపిక నిజంగా ఆశ్చర్యం కలిగిస్తోంది.




Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com